

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 325, పేజీలు : 10+4 వెల : 8.00


## పాన్-ఆధార్ లింక్ లేకుంటే కఠిన చర్యలు

5లో

## కొన్ని కేటగిరీల వీసాలకు ఇంటర్వ్యూలు మినహాయింపు

# అత్యాధునిక బస్సులు రెడీ

### ట్యాంక్ బండ్‌పై ప్రారంభించిన మంత్రి పువ్వాడ

### హైదరాబాద్‌కు త్వరలో డబుల్ డెక్కర్ బస్సులు



హైదరాబాద్‌లో శనివారం ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి, ఎండి సజ్జనార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్24:** తెలంగాణ ఆర్టీసికి కొత్త అత్యాధునిక బస్సులు అందుబాటులోకి వచ్చాయి. ఆర్టీసీ అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగాను సహకారం అందిస్తోందని రవాణా శాఖ మంత్రి పి అజయ్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే బడ్జెట్‌లో ప్రణాళిక కింద 1,500 కోట్ల రూపాయలు, ప్రణాళికేతర కింద మరో 1,500 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 3 వేల కోట్ల రూపాయలను కేటాయించి సంస్థను ఆదుకుందని చెప్పారు. 50 అత్యాధునిక సూపర్ లగ్జరీ బస్సులను శనివారం హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై మంత్రి పువ్వాడ అజయ్‌కమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడెప్పుడో కనుమరుగైన డబుల్ డెక్కర్ బస్సులు త్వరలో మళ్లీ అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. ప్రజలు సొంత వాహనాల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. తెలంగాణ ఆర్టీసి రూ.392 కోట్లతో మొత్తం 1016 అధునాతన బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా మొదటి విడతలో 630 సూపర్ లగ్జరీ,130 డీలక్స్,16 స్లీపర్ బస్సులకు టెండర్ల ద్వారా కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చింది వచ్చే ఏడాది మార్చి నాటికి ఇవి ప్రాయాణీకులకు అందుబాటులోకి రానున్నాయి. 36 సీట్ల సామర్థ్యం కల ప్రతి బస్సులో సెల్‌ఫోన్ చార్జింగ్,టీవీ సదుపాయాలతో పాటు బస్సు ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు వీలుగా ట్రాకింగ్ వ్యవస్థ,

≫2

# 'మైనస్-30'లో అమెరికా



### మంచు గుప్పెట్లో విలవిల్లాడుతున్న ప్రజలు

### 13 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ


### స్తంభించిన రోడ్లు, విమాన సర్వీసులు

**వాషింగ్టన్, డిసెంబరు 24:** అమెరికాపై చలి తుఫాను విరుచుకుపడింది. కనీవినీ ఎరగని రీతిలో అతి శీతల గాలులుతో ఈ మూల నుంచి ఆ మూల దాకా దేశ మంతా వణికిపోతోంది. చాలా చోట్ల ఉష్ణోగ్రతలు మైనస్ 20 నుంచి మైనస్ 30 డిగ్రీల దాకా పడిపోతున్నాయి. జనాభాలో ఏకంగా 60

≫2



## నేడే క్రిస్మస్



3లో

వేడుకలకు ముస్తాబైన

## మెదక్ చర్చి

పటిష్టంగా భద్రత ఏర్పాట్లు: కలెక్టర్

# సంక్షేమంలో 'స్వర్ణం'

### ఆసరాతో కనీస జీవన భద్రత కల్పిస్తున్నాం

### ప్రతి యేటా రూ.50వేల కోట్లకు పైగా నిధులు

### ఎనిమిదిన్నరేళ్లలో రూ.5లక్షల కోట్లు కేటాయించాం

### తెలంగాణ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కెసిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్24:** దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా రూ.50వేల కోట్లకు పైగా నిధులతో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖరరావు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటైన ఎనిమిదిన్నరేండ్ల కాలంలో దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలను ఆసరా ఫించన్లు సహా పలురకాల సంక్షేమ పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఆయన వెల్లడించారు. శనివారం సిఎంఒ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. దేశసంక్షేమరంగ చరిత్రలోనే తెలంగాణను అగ్రభాగాన నిలిపిందన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆసరా ఫించన్ల పథకం, పేదల్లో కొనుగోలు శక్తిని పెంచడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచిందన్నారు. ఉమ్మడి పాలనలో వెనుకబాటుకు గురైన తెలంగాణ సమాజంలోని పేదలకు ఆసరాతో కనీస జీవన భద్రత అందడంతో భవిష్యత్తు పట్ల భరోసా ఏర్పడిందన్నారు. ఇతర రాష్ట్రాల సంక్షేమ రంగంతో పోల్చి చూసినప్పుడు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో స్వర్ణయుగం స్థాపించిందన్నారు. అర్హులైన ప్రతి వొక్కరికీ ఆసరా అందిస్తున్న మానవీయ ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం దేశ ప్రజలను ఆకర్శిస్తున్నదన్నారు. నిరుపేద కుటుంబాల్లోని వృద్దులు,వితంతువులు,వికలాంగులు,బోదకాల బాధితులు, ఒంటరి మహిళలు,గీత కార్మికులు,చేనేత కార్మికులు,బీడీ కార్మికులు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు,వృద్ధ కళాకారులు,డయాలసిస్ పేషెంట్లకు అర్హులైన వారందరికీ ఆసరా ఫించన్లతో భరోసానందిస్తున్నామన్నారు. స్వరాష్ట్రంలో సృష్టించిన సంపదను పేదలకు పంచుతూ,ఆర్థిక,సామాజిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి సత్ఫలితాలనిస్తున్నదని తెలిపారు. 2004-14(పదేళ్లలో) మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు పింఛన్లకు కేవలం రూ.5,558 కోట్లు కేటాయించాయని, కానీ, తెలంగాణ స్వరాష్ట్రంగా

≫2

## నవరస నటుడికి కన్నీటి వీడ్కోలు

### అధికార లాంఛనాలతో కైకాల అంత్యక్రియలు

### నివాళులర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు

2లో

# టీచర్లకు త్వరలోనే బదలీలు, పదోన్నతులు

### ఎస్‌టియు వజ్రోత్సవ సభల్లో మంత్రులు హరీష్ రావు, సబిత

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యా బుద్దులే కాకాకుండా.. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉంటుందని మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్ రావు అన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. త్వరలోనే సీఎం అనుమతితో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను నిర్వహిస్తామన్నారు. ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్‌టీయూ టీఎస్ శనివారం, ఆదివారం హైదారాబాద్‌లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో వజ్రోత్సవ సభలను నిర్వహించారు. వజ్రోత్సవ సభలు శనివారం ప్రారంభమయ్యాయి. సభలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్ పతాకావిష్కరణ చేసి సభలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి, మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, ఎస్‌టీయూ ఏపీ నాయకులతో పాటు 33 జిల్లాల నుంచి ఎస్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివారం కూడా వజ్రోత్సవ సభలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యల పరిష్కారంలో న్యాయ సమస్యలు రాకుండా చూస్తున్నామని.. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని.. వాటి పరిష్కారానికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పిల్లలపై ఉపాధ్యాయుల ప్రభావం ఉంటుందని.. తనకు ఇప్పటికీ చిన్నతనంలో పాఠాలు బోధించిన మాస్టర్ గుర్తు ఉన్నాడని.. తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల ప్రభావమే పిల్లలపై ఎక్కువగా ఉంటుందన్నారు. త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఎస్‌టీయూ సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవాలను నిర్వ హించుకోవడం సాధారణ విషయం కాదన్నారు. 75 సంవత్సరాలపాటు కొనసాగుతున్న ఏకైక సంఘం ఎస్‌టీయూనే అన్నారు. 100 సంవత్సరాలు



పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి విద్య అవసరమని.. విద్య లేకపోతే మనిషి దేనికి పనికిరా దన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను నేర్పించడమే కాకుండా.. వారిని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. అలాంటి గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ఉపాధ్యాయులకు కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. గత రెండేళ్లుగా ఉపాధ్యాయులకు ఒకటో తేదిన వేతనాలు రావడం లేదని.. దీనిని అధిగమించి వేతనాలు సక్రమంగా వచ్చేలా చూస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి రావల్సిన నిధులు రాకుండా ఆపేయడంతో కొంత ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. వాటిని త్వరలోనే అధిగమిస్తామన్నారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను త్వరలోనే నిర్వహిస్తామన్నారు.

# నందకుమార్ విచారణకు నాంపల్లి కోర్టు అనుమతి


### ఫాం హౌస్ కేసులో కీలక మలుపు

**హైదరాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయి బెయిలుపై విడుదలై మరో మూడు చీటింగ్ కేసుల్లో మరోసారి అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న హైదరాబాద్ వాసి నందకుమార్ అలియాస్ నందును కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారించేందుకు నాంపల్లి కోర్టు శనివారం అనుమతి ఇచ్చింది. ఫాం హౌస్ కేసులో పిర్యాదుదారుడైన తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డిని ఈడీ అధికారులు ఇంతకు ముందు రెండు రోజుల పాటు విచారించడం తెలిసిందే.

మనీలాండరింగ్ కేసు కింద తనకు నోటీసులు ఇచ్చిన ఈడీ అధికారులు దానికి భిన్నంగా ఫాం హౌస్ కుట్ర కేసులో వివరాలు తెలపాలని కోరి, సమాచారం సేకరించారని, ఇది తనను ఆశ్చర్యానికి గురిచేసిందని రోహిత్ రెడ్డి చెప్పడం తెలిసిం దే. రోహిత్ రెడ్డిని ఈ నెల 27వ తేదీన మరోసారి ఈడీ అధికారులు విచారించనుండడం విదితమే. రోహిత్ రెడ్డిని విచారించిన తరువాత ఆయన సోదరుడితో లావాదేవీలు నిర్వహించిన మానిక్‌చంద్ గుట్కా అధినేత అభిషేక్‌ను కూడా ఈడీ అధికారులు విచారించడం సంచలనం రేపింది. కాగా మానిక్‌చంద్ గుట్కా అధినేత అభిషేక్ రో హిత్ రెడ్డి



సోదరుడితో పాటు నందకుమార్‌తోనూ కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు గుర్తించిన ఈడీ ఈ మేరకు వీరి విచారణ చేబట్టింది. ఈ కేసులో ఇప్పటి వరకు రోహిత్ రెడ్డి, అభిషేక్‌ల విచారణ పూర్తవగా ఇందులో నందకుమార్ పాత్ర కూడా ఉండడంతో అతన్ని కూడా విచారించేందుకు నిర్ణయించిన ఈడీ ఇందుకు సంబంధించి నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. నందకుమార్‌ను మూడు రోజుల పాటు విచారించేందుకు అనుమతించాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా కోర్టు మాత్రం ఒకరోజు మాత్రమే అనుమతించింది. ఈ మేరకు శనివారం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ కూడా నందకు మార్ వున్న చంచల్‌గూడ జైల్లోనే జరగాలని ఆదేశించింది. కాగా నాంపల్లి కోర్టు ఆదేశాల మేరకు ఈడీ అధికారులు సోమవారం నాడు చంచల్‌గూడ జైలుకు వెళ్లి ఫాం హౌస్ కేసులో నందకుమార్ ను విచారించి, అతని వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. ఈ మేరకు ఈడీ అధికారులు చంచల్‌గూడ జైలు అధికారులకు సమాచారం పంపారు.



## సెక్రటేరియట్ భవనంపై జాతీయ చిహ్నాం

### ముస్తాబవుతున్న మంత్రులు, కార్యదర్శుల ఛాంబర్లు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయ నూతన భవనంపై జాతీయ చిహ్నాలను ఏర్పాటు చేస్తున్నారు. భవనం ముందు వైపు ఉన్న గుమ్మటంపైకి క్రేన్ సాయంతో జాతీయ చిహ్నాన్ని తీసుకెళ్లి అక్కడ అమర్చారు. ఈ జాతీయ చిహ్నాం ఎత్తు 18 అడుగులు కాగా భవనం, గుమ్మటం కలిపి ఇప్పటికే 258 అడుగుల ఎత్తు వచ్చింది. తాజాగా జాతీయ చిహ్నాం కూడా ఏర్పాటు చేయడంతో మొత్తం పొడవు 276 అడుగులకు చేరుకుంది. దాదాపు 5 టన్నుల బరువు కలిగిన ఈ కాంస్య జాతీయ చిహ్నాన్ని ఢిల్లీలో తయారు చేయించారు. అలాగే సచివాలయ భవనం వెనుక వైపు ఉన్న మరో గుమ్మటంపై కూడా ఇంకో జాతీయ చిహ్నాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాగా

≫2

# అసెంబ్లీ సమావేశాలు లేనట్లే!

### త్వరలో కెసిఆర్ ఢిల్లీకి పయనం

### క్రిస్మస్ తర్వాత దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యక్రమాలపై దృష్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్ 24:** క్రిస్మస్ పండుగ తర్వాత దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సన్నద్దమయ్యారు. రెండు,మూడు రోజుల్లో ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. డిసెంబర్ నెలాఖరు కల్లా 6 రాష్ట్రాల్లో భారత రాష్ట్ర కిసాన్ సమితి(బిఆర్ఎస్ కిసాన్ సెల్) ప్రారంభం కానున్నాయి. మహారాష్ట్ర,కర్ణాటక, ఒడిసా సహా పలు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ జెండాలు ఎగరనున్నాయి. ఈ మేరకు ఆయా రాష్ట్రాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇదిలా ఉండగా, డిసెంబర్ నెలలో రెండు,మూడు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తొలుత భావించిన సిఎం కెసిఆర్ ఆ ఆలోచనను వాయిదా వేసుకున్నట్లు సమాచారం. ఆయన ఎక్కువ సమయం బిఆర్ఎస్‌కే కేటాయించేందుకు సన్నద్దమయ్యారని తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ భావజాల వ్యాప్తి కోసం పలు భాషల్లో పాటలు,సాహిత్యం సిద్ధం చేస్తున్నారు. ఈ దిశగా సిఎం కెసిఆర్ కన్నడ,మరాఠా,ఒడిస్సా సహా పలు భారతీయ భాషల సాహిత్యకారులు,పాటల రచయితలకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బిఆర్ఎస్‌లో చేరేందుకు పలు రాష్ట్రాలు సహా ఆంధ్రప్రదేశ్ నుంచి భారీ ఎత్తున సంప్రదింపులు జరుగుతున్నాయి..డిసెంబర్ నెలాఖరు కల్లా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఢిల్లీలో జాతీయ మీడియా సమావేశం నిర్వహించనున్నారు. బిఆర్ఎస్ విధి విధానాలు ప్రకటన చేయనున్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు పోవాలని భావిస్తున్న కెసిఆర్ అందుకు అనుగుణంగా ముందస్తుగా 6 రాష్ట్రాల్లో కిసాన్ సెల్‌ను ప్రారంభించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఉత్తరభారతం,అటు తూర్పు, మధ్య భారతాలకు చెందిన పలు రాష్ట్రాల నుంచి అనేక మంది మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ రాజకీయ నాయకులు,తమ టీంలతో,అనుచరుతలో వచ్చి స్వయంగా కెసిఆర్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. చర్చల అనంతరం ఏర్పాట్లు చేసుకోవడానికి తిరిగి వారి వారి రాష్ట్రాలకు వెలుతున్నారు.

ఆయా రాష్ట్రాల్లోని భౌగోళిక సామాజిక సాంస్కృతిక పరిస్థితులు నేపథ్యాలను అనుసరించి అక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు ఎటువంటి విధానాలను అవలంభించాల్నో వారికి సుదీర్ఘంగా అధినేత కెసిఆర్ వివరించి వారిని ఆ దిశగా సమాయత్తం చేసి పంపుతున్నారు. ఈ నెలాఖరుకల్లా పంజాబ్, హర్యానా,మహారాష్ట్ర,కర్ణాటక,ఒడిస్సా, సహా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో కూడా బిఆర్ఎస్ కిసాన్ సెల్‌లను ప్రారంభించనున్నారు. ఇప్పటికే కన్నడ,ఒరియా,మరాఠా వంటి పలు భారతీయ భాషలకు చెందిన రచయితలు,సాహితీవేత్తలు,పాటల రచయితలతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సమావేశాలు,చర్చలు జరిపినట్లు సమాచారం. బిఆర్ఎస్ చేపట్టబోయే కార్యాచరణ గురించి భావజాల వ్యాప్తి కోసం సన్నాహాలు చేస్తున్నారు. ఈ దేశంలో... రాజకీయ,సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక రంగాల్లో అందుకోవాల్సిన గుణాత్మక మార్పులు ఏమిటీ? వాటిని బిఆర్ఎస్ పార్టీ ఏ విధంగా దేశ ప్రజలకు అందించబోతున్నది. ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా బిఆర్ఎస్ తన పాత్రను భవిష్యత్తులో ఎలా పోషించబోతున్నది? ఈ దేశ సకల జనులకు సబ్బండ వర్గాల ఆకాంక్షలకు చిరునామాగా బిఆర్ఎస్ ఎట్లా నిలవబోతున్నది? అనే తాత్విక సైద్దాంతిక అంశాలను పలు భాషా

≫2



శనివారం ఢిల్లీలో జోడో యాత్రలో పాల్గొన్న సోనియాతో రాహుల్ గాంధీ

7లో

## ఢిల్లీకి చేరిన రాహుల్ జోడో

### పాల్గొన్న సోనియా, కమల్‌హాసన్



శనివారం హైదరాబాద్‌లో ఎస్‌డీ సిగ్నోడియా కళాశాల స్వర్ణోత్సవాల్లో మాట్లాడుతున్న ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు గిరీష్ కుమార్ సంఘీ

# మహిళలకు విద్యావకాశాలు పెరగాలి

## ఎస్‌డి సిగ్నోడియా కళాశాల స్వర్ణోత్సవాలలో డా॥ గిరీష్‌కుమార్ సంఘీ

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 24 ప్రభాతవార్త:** చార్‌కమాన్‌లోని అగర్వాల్ శిక్షా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర్‌లాల్ సిగ్నోడియా కళాశాల స్వర్ణోత్సవ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. అగర్వాల్ శిక్షా సమితి ప్రాంగణంలోని భగవాన్‌దాస్ మండపంలో జరిగిన కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన రాజ్య సభ మాజీ సభ్యుడు, వార్త తెలుగు దిన పత్రిక ఎండి, ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ తాను కళాశాల పూర్వ విద్యార్థినేనని తెలిపారు. స్త్రీ విద్య ప్రాముఖ్యత గురించి మాజీ ఎంపి గిరీష్ కుమార్ సంఘీ విపులంగా వివరించారు.అగర్వాల్ శిక్షా సమితి ప్రతినిధులు గౌరవ అతిథి గిరీష్ కుమార్ సంఘీ,విశిష్ట అతిథి హైకోర్టు అడ్వకేట్ పి.రఘురాంలను శాలువ కప్పి మెమెంటోలను ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అగర్వాల్ శిక్షా సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ కేడియా, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ అగర్వాల్ (సి.ఎ.)మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ మోహన్ గుప్తా,చైర్మన్ ట్రస్టీ రమేష్ కుమార్ అగర్వాల్,కళాశాల కరస్పాండెంట్ రాజేంద్ర కుమార్ అగర్వాల్, ఎస్.డి. సిగ్నోడియా కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.దాల్ పాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమావేశాలు లేనట్లే!

సాహిత్యాలు రచనలు పాటల ద్వారా భావజాల ప్రచారం జరగనున్నది. ఆయా రంగాల వారిగా సాహిత్య సాంస్కృతిక మాధ్యమాల ద్వారా దేశ వ్యాప్తంగా భావజాల వ్యాప్తి చేయడానికి అధినేత కెసిఆర్ ఇప్పటికే పలు నెలల నుంచి సాహితీ వేత్తలతో లోతైన విశ్లేషణలు చర్చలు చేపట్టారు. త్వరలో అవి కార్యరూపం దాల్చడానికి రంగం సిద్ధమైంది. నెలాఖరున ఢిల్లీలో జాతీయ మీడియాతో సమావేశం కానున్నారు. ఈ దేశానికి ప్రత్యామ్నాయం అంటే కొన్ని పార్టీలతో జతకట్టే రాజకీయ ఫ్రంటులు కాదని, దేశ ప్రజలకు మేలు చేసే ప్రత్యేక ఎజెండాతో ముందుకు పోయే విధంగా కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు ఏమిటి? రాజకీయ సైద్ధాంతిక ఏమిటి? అభివృద్ధి నమూనా ఏమిటి అనే విషయంలో జాతీయ మీడియా సమావేశంలో వెల్లడించనున్నారు.

## చైనాలో విజృంభిస్తున్న కరోనా

**బీజింగ్, డిసెంబరు 24:** కరోనా ఆవిర్భావానికి కేంద్రంగా ఉన్న చైనాలో మహమ్మారి ఈ ఏడాది అసాధారణ రీతిలో విజృంభించింది. ప్రభుత్వం అనుసరించిన జీరోకోవిడ్ విధానం ఎత్తివేసిన తర్వాతనుంచి చైనాలో రోజురోజుకూ పాజిటివ్ కేసుల సంఖ్య భారీ ఎత్తున పెరుగుతోంది. డిసెంబరునెల మొదటి 20 రోజుల్లోనే 248 మిలియన్ల మంది లేదా జనాభాలో సుమారు 18శాతంమందికి వైరస్‌సోకినట్లు చైనా జాతీయ హెల్త్‌కమిషన్‌సమావేశంలో అంచనావచ్చింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే డిసెంబరు చివరినాటికి ఒక్కరోజులోనే 3.7 కోట్లకుపైగా కేసులునమోదయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వ యంత్రాంగం అంచనావేసింది.

# సంక్షేమంలో 'స్వర్ణం'

ఏర్పాటయ్యాక 2014-2022 మధ్య ఎనిమిదిన్నరేళ్ల కాలంలో ఆసరా తదితర పింఛన్ల కోసం దాదాపు పదింతలు అనగా రూ.52,358.33 కోట్లు ఖర్చు చేసిందని ఆయన వివరించారు. భరోసా లేని జీవితాన్ని గడుపుతున్న 57 ఏండ్లకు పైబడిన వయో వృద్ధులందరికీ తెలంగాణ ప్రభుత్వం ఆసరానందిస్తూ అండగా నిలుస్తున్నదని తెలిపారు. 2022 డిసెంబర్ నాటికి 16,36,604 మంది వయోవృద్ధులకు,నెలకు రూ.2016 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పింఛను అందిస్తున్నదని తెలిపారు. గత ఎనిమిదిన్నరేళ్లగా తెలంగాణ ప్రభుత్వం 16,441 కోట్ల రూపాయలను వృద్ధాప్య పింఛన్ల కోసం ఖర్చు చేసిందన్నారు. భర్తను కోల్పోయి వితంతువులుగా మిగిలిన ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం ఆసరాగా నిలిచిందన్నారు. ఈ క్రమంలో వితంతువులకు నెలకు రూ.2016 చొప్పున ప్రభుత్వం ఫించను ఇస్తున్నదని, ఈ పింఛను అందుకుంటున్న వారి సంఖ్య 2022 డిసెంబర్ నాటికి 15,73,050గా నమోదైందన్నారు. 2022 డిసెంబర్ వరకు 18,396 కోట్ల రూపాయలను ప్రభుత్వం వితంతువుల పింఛన్ల కోసం చెల్లించిందన్నారు. ఒంటరి జీవితాన్ని గడుపుతున్న 1,43,453 మంది ఆడబిడ్డలకు నెలకు రూ.2016 చొప్పున ఫింఛను అందిస్తున్నామని, 2022 డిసెంబర్ నాటికి రూ.1346.80 కోట్లను అందించామన్నారు. 4,24,834 మంది బీడీ కార్మికులకు రూ.2016 చొప్పున 2022 డిసెంబర్ నాటికి రూ.5115.09 కోట్లు చెల్లించామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన 5,14,422 మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ.3016 చొప్పున ఎనిమిదిన్నరేండ్లలో రూ.9267.68కోట్లు ఫించన్ల రూపంలో చెల్లించామన్నారు. రాష్ట్రంలోని 18041 మంది ఫైలేరియా(బోదకాలు) బాధితులను ఆదుకునేందుకు నెలకు రూ.2016 చొప్పున వారికి పింఛను అందిస్తున్నదని తెలిపారు. 2022 డిసెంబర్ నాటికి మొత్తం రూ.136.80 కోట్లను వారికి చెల్లించిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని 65,668 మంది గీత కార్మికులకు,గౌడ కులస్తులకు నెలకు రూ.2016 పింఛను అందిస్తున్నామన్నారు. 2022 డిసెంబర్ నాటికి రూ.789.34 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించిందన్నారు. రాష్ట్రంలోని 37,296 మంది నేత కార్మికులకు,పద్మశాలీలకు నెలకు రూ.2016 చొప్పున 2022 డిసెంబర్ నాటికి రూ.466.58 కోట్లను ప్రభుత్వం చెల్లించిందన్నారు. కిడ్నీ సమస్యలతో బాధపడుతూ డయాలసిస్ చికిత్సను పొందుతున్న 4,944 మందికి నెలకు రూ.2016 చొప్పున పింఛను అందిస్తున్నామని తెలిపారు. 2022 నుంచి ప్రారంభమైన ఈ పథకం ద్వారా డిసెంబర్ నాటికి రూ.1.78 కోట్లను చెల్లించామన్నారు. రాష్ట్రంలోని 36,396 మంది ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం నెలకు రూ.2016 చొప్పున పింఛను అందిస్తున్నదని తెలిపారు. 2022 డిసెంబర్ వరకు ప్రభుత్వం రూ.398.34 కోట్లను ఎయిడ్స్ బాధితుల పింఛన్ల కోసం చెల్లించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 1967 మంది కళాకారులకు నెలకు రూ.3016 చొప్పున రూ.49.30 కోట్లను నేటి వరకు చెల్లించామని సిఎం కెసిఆర్ వివరించారు.

# 'మైనస్-30'లో అమెరికా

శాతం, అంటే 20 కోట్ల మందికి పైగా చలి గుప్పిట చిక్కి అల్లాడుతున్నారు. చివరికి సాధారణంగా వెచ్చగా ఉండే దక్షిణాది రాష్ట్రాలు కూడా చలికి వణుకుతున్న పరిస్థితి. దీన్ని తరానికి కేవలం ఒక్కసారి తలెత్తే అసాధారణ పరిస్థితిగా అమెరికా వాతావరణశాఖ అభివర్ణించింది. ప్రస్తుతం తలెత్తిన పరిస్థితి బాంబ్ సైక్లోన్‌గా రూపాంతరం చెందుతోందని పేర్కొంది. దీని వల్ల వాయుపీడనం ఉన్నట్లుండి పడిపోయి పెనుతుఫానుకు దారి తీస్తుంది. దేశవ్యాప్తంగా అత్యంత ఆందోళనకర వాతావరణ పరిస్థితి నెలకొందని అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. అత్యవసరమయితే తప్ప ఇల్లు కదలొద్దని ప్రజలకు సూచించారు. వచ్చే మూడు రోజులు పరిస్థితి మరింత దారుణంగా మారవచ్చని అంచనాల నేపథ్యంలో క్రిస్మస్‌కు సొంతూళ్లకు వెళ్లాల్సిన వాళ్లు తక్షణం బయల్దేరడం మంచిదన్నారు. ఇది గత 40 ఏళ్లలో అత్యంత చల్లని క్రిస్మస్ కానుందని వాతావరణ నిపుణులు అంటున్నారు. చలి ధాటికి ఇప్పటికే చాలాచోట్ల క్రిస్మస్ వీకెండ్ సంబరాలు వెనుకపట్టు పట్టాయి. ఈ పరిస్థితులు కనీసం మరో మూడు రోజుల వరకు కొనసాగుతాయన్నారు. పొరుగుదేశమైన కెనడాలో పరిస్థితి మరింత దారునంగా ఉంది. అతీశీతల వాతావరణం దృష్ట్యా అమెరికాలో ఇప్పటికే 13కు పైగా రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. చాలాచోట్ల 100 కిలోమీటర్లకు పై చిలుకు వేగంతో అత్యంత చల్లని గాలులు ఈడ్చి కొడుతున్నాయి. వాటి దెబ్బకు దేశవ్యాప్తంగా ఎటు చూసినా కరెంటు సరఫరాలో అంతరాయం నెలకొంది. అసలే అతి శీతల వాతావరనంలో ఆదుకునే కరెంటు కూడా లేక జనం అల్లాడుతున్నారు. కనీసం 4 కోట్ల మంది కరెంటు కోతతో అల్లాడుతున్నట్లు సమాచారం. సాధారణంగా అతి శీతల వాతావరణముండే డెన్వర్‌లో కూడా తగ 32 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఏకంగా మైనస్ 31 డిగ్రీలు నమోదైంది. షికాగో, డెన్వర్, డాలస్ వంటి పటుచోట్ల సాధారణంగా ఉన్న ఉష్ణోగ్రతలు కాస్త గంటల వ్యవధిలోనే మైనస్‌లలోకి పడిపోయాయి. దాంతో క్రిస్మస్ వేళ దేశ్యాప్తంగా చాలాచోట్ల రోడ్డు రవాణా సేవలు స్తంభించిపోయాయి. కన్ను పొడుచుకున్నా ఏమీ కనపించని అతి శీతల పరిస్థితల కారణంగా ఏకంగా మూడు వేలకు పైగా దేశీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. వేలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. అమెరికాను అల్లాడిస్తున్న అతిశీతల వాతావరణానికి ప్రధాన కారణం ఆర్కిటిక్ బ్లాస్ట్. ఆర్కిటిక్ నుంచి వీచే అతి శీతల గాలులు కనీవినీ ఎరగనంతటి చలికి, హిమపాతానికి కారణమవుతాయి. ఈ పరిస్థితి స్థిరంగా కొనసాగి మరింత విషమిస్తే బాంబ్ సైక్లోన్‌గా పేర్కొంటారు. పొడి, చలి తరహా భిన్న గాలులు ఒక్కసారిగా కలిసిపోతే ఈ పరిస్థితి తలెత్తుతుంటుంది. తేలికైన వెచ్చని గాలి పైకి వెళుతుంది. ఆ క్రమంలో ఏర్పడే మేఘాల వ్యవస్థ కారణంగా వాయు పీడనం అతి వేగంగా తగ్గిపోయి తుఫాను పరిస్థితులకు దారి తీస్తుంది. చుట్టూ ఉన్న అతిశీతల పరిస్థితులు మంచు తుఫానుగా మారతాయి. పీడనం ఎంత తగ్గితే దీని తీవ్రత అంత ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం అమెరికాలో ఇదే పరిస్థితి. ఇది ఒకట్రెండు రోజుల్లో మరింత విషయమించవచ్చని అంచనా. బాంబ్ సైక్లోన్ ధాటికి ఉష్ణోగ్రతలు గంటల్లోనే ఏకంగా 11 డిగ్రీలకు పైగా పతనమవుతుంటాయి. ఫలితంగా ప్రాణాంతకమైన చలిగాలులు చెలరేగుతాయి.

# వారం - వర్జ్యం

**25-12-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం పుష్య మాసం, శుక్ల పక్షం, శార్వ మాల
విదియ ఉ.11-41; ఉత్తరాషాఢ రా.11-33
వర్జ్యం ఉ.08-39 ల 10-08
తిరిగి వర్జ్యం తె.03-16 ల 04-45
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

# వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. ఖర్చులు పెరుగుతాయి. వాహన యోగం.

**మిథునం:** భూ వివాదాలు తీరుతాయి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు సామాన్యం. కళాకారులకు సన్మాన యోగం.

**సింహం:** వృత్తి రంగాల్లో ఉన్నవారికి బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**తుల:** స్త్రీలకు శుభ యోగం. ఆహార, ఆరోగ్య నియమాలు-సూచనలు పాటించండి.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. వాహన ప్రాప్తి.

**కుంభం:** దేవాలయాలు సందర్శిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**మీనం:** తీర్థ యాత్రలు చేయాలన్న కోరిక నెరవేరుతుంది.కళాకారులకు సన్మాన యోగం.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# అత్యాధునిక బస్సులురెడీ

ప్రయాణీకుల భద్రత దృష్ట్యా సెక్యూరిటీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. అగ్నిప్రమాదాన్ని గుర్తించే అలారం ఏర్పాటు చేశారు. అత్యవసర సందర్భాన్ని తెలియజేసేందుకు బస్సులో పానిక్ బటన్ కూడా అమర్చారు. దీన్ని ఆర్టీసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానిస్తారు. ప్రయాణికులు ఈ బటన్‌ను నొక్కగానే కంట్రోల్ రూమ్ అధికారులు అప్రమత్తమై అవసరమైన చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన 50 బస్సులతో కలిపి దాదాపు 760కు పైగా మూడు నెలల్లో అందుబాటులోకి రాబోతున్నాయని మంత్రి అజయ్ తెలిపారు. ప్రజారవాణ ఆర్టీసీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కరోనా సమయంలో ఆర్టీసి సంస్థ 1,800 నుండి 2 వేల కోట్ల రూపాయలను నష్టపోయిందని తెలిపారు. విద్యుత్ బస్సులు కూడా త్వరలో వస్తున్నాయని, 10 వేల బస్సులతో ఆర్టీసి ఉన్నతికి పాత రోజులు పునరావృతం కాబోతుందని చెప్పారు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకుని ఆర్టీసీని ప్రోత్సహించాలని సూచించారు. సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 2,800 కొత్త బస్సులను కొనుగోలు చేశామని, త్వరలో మరో 710 రాబోతున్నాయని చెప్పారు. సంస్థను వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో చూడాలన్నారు. త్వరలో హైదరాబాద్‌కు డబుల్ డెక్కర్ బస్సులు రానున్నాయని వెల్లడించారు. సంస్థ ఎడీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ రోజూ 30 నుంచి 35లక్షల మంది ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్నారని,పండుగ సమయాల్లో ఈ సంఖ్య 45 లక్షలు దాటిన చరిత్ర ఉందని,నగర వాసులు డబుల్ డెక్కర్ బస్సుల గురించి ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో డీజిల్ బస్సులను ఎలక్ట్రికల్ బస్సులుగా మారుస్తున్నామని, వచ్చే ఐదేళ్లలో టిఎస్ ఆర్టీసి మొత్తం ఎలక్ట్రికల్ బస్సులతో నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టీసి ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,రవాణ,రహదారి భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై కొత్త లగ్జరీ బస్సుల ప్రారంభ కార్యక్రమం ఉండటంతో పోలీసులు 3,4 గంటలపాటు ట్రాఫిక్ దారి మళ్లింపు చేశారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:24/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 434998
2nd Prize Rs.7000/- 08832
3rd Prize Rs.3500/-
01855 24081 47737 60866 76540
78344 80549 82896 85264 99377
4th Prize Rs.200/-
1531 2133 5040 5324 6006 6606 6656
7090 8677 8985
5th Prize Rs.100/-
0742 0921 3120 3138 5212 6203 6989
7210 8298 9882
6th Prize Rs.50/-
0200 1589 3681 5221 6125 7848 9293
0232 1978 3955 5307 6142 7854 9359
0247 2136 3988 5328 6214 7882 9405
0286 2199 3993 5370 6297 7915 9415
0289 2512 4052 5377 6431 7965 9482
0330 2709 4136 5492 6487 8162 9570
0636 2844 4162 5531 6649 8215 9587
0649 2886 4279 5663 6736 8459 9711
0696 3031 4332 5706 6740 8535 9715
0876 3206 4442 5727 6872 8610 9982
0937 3246 4745 5757 6911 8703
0974 3541 4747 5921 7064 8891
0989 3553 4778 5960 7214 8941
1063 3590 4809 6004 7626 9129
1569 3675 5168 6075 7758 9194

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 217846
2nd Prize Rs.7000/- 55934
3rd Prize Rs.3500/-
04776 10536 17366 23929 27062
36812 37013 45535 50272 59615
4th Prize Rs.200/-
0126 0241 1837 3200 3586 4482 5289
6933 7731 9301
5th Prize Rs.100/-
1336 3297 3768 4879 5526 5616 6579
8316 8993 9742
6th Prize Rs.50/-
0063 1756 3341 4471 5993 6765 8048
0098 2043 3347 4722 6110 6776 8359
0099 2126 3393 4774 6170 6982 8370
0194 2367 3417 4843 6181 7026 8620
0229 2416 3431 4883 6316 7113 8871
0427 2425 3552 4964 6345 7133 8905
0439 2665 3572 4969 6360 7178 8977
0569 2719 3594 4985 6569 7226 9086
1013 2723 3628 5030 6574 7308 9743
1022 2852 3861 5521 6598 7330 9864
1044 2940 3966 5589 6631 7339
1188 3032 4216 5608 6658 7539
1281 3100 4288 5718 6725 7588
1303 3242 4289 5866 6728 7878
1683 3325 4424 5965 6758 8022

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:24/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 784634
2nd Prize Rs.7000/- 36987
3rd Prize Rs.3500/-
04322 25315 33083 46682 55510
64404 71512 72713 86663 95944
4th Prize Rs.200/-
1648 1787 3144 3437 3843 5335 8307
8549 9090 9951
5th Prize Rs.100/-
0760 1133 3630 4253 4340 6375 6558
8564 8587 9633
6th Prize Rs.50/-
0063 1513 3291 4466 6642 7819 9118
0179 1607 3292 4736 6749 8000 9137
0379 2205 3310 4742 6839 8086 9159
0546 2286 3525 4750 6894 8092 9299
0757 2304 3554 5247 7017 8254 9320
0871 2446 3618 5254 7108 8330 9474
0887 2448 3636 5516 7139 8492 9599
0990 2667 3657 5810 7235 8512 9684
1026 2683 3678 6042 7269 8635 9758
1064 2832 3858 6055 7401 8689 9993
1090 2869 3892 6078 7425 8847
1227 2927 3902 6105 7499 8856
1269 3175 3980 6204 7614 8890
1444 3229 4028 6255 7665 8958
1503 3280 4455 6622 7702 9011

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 117789
2nd Prize Rs.7000/- 03570
3rd Prize Rs.3500/-
05719 14405 19813 20658 27600
27850 28192 31155 55688 61483
4th Prize Rs.200/-
0208 0461 0562 1845 3387 3956 8464
8616 8721 9650
5th Prize Rs.100/-
0117 0441 0500 3112 4015 4734 5836
6327 8281 9453
6th Prize Rs.50/-
0019 2174 3897 4912 6657 8081 9179
0029 2234 3912 5061 6679 8082 9276
0243 2561 4103 5308 6716 8104 9331
0329 2564 4177 5375 6831 8123 9362
0521 2578 4186 5452 7024 8210 9514
0565 2649 4202 5712 7093 8414 9617
0960 2747 4206 5758 7116 8429 9658
1102 2848 4402 5867 7492 8547 9670
1177 2998 4472 5892 7521 8552 9923
1497 3038 4622 5986 7534 8577 9989
1633 3427 4727 6116 7561 8918
1730 3475 4751 6186 7599 8928
1871 3650 4798 6415 7610 8990
1918 3665 4844 6578 7700 9058
1933 3818 4883 6606 7760 9159

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:24/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 493582
2nd Prize Rs.7000/- 48053
3rd Prize Rs.3500/-
03452 08156 12127 19536 48433
75019 87205 88137 93412 94817
4th Prize Rs.200/-
1299 2989 3084 3160 5275 5826 7124
7559 8633 8742
5th Prize Rs.100/-
0018 0495 0777 1891 6150 6207 6295
6718 7569 8112
6th Prize Rs.50/-
0013 1816 3194 4537 6786 8437 9170
0034 1893 3265 4674 6934 8442 9186
0076 2185 3338 4838 6945 8475 9314
0091 2390 3405 5176 6958 8576 9579
0126 2593 3443 5371 7038 8623 9619
0434 2631 3523 5373 7135 8707 9676
0868 2667 3533 5456 7164 8729 9700
0882 2714 3544 5714 7517 8837 9723
0891 2797 3588 5856 7805 8896 9731
1357 2800 3711 5948 7845 8904 9830
1385 2903 3844 6308 7922 8928
1412 2926 3914 6323 8322 8995
1415 2953 3970 6427 8362 9113
1693 3128 4067 6501 8382 9140
1767 3145 4104 6595 8407 9156

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 358217
2nd Prize Rs.7000/- 09660
3rd Prize Rs.3500/-
14395 19463 23991 27986 37792
45416 53654 79810 84549 98363
4th Prize Rs.200/-
0005 0605 3044 4763 6900 7054 7412
7911 8899 9009
5th Prize Rs.100/-
0507 0527 0912 1615 2165 5478 6333
6637 7699 8557
6th Prize Rs.50/-
0145 1434 2900 4166 5578 7186 9580
0331 1560 2941 4261 5610 7218 9621
0392 1723 3008 4369 5708 7264 9640
0661 1789 3082 4408 5739 7535 9654
0705 1914 3127 4434 5858 7615 9669
0712 2015 3204 4596 6023 8344 9673
0748 2146 3249 4677 6182 8427 9696
0763 2182 3319 4718 6194 8496 9764
0809 2207 3438 4817 6321 8639 9839
0814 2219 3484 4886 6379 8642 9964
0831 2327 3505 4941 6605 8909
1079 2584 3509 5054 6629 8910
1113 2663 3647 5325 6631 9296
1202 2735 3973 5409 6871 9518
1355 2856 4035 5444 7016 9554

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:24/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 279316
2nd Prize Rs.7000/- 80037
3rd Prize Rs.3500/-
15661 39193 39422 52393 63014
66932 75093 98127 98482 98741
4th Prize Rs.200/-
0646 1915 2607 3233 3718 4995 7643
7952 8383 9377
5th Prize Rs.100/-
0716 1200 1287 1675 4032 4953 6667
7300 7316 9811
6th Prize Rs.50/-
0206 1618 3197 4048 5548 7215 9101
0464 1742 3253 4051 5569 7258 9111
0577 1804 3363 4366 5903 7271 9202
0607 1827 3385 4451 5964 7275 9226
0686 1830 3406 4565 5965 7294 9260
0821 1901 3474 4577 6079 7541 9352
1017 2051 3557 4688 6296 7589 9483
1095 2106 3580 4714 6423 8104 9780
1212 2459 3583 4939 6674 8197 9883
1227 2776 3673 5078 6742 8554 9937
1271 2829 3750 5244 6820 8560
1348 2883 3769 5280 6840 8908
1428 2972 3864 5470 6957 8972
1440 3071 3891 5512 7046 9040
1574 3132 3944 5518 7180 9076

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 157623
2nd Prize Rs.7000/- 07100
3rd Prize Rs.3500/-
00318 05820 08132 21880 27409
39214 52654 61275 67982 80712
4th Prize Rs.200/-
0860 1171 2613 2956 4831 7456 8131
9127 9888 9986
5th Prize Rs.100/-
0132 1123 1175 1502 1717 1843 4686
7076 9075 9800
6th Prize Rs.50/-
0025 1522 3212 4423 5991 7867 8880
0074 1528 3244 4509 6154 7876 9096
0202 1647 3309 4557 6184 8191 9417
0254 1872 3340 4995 6292 8281 9579
0297 2087 3381 5057 6547 8438 9595
0408 2218 3392 5123 6791 8511 9622
0472 2232 3571 5158 6862 8543 9676
0518 2337 3675 5243 6873 8578 9679
0570 2518 3768 5386 7036 8588 9751
0624 2674 3927 5590 7068 8642 9824
0792 2698 3942 5661 7258 8697
0877 2824 3943 5690 7322 8754
1060 2939 4025 5739 7574 8780
1137 3127 4195 5765 7690 8786
1452 3208 4398 5881 7817 8842

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:24/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 347727
2nd Prize Rs.7000/- 62800
3rd Prize Rs.3500/-
03268 34817 39389 52135 52507
61223 61245 84917 87863 98438
4th Prize Rs.200/-
0137 2989 3344 3915 4949 6244 6304
6940 7845 9468
5th Prize Rs.100/-
1991 2285 3730 5206 5207 5323 6683
6801 6977 9563
6th Prize Rs.50/-
0197 1372 2636 4544 6061 7039 8733
0314 1386 2756 4570 6066 7304 8813
0333 1440 3044 4629 6112 7346 8935
0365 1443 3315 4633 6149 7496 9017
0376 1581 3371 4664 6265 7498 9193
0437 1661 3413 4698 6269 7543 9384
0495 1685 3427 4933 6278 7728 9473
0513 1743 3495 5035 6407 7881 9816
0515 1782 3520 5232 6483 7929 9918
0561 1855 3551 5235 6510 8114 9971
0698 2067 3791 5420 6625 8284
0709 2199 3911 5539 6722 8288
0837 2287 3918 5610 6931 8316
1194 2335 4323 5899 6937 8351
1363 2456 4361 6055 6981 8641

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 732112
2nd Prize Rs.7000/- 38821
3rd Prize Rs.3500/-
02799 07197 23182 38397 43269
49961 54980 86518 92298 98121
4th Prize Rs.200/-
1431 1753 2779 4510 5210 5748 6014
8117 8279 9193
5th Prize Rs.100/-
0943 3141 3382 5108 5581 6290 6484
7791 8264 9760
6th Prize Rs.50/-
0009 2085 3652 4785 6327 7500 8980
0010 2100 3735 5064 6496 7508 9002
0053 2301 3768 5139 6504 7518 9216
0069 2390 3807 5228 6561 7588 9227
0269 2408 3850 5335 6668 7638 9556
0418 2627 3881 5438 6677 7758 9575
0485 2654 3912 5621 6751 8018 9662
0617 2659 3954 5665 6771 8118 9713
0852 2696 3959 5948 6986 8286 9786
1364 2740 4115 5995 7102 8387 9816
1562 3087 4329 6018 7151 8491
1927 3251 4406 6044 7195 8684
1989 3524 4517 6191 7216 8689
1994 3571 4554 6244 7334 8823
2002 3627 4567 6284 7402 8928

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:24/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 258215
2nd Prize Rs.7000/- 82100
3rd Prize Rs.3500/-
14741 25843 36414 36914 47415
58513 69758 71549 82731 93242
4th Prize Rs.200/-
1358 1657 2629 3243 4133 4830 5985
6240 9130 9777
5th Prize Rs.100/-
0786 1320 1347 2019 2430 5575 6102
6800 7610 9765
6th Prize Rs.50/-
0000 2087 4245 5461 6319 7351 8978
0069 2114 4256 5511 6389 7398 9004
0607 2209 4368 5517 6406 7468 9247
0622 2526 4388 5638 6516 7472 9330
0752 2665 4397 5649 6575 7477 9629
0869 2747 4510 5813 6593 7604 9638
1103 2815 4564 5938 6637 7773 9683
1179 3833 4604 6018 6713 7811 9793
1321 3840 4620 6040 6726 7924 9813
1608 3844 4682 6095 6793 8067 9817
1628 3897 4797 6127 6897 8216
1664 3973 4995 6147 6903 8469
1787 4083 5186 6151 7045 8827
1855 4164 5288 6247 7162 8856
1918 4174 5446 6311 7211 8934

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 513944
2nd Prize Rs.7000/- 57882
3rd Prize Rs.3500/-
13293 24724 35448 35975 46883
57519 68751 79307 81676 92213
4th Prize Rs.200/-
0848 1606 2331 2339 2764 3301 6602
7836 9673 9795
5th Prize Rs.100/-
2252 2268 3093 4527 6338 7740 7855
7959 8655 9147
6th Prize Rs.50/-
0001 1547 3339 5362 6092 7536 9089
0005 1554 3462 5363 6094 7789 9116
0057 1832 3518 5403 6262 7811 9149
0172 1878 3849 5440 6469 7821 9258
0173 2048 3883 5454 6534 7926 9271
0217 2054 3990 5649 6593 8156 9330
0311 2137 4294 5650 6609 8159 9403
0366 2314 4645 5653 6636 8292 9405
0524 2326 4668 5771 6828 8328 9618
0571 2474 4864 5818 6926 8737 9900
0822 2645 5109 5819 7003 8795
1133 2646 5140 5861 7034 8796
1169 2674 5189 5872 7076 8836
1225 3056 5206 5985 7492 8888
1385 3257 5328 5999 7515 8941

# సెక్రటేరియట్ భవనంపై జాతీయ చిహ్నం

జనవరి 28వ తేదీన సీఎం కేఆర్ ప్రారంభించేందుకు ఇప్పటికే ముహూర్తం ఖరారు కావడంతో సెక్రటేరియల్ కొత్త భవనం నాణ్యతా ప్రమాణాలతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటోంది. వీటి నిర్మాణం పనులు ఇప్పటికే 95 శాతం పైగా పూర్తయ్యాయి. ఇదే సమయంలో మంత్రులు, సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శుల చాంబర్లు, సెక్షన్ కార్యాలయాలు కూడా ముస్తాబవుతున్నాయి. వైరింగ్, ఫర్నిచర్ ఏర్పాట్లకు సంబంధించిన పనులు సైతం చకచకా జరుగుతున్నాయి. ఇటీవలే సచివాలయం పై భాగాన డోమ్‌లను ఏర్పాటుచేశారు. అలాగే సచివాలయ భవనం లోపల అన్ని రకాల పనులు ఏక కాలంలో జరుగుతున్నాయి. సచివాలయం వెనక భాగంలో గుడి కోసం 1500 గజాల్లోను, చర్చి కోసం 500 గజాల్లోనూ, మసీదు కోసం 1500 గజాల్లో నిర్మాణం పనులు జరుగుతున్నాయి. వీటి పనులు కూడా దాదాపు 90 శాతానికి పూర్తయ్యాయి. పార్లమెంట్ ఆవరణలో ఉన్నట్లుగానే సచివాలయం ప్రాంగణంలో కూడా రెండు భారీ పౌంటెయిన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులన్నింటిని ఈ నెల నెల చివరి వారానికి కల్లా పూర్తి కానున్నాయి.

## శత్రువునైనా క్షమించే గుణం
# అనివార్యమైంది
### రాష్ట్ర, దేశ ప్రజలకు సిఎం కెసిఆర్ క్రిస్మస్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్24:** శాంతి,కరుణ,సహనం,ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని (డిసెంబర్ 25) పురస్కరించుకుని సిఎం కెసిఆర్ రాష్ట్ర,దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వొకవైపు శాస్త్ర,సాంకేతిక రంగాలు గొప్పగా పురోగమిస్తున్నా మరోవైపు మానవీయ విలువలు మృగ్యమైపోతున్న నేటి కాలంలో, క్రీస్తు బోధనలు ఆచరణీయాలని సిఎం అన్నారు. శత్రువునైనా క్షమించే గొప్ప గుణం, సాటి మనుషుల పట్ల ప్రేమ,కరుణ,సహనం అనే సద్గుణాల ఆచరణ అనివార్యమైనదని సిఎం కెసిఆర్ తెలిపారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.



శనివారం కైకాల అంతిమయాత్ర దృశ్యం


అధికార లాంఛనాలతో జరిగిన సత్యనారాయణ అంత్యక్రియలు

# నవరస నటుడికి కన్నీటి వీడ్కోలు

## అధికార లాంఛనాలతో కైకాల అంత్యక్రియలు
## నివాళులర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్, డిసెంబరు 24,ప్రభాతవార్త:** సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ అంత్యక్రియలు శనివారం ముగిసాయి. ఫిలింనగర్‌లోని కైకాల నివాసం నుంచి మహాప్రస్థానం వరకు ఆయన పార్థీవ దేహానికి అంతిమయాత్ర నిర్వహించి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. కైకాల పెద్దకొడుకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. గొప్పనటుడిని కడసారి చూసేందుకు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కైకాల కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీరాజకీయ ప్రముఖులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఫిలినగర్‌లోని కైకాల నివాసంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, నిర్మాత అశోక్‌బాబు, నటులు నాగబాబు, రాజేంద్రప్రసాద్, శివాజీ రాజా, తనికెళ్ల భరణి, సిని రచయిత పరుచూరి గోపాలకృష్ణ దంపతులు, నిర్మాత అల్లు అరవింద్, బిజెపి నేత జీవితా రాజశేఖర్ తదితరులు కైకాల భౌతిక కాయానికి నివాళ్లు అర్పించారు. అలాగే అంతియ యాత్ర మహాప్రస్థానంకు చేరుకున్నాక కైకాల పార్థిక దేహానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళ్లు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కైకాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కీర్తిశేషులు కైకాల తెలుగుదేశం పార్టీ ఎంపిగా ఉన్నప్పుడు తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, సత్యనారాయణ తనతో ఆత్మీయంగా, సన్నిహితంగా ఉండేవారని పేర్కొన్నారు. కైకాల నటుడిగా, రాజకీయ నేతగా చేసిన సేవలకు గురినతంపుగానే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనలతో నిర్వహించారని తెలిపారు.



శనివారం పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

# సెస్ ఎన్నికలు ప్రశాంతం

## 84శాతం పోలింగ్ నమోదు

## రేపు వేములవాడలో ఓట్ల లెక్కింపు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** చెదురుముదురు సంఘటనలు మినహా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఎన్నికల్లో వినియోగదారులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ పద్ధతిన నిర్వహించిన ఈ ఎన్నికల్లో సుమారు 84 శాతం ఓటింగ్ నమోదైంది. అక్కడక్కడ స్వల్ప వివాదాలు చోటు చేసుకున్నాయి. సెస్ పరిధిలో 15 డైరె క్టర్ స్థానాలకు ఎన్నికలు జరగగా 75 మంది అభ్యర్థులు పోటి పడ్డారు. మొత్తం 87,130 మంది ఓటర్లకు 73,189 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 202 పోలింగ్ కేంద్రాలలో 252 పోలింగ్ బూత్‌లను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధానంగా అన్ని స్థానాల్లో బిఆర్ఎస్, బిజెపి మధ్య పోటిపోటీ నెలకొంది. గత వారం రోజుల నుంచి అన్ని పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఒక్కో ఓటుకు 500 రూపాయల నుంచి 2 వేల వరకు అభ్యర్థులు పంపిణీ చేశారు. చాల చోట్ల డబ్బులు ఇవ్వకపోవడంతో ఇండ్ల నుంచి ఓటర్లు భయటకు రాలేదు. దీంతో అభ్యర్థులు ఓటు వేయని వారిని గుర్తించి డబ్బులను అందించి ఆటోల్లో పోలింగ్ కేంద్రానికి పంపించారు. సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి మంత్రి కెటిఆర్, బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌లు ప్రచారం నిర్వహించారు. అలాగే కాం గ్రెస్ అభ్యర్థుల కోసం మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ప్రచారం నిర్వహిం చారు.మొత్తం మీద సెస్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ బాక్స్‌లు రాత్రి వరకు వేములవాడలోని స్ట్రాంగ్‌రూంలో భద్రపర్చ నున్నారు. స్ట్రాంగ్ రూం వద్ద పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. అభ్యర్థుల భవితవ్యం సోమవారం తేలనుంది.

## వైఎస్సార్సీ పాలనలో మైనార్టీలకు తీరని అన్యాయం

### ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటాం: నారా లోకేష్

**మంగళగిరి, డిసెంబరు 4, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ అధికారంలోనికి వచ్చాక ముస్లీం మైనార్టీలపై దాడులు తీవ్రం అయ్యాయని మైనార్టీల నిధులు మళ్ళించారని సంక్షేమ పథకాలు ఆపేశారని యుస్లీం మైనార్టీ పెద్దలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నివాసంలో శనివారం ముస్లీం మైనార్టీ ప్రముఖులు,టిడిపి నేతలతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భేటి అయ్యారు.జగన్‌రెడ్డి పాలనలో మైనార్టీలు ఎదు ర్కొంటున్న సమస్యలు వారు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు.నంధ్యాలలో ఓ కుటుంబం బలవన్మరణం, నరసరావుపేటలో మసీదు ఆస్తుల పరిరక్షణకు పోరాడిన టిడిపి నేతని అత్యంత దారు ణంగా హత్యచేయడం మైనార్టీలకు రాష్ట్రంలో రక్షణ లేదని స్పష్టమైందన్నారు.మైనార్టీల రక్షణ,సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని లోకేష్ అభిప్రాయపడ్డారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని, మైనార్టీలకు భద్రత కల్పిస్తామని, వైఎస్సార్సీ మైనార్టీలకు చేసిన అన్యాయాన్ని సరిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# క్రిస్మస్ వేడుకలకు పటిష్ట భద్రత

## కమాండ్ కంట్రోల్, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా: మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో గల ప్రపంచ ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద చర్చి మెదక్‌లో ఉందని, చర్చిని చూసేందుకు, ఇక్కడ ప్రార్థనలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సందర్శించడం జరుగుతుందని, కావున జాతరలో భక్తులకు ఆటంకం కలగకుండా, వాహనాల పార్కింగ్ గురించి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 4 సెక్టార్‌లను ఏర్పాటు చేస జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, 13 మంది మంది సీఐ/ఆర్ఐలు, 49 మంది ఎస్ఐ/ఆర్ఎస్ఐలు, ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్లు 117 మంది, కానిస్టేబుళ్లు 185 మంది, మహిళా సిబ్బంది 54 మంది, హోం గార్డులు 74 మంది, 8 ఆక్సెస్ కంట్రోల్ టీంలు, 4 డే బైనాక్యులర్ టీంలు, 2 రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, క్రైమ్ టీమ్, షీ టీమ్స్, ఏఆర్ సిబ్బంది, కలిపి మొత్తం దాదాపు 500 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతర బందోబస్త్‌ను కమాండ్ కంట్రోల్ సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే జాతరకకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలు నిలుపుకోవాలని తెలిపారు. జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీసు కంట్రోల్ రూమ్‌లో వారి వివరాలు తెలపాలని, జాతరలో భద్రతలో భాగంగా బీడీ టీం, డాగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు ఎస్పీ రోహిణి ప్రియదర్శిని క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సిబ్బంది కూడా సామాజిక దూరం పాటిస్తూ ప్రతి ఒక్కరూ మాస్కులను తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి, మెదక్ డీఎస్పీ సైదులు, తూప్రాన్ డీఎస్పి యాదగిరిరెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, మెదక్, తూప్రాన్ సబ్ డివిజన్ల సీఐ, ఎస్ఐలు, మెదక్ జిల్లా ఏఆర్ సిబ్బంది, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సిబ్బంది ఉన్నారు.






ముస్తాబైన మెదక్ చర్చి , పోలీసుల భద్రత ఏర్పాట్లు

# 26న రానున్న రాష్ట్రపతి ముర్ము

## హకీంపేట్ ఎయిర్‌పోర్టును సందర్శించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు



హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్, ప్రోటోకాల్ సెక్రటరీ అరవింద్‌సింగ్, సిపి స్టీపెన్ రవీంద్ర, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఈ నెల 26వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హైదరాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంకు శీతాకాల విడిది కోసం విచ్చేస్తున్న సందర్భంగ హకీంపేట్ ఎయిర్ పోర్టును మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్, ప్రోటోకాల్ సెక్రటరీ అరవింద్‌సింగ్, సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర, పలువురు సంబంధిత అధికారులు శనివారం సందర్శించి పరిశీలించారు. మేడ్చల్ జిల్లా హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు భారత రాష్ట్రపతి రాక సందర్భంగ ముందస్తు ఏర్పాట్ల నిమిత్తం కలెక్టర్, పలువురు ఉన్నతాధికారులు సందర్శించి పరిశీలించారు. రాష్ట్రపతి ఈ నెల 26వ తేదీన సాయంత్రం 4.15గంటలకు ప్రత్యేక విమానంలో హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక విమానంలో రానున్నందున అందుకు సంబంధించి ఎయిర్‌పోర్టులో ప్రత్యేక విమానం ల్యాండింగ్, సెక్యూరిటీ పరంగ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రోటోకాల్ వివరాలను ఉన్నతాధికారులతో చర్చించారు. వారితో పాటు ఎయిర్‌పోర్టు ఛీఫ్ అడ్మినిస్టేషన్ అధికారి నరేంద్రవర్మ, వింగ్ కమాండరన చౌదరి, పంకజ్‌జైన్ నేతృత్వంలో అధికారుల బృందం ఎయిర్‌పోర్టులో పరిశీలించి చర్చించారు. రాష్ట్రపతి రానున్న సందర్భంగ ఎయిర్‌పోర్టులో పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా స్థాయి అధికారులకు బాధ్యతలను అప్పగించి ఎలాంటి లోటుపాట్లు లేకుండ చూడాలని కలెక్టర్ హరీశ్ సూచించారు. ఎయిర్‌పోర్టుకు రాష్ట్రపతి రాక సందర్భంగ విఐపిలు స్వాగతం పలకటానికి రానున్నందున ఆమె కొంత సమయం కేటాయించనున్నందున షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాల్సి ఉందని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ఆ తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి నేరుగ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంకు వెళ్లనున్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రోటోకాల్ అసిస్టెంట్ సెక్రటరీ శశిధర్‌రెడ్డి, నోడల్ ఆఫీసరన రవి, డిసిపి సందీప్, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి, పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, డిఎఫ్ఓ జానికిరామ్, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 30 రూపాయల బిల్లు కోసం గొడవ

## హోటల్ యజమానిని ఎయిర్ పిస్టల్, కత్తితో బెదిరించిన ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** హోటల్‌లో టీ తాగి 30 రూపాయలు చెల్లించే విషయంలో హోటల్ యజమానితో అకారణంగా గొడవకు దిగి, అతన్ని ఎయిర్ పిస్టల్, కత్తితో బెదిరించిన ఇద్దరు నేరగాళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఎయిర్ పిస్టల్‌తో పాటు కత్తిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్ ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. సైఫా బాద్ పరిధిలో గల ఓ హోటల్‌కు ఈ నెల 18వ తేదీన ఉదయం ఏడు గం టలకు ముగ్గురు వ్యక్తులు వచ్చి టీ తాగారు. అనంతరం 30 రూపాయల బిల్లు కాగా ముగ్గురు వ్యక్తుల్లో ఒకతను రెండు వేల రూపాయల నో టు ఇచ్చాడు. తన వద్ద చిల్లర లేదని, 30 రూపాయలు ఇవ్వమని హోటల్ యజ మాని కోరాడు. దీంతో ముగ్గురు వ్యక్తులు వున్నట్లుండి హోటల్ యజమానిపై ఆగ్రహం చెంది తాము గోల్కొండకు మోడల్‌గా చెప్పుకుని తమ వద్ద వున్న ఎయిర్ పిస్టల్‌ను, ఒక కత్తిని తీసి కౌంటర్‌పై వుంచి బెదిరింపులకు దిగి పారిపోయారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై రంగంలో దిగిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వం లోని పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించి అక్కడి సిసి కెమెరాలలోని ఫుటే జిలను చూశారు. దీని తరువాత ముగ్గురు నిందితుల్లో హుస్సేని ఆలంకు చెందిన మహమ్మద్ ఉస్మాన్ ఉల్‌హసన్ అలియాస్ మోడల్ అ యాన్ (29), అదే ప్రాంతానికి చెందిన 17ఏళ్ల బాలుడిని శనివారం అరెస్టు చేశారు. వీరివద్ద నుంచి హోటల్ యజమానిని బెదిరించిన ఎయిర్ పిస్టల్‌తో పాటు కత్తిని, ఒక ద్విచక్రవాహనాన్ని జప్తుచేశారు.నిందితులను తదుపరివిచారణ నిమిత్తం సైఫా బాద్ పోలీసులకుఅప్పగించారు.పరారీలోవున్నమరో వ్యక్తికోసం గాలిస్తున్నారు.

# నగర పోలీసులకు చిక్కిన ఇద్దరు అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లర్లు

## కొరియర్ సంస్థల ద్వారా చైన్నై నుంచి ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌కు నకిలీ ఎపిడ్రిన్ సరఫరా

## కొరియర్ సంస్థల నిర్వాహకులు ఏడుగురిపై కేసులు

**హైదరాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** చైన్నై నుంచి ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌కు నకిలీ ఎపిడ్రిన్ మాదకద్రవ్యాన్ని భారీగా స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు అంతర్జాతీయ డ్ర గ్స్ స్మగ్లర్లను ఉత్తర మండల పోలీసులతో పాటు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా 3.1 కోట్ల రూపాయల విలువచేసే నకిలీ ఎపిడ్రిన్ మాదకద్రవ్యంతో పాటు 23 సిం కార్డులు, 12 నకిలీ ఆధార్ కార్డులను, ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు డ్రగ్స్ స్మగ్లర్లు కొరియర్ సంస్థలతో చేతులు కలపగా, ఎవరికి అనుమానం రాకుండా పలురకాల గృహోపకరణ వస్తువుల్లో వుంచి దీనిని తరలించడం ఇందులో ప్రత్యేకత. ఈ కేసులో ఏడుగురు కొరియర్ సంస్థల నిర్వాహకులపైనా కేసులు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి శనివారం మీడియాకు వెల్లడించారు. చెన్నైకి చెందిన ఖాదర్ మొహిద్దీన్ (36), ఇబ్రహీం షా (32)లు చాలా కాలంగా డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారు. రసాయన మాదకద్రవ్యాల స్మగ్లిం గ్‌లో వీరు ఆరితేరారు. కొంత కాలంగా వీరిద్దరు ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌కు నకిలీ ఎపిడ్రిన్ మాదకద్రవ్యాన్ని స్మగ్లింగ్ చేస్తున్నారు. ఆయా దేశాలలోని డ్రగ్స్ స్మగ్లర్లతో చేతులు కలిపిన వీరు దర్జాగా నకిలీ ఎపిడ్రిన్‌ను స్మగ్లింగ్ చేస్తున్నారు. ఇందుకోసం వీరిద్దరు హైదరాబాద్‌లోని ఫెడ్ ఎక్స్, మౌలాలిలోని మధర్ ఇండియా కొరియర్ సర్వీస్, వరల్డ్ ఫస్ట్ డొమెస్టిక్ అండ్ ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీస్, కూకట్‌పల్లిలోని ఆవకాయ కం కొరియర్ సర్వీస్, బోడుప్పల్‌లోని అథెంటిక్ షిప్ 24/7 కొరియర్ సర్వీస్, గచ్చిబౌలిలోని ఎక్స్‌ప్రెస్ కొరియర్ సర్వీస్, చెంగిచర్లలోని ఎంఎన్ఆర్ కొరియర్ సర్వీస్ అనే సంస్థలను వాడుకున్నారు. ఖాదర్ మొహిద్దీన్, ఇబ్రహీం షాల అక్రమాల విషయం తెలిసికూడా కొరియర్ సంస్థలు వారికి సహకరించాయి. ఖాదర్ మొహిద్దీన్, ఇబ్రహీం షాలు తయారు చేసే నకిలీ ఎపిడ్రిన్ మాదకద్రవ్యాన్ని కొరియర్ సంస్థలు తప్పుడు కెవైసి నంబర్లు, నకిలీ ఫోన్ నంబర్లను వాడుతూ గృహోపకరణ, గృహావసరాల వస్తువులు ముఖ్యంగా గాజులు, చీరలను వుంచే ఫ్రేంలు, చీరలు, ఫోటో ఫ్రేంలలో వుంచి ఎవరికి అనుమానం రాకుండా ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌కు స్మగ్లింగ్ చేసేవి. ఇదే సమయంలో తప్పుడు ఆధార్ కార్డులతో కొనుగోలు చేసిన సిం కార్డులను వాడుతూ ఎవరికి అనుమానం రాకుండా జాగ్రత్త పడేవి. ఇందుకుగానూ వీటి నిర్వాహకులు ఖాదర్ మొహిద్దీన్, ఇబ్రహీం షాల నుంచి దండిగా కమీషన్లను అందుకునేవారు. కాగా ఖాదర్ మొహిద్దీన్, ఇబ్రహీం షాల గోల్‌మాల్ వ్యవహారాలపై సమాచారం అందుకున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి, బేగంపేట్ పోలీసులు శుక్రవారం సాయంత్రం బేగంపేట్‌లోని ఓ స్థావరంపై దాడిచేశారు. ఈ సందర్భంగా ఖాదర్ మొహిద్దీన్, ఇబ్రహీం షాలు పట్టుబడగా వారి వద్ద 3.1 కోట్ల రూపా యల విలువచేసే నకిలీ ఎపిడ్రిన్ మాదకద్రవ్యంతో పాటు 23 సిం కార్డులు, 12 నకిలీ ఆధార్ కార్డులను, ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. నిందితులను అరెస్టు చేసి తదుపరి విచారణ నిమిత్తం బేగంపేట్ పోలీసులకు అప్ప గించారు. కాగా ఈ కేసులో కొరియర్ సంస్థల నిర్వాహకులు, ఉద్యోగులు ముజిబ్, రవి కుమార్, వివేకానంద రెడ్డి, శ్రీనివాసరావు, వరప్రసాద్, మహేష్, నరేందర్ రెడ్డిలపై కేసులు నమోదు చేశారు. వీరిని అరెస్టు చేయనున్నారు. ఇదే కేసులో ఇద్దరు డ్రగ్స్ సరఫరాదారులు పరా రీలో వున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో ఒకేసారి ఏడు కొరియర్ సంస్థల పాత్ర వెలుగు చూడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి జప్తు చేసిన నకిలీ ఎపిడ్రిన్ మాదకద్రవ్యాన్ని మీడియాకు చూపుతున్న ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి.

## దేశ భవిష్యత్ కమ్యూనిస్టులతోనే సాధ్యం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**సూర్యాపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభ సందర్భంగా డిసెంబర్ 29న జరిగే భారీ బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు, ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభ ద్రం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న గుజరాత్‌లో వ్యవసాయ కార్మికులకు కేవలం రూ. 236 రోజు వారీ కూలీ ఇస్తున్నారని, సిపిఎం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో రోజు కూలీ రూ. 830 ఇస్తున్నారని, ఇది వామపక్ష ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కేరళ రాష్ట్రంలో వరి పంటకు మద్దతు ధర ఎకరాకు రూ. 24 వేలు ఇస్తున్నారని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు రైతాంగానికి ఈ స్థాయిలో మద్దతు ధర ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దేశం అభివృద్ధి కావాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. కేరళలో అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వం పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందిస్తుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ ప్రలోభాలకు గురి చేస్తూ ఇతర పార్టీలలను తమ పార్టీలోకి కలుపుకుంటుందన్నారు. బిజెపి విధానాలను ఎండగట్టిన ఆయా ప్రభుత్వాలపై ఈడీ దాడులకు ఉసిగొల్పుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కెసిఆర్ ఘాటుగా పోరాటాలు చేస్తున్నారని, అందువలనే టిఆర్ఎస్‌తో కలిసి మునుగోడు ఉపఎన్నికల్లో పనిచేశామన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పాట్లను సిపిఎం స్వాగతిస్తుందన్నారు. బిఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామన్నారు. విస్తృత స్థాయి సమావేశానికి ముందు పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు రాచమల్ల రామస్వామి జెండాను ఆవిష్కరించారు. నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎంరాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లులక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జురెడ్డి, కోలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, రవినాయక్, మట్టిపల్లి సైదులు, కోట గోపి, గోవింద్,పారేపల్లి శేఖర్‌రావు, దండ వెంకటరెడ్డి, మేద రమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, దేవరం వెంకటరెడ్డి, బుర్రా శ్రీనివాస్‌పాల్గొన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

# బల్దియా కౌన్సిల్ సమావేశం రచ్చరచ్చ

## పోడియం ముట్టడించిన బిజెపి సభ్యులు...టేబుల్లు ఎక్కి నిరసన

## సభ్యుల గొడవల భారీ బడ్జెట్ ఆమోదం... సమావేశం వాయిదా

## 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.6,224కోట్ల బడ్జెట్ ఆమోదం



**హైదరాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం రసాబసాగా మారింది. సభ్యుల ఆందోళనలు, నిరసనలు మద్య బడ్జెట్‌పై ఎలాంటి చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించి అనంతరం సమావేశాన్ని మేయర్ గద్వాల విజయలక్ష్మి ముగించారు. బడ్జెట్ సమావేశం అయిపోయిందని, బడ్జెట్ ఆమోదం అయిపోయిందని, స్టాండింగ్ కమిటీ సైతం ఆమోదం పొందిందని తెలిపారు. శనివారం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే బిజెపి సభ్యులు నగరంలో ఉన్న సమస్యలపై చర్చించాలని పట్టుబట్టారు. మేయర్ ఎంత చెప్పినప్పటికి బిజెపి సభ్యులు పట్టించుకోలేదు. బిజెపి కార్పోరేటర్లు పోడియంను ముట్టడించి భారీ స్థాయిలో నినాదాలు చేశారు. గంటకుపైగా మేయర్ పోడియం వద్దే ఆందోళన చేపట్టారు. ఆందోళన విరమించాలని, సమస్యలపై చర్చించాలని మేయర్ కోరినప్పటికీ సభ్యులు పట్టించుకోలేదు. మేయర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు కాంట్రాక్టర్లు కాళ్లు మొక్కినా పనులు కావడం లేదన్నారు. ఆందోళన విరమించకపోతే సస్పెండ్ చేస్తానని హెచ్చరించినప్పటికీ సభ్యులు పట్టించుకోకపోవడంతో బిజెపి కార్పోరేటర్‌లను సస్పెండ్ చేసింది. పలువురు సభ్యులు టేబుళ్లు ఎక్కి నిరసన తెలిపారు. దీంతో టేబులు దిగాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు పట్టించుకోకపోవడంతో మార్షల్ సహాయంతో సభ్యులను బయటకు పంపించారు.

**రూ.6224కోట్ల బడ్జెట్‌కు ఆమోదం:** మూడవ బడ్జెట్, 5వసాధారణ సమావేశంలో ఎజెండా ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.6224 కోట్ల బడ్జెట్‌ను మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆమోదం తెలిపారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరంలో ఆమోదించిన రూ.6150కోట్ల రూపాయల బడ్జెట్‌ను రూ.6475 కోట్లకు సవరిస్తూ సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి, పౌరుల సమస్యలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ మార్గదర్శకత్వంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో సరికొత్త హంగులతో ముందుకు వెళ్లేందుకు సొంత నిధులను సమకూర్చుకుంటున్నామన్నారు. మూల ధన వ్యయంతో రోడ్ల అభివృద్ధి, స్కైవేలు, అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు, ప్రధాన రహదారుల నిర్వహణ కోసం సిఆర్ఎంపి, ఎస్ఆర్‌డిపి ఇతర రోడ్ల అభివృద్ధికి ఈ సంవత్సరం రూ.1530కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సిఎం ఆలోచన మేరకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడమే లక్ష్యంగా జిహెచ్ఎంసి తన ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. గతంలో వచ్చినవరదల దృష్ట్యా నాలాల అభివృద్ధిపై దృష్టి సారించి నాలాల అభివృద్ధి పథకం కింద ఎస్ఎన్‌డిపికోసం రూ.280 కోట్లు, ఇతర నాలాల నిర్వహణ కోసం రూ.200కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

**జిహెచ్ఎంసి కార్యాలయం ముందు కార్పోరేటర్ల ధర్నా**

**మొత్తం బడ్జెట్ రూ.6224కోట్లు**

**రెవెన్యూ ఆదాయం రూ.3967 కోట్లు**

**రెవెన్యూ ఖర్చు రూ.2667 కోట్లు**

**రెవెన్యూ మిగులు రూ.1300కోట్లు**

**క్యాపిటల్ రిసిప్ట్‌లు రూ.3557కోట్లు**

**క్యాపిటల్ ఖర్చులు రూ.3557కోట్లు**

బడ్జెట్‌పై చర్చ జరగకుండానే జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయడంపై బిజపి కార్పోరేటర్లు మండిపడ్డారు. బల్దియా కార్యాలయం ముందు ధర్నాకుదిగారు. ప్రభుత్వం, మేయర్ తీరుగా నిరసనగా సేవ్ డెమోక్రసీ ఫ్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి చాంబర్ ముందు కాంగ్రెస్ కార్పోరేటర్‌లు ఆందోళన చేపట్టారు. కాగా వీరిని పోలీసులు అరెస్టు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడిమల్కాపూర్
టెండరు నోటీసు
లేఖ నెం. AMC/GMP/2020-21 తేది: 24.12.2022
వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడిమల్కాపూర్ నందు ఆరు నెలల కాల వ్యవధికి గాను పూల మరియు రిటైల్ మార్కెట్ యార్డు నందు ఈ క్రింది పనుల కొరకు ఆసక్తి కల వారి నుండి సీల్డు కవర్ టెండర్లు కోరబడుచున్నవి. క్ర.సం.2.పనిపేరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ గుడిమల్కాపూర్ పూల మరియు మార్కెట్ యార్డు నందు ఒక సంవత్సర కాలానికి చెత్త చెదారము ఊడ్చుట, ప్రోగుచేయుట మరియు అట్టి చెత్తను రిటైల్ మార్కెట్ బయటకు తరలించుట. ధరావతు ధర: 3,00,000/-. టెండర్ షెడ్యూల్ ధర: 3,000/-. రిమార్కులు: ఇట్టి ధరావతు మరియు టెండర్ షెడ్యూల్‌ను Special Grade Secretary, Agricultural Market Committee, Gudimalkapur పేరు మీద Demand Draft తీయగలరు. టెండర్ షెడ్యూల్ జారీ: తేది: 28.12.2022 నుండి 04.01.2023(ఉదయం 11.30 నుండి సాయంత్రం 5.00 గంటలలోపు). టెండర్ షెడ్యూల్ సమర్పించుట: తేది: 05.01.2022 మధ్యాహ్నం 03.00 గం.ల నుండి 03.30 వరకు. టెండరు షెడ్యూల్ తెరచు తేది: 05.01.2022 మ.03.35 గం.లకు. ఈ క్రింద తెలిపిన అర్హతలు కలిగిన సంస్థలు లేదా వ్యక్తులు టెండర్ షెడ్యూల్ ధర మరియు ధరావతు Demand Draft సమర్పించిన తరువాతనే టెండర్ షెడ్యూల్ ఇవ్వబడును. 1) ఏదేని ప్రభుత్వ రంగ సంస్థల యందు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ యందు " చెత్త చెదారము ఊడ్చుట, ప్రోగుచేయుట మరియు అట్టి చెత్తను మార్కెట్ బయటకు తరలించుట" మొదలగునవి కనీసం 2 సంవత్సరంలు నిర్వహించిన అనుభవం కలిగి యుండాలి మరియు అట్టి పని సంవత్సరమునకు రూ.10,00,000/- తక్కువ విలువ కాకుండా చేసి ఉండవలయును. అట్టి అనుభవ ధృవీకరణపత్రం జతపరచవలెను. 2) గార్బేజ్ క్లీనింగ్ లేబర్ లైసెన్సు GST రిజిస్ట్రేషన్ తప్పనిసరి, అట్టి పత్రములను జతపరచవలెను. 3) చెత్త తరలింపునకు రెండు స్వంత/లీజుకు తీసుకొనిన వాహనములు (టిప్పర్లు) మరియు బుల్ గార్బేజ్ లిఫ్టింగ్ 200 సి.సి.టి.కి తక్కువ కాని స్వంత/లీజుకు తీసుకొనిన వాహనము ఉండవలెను. అట్టి స్వంత వాహనముల వివరములు/లీజు వాహన వివరముల అగ్రిమెంట్ జతపరుచవలెను. 4) చెత్త చెదారము ఊడ్చుట, ప్రోగుచేయుట మరియు అట్టి చెత్తను మార్కెట్ బయటకు తరలించుటకుగాను స్వంత/లీజుకు తీసుకొనిన డంపింగ్ యార్డు ఉండవలెను. అట్టి వాటి వివరములు జతపరచవలెను/డంపింగ్‌యార్డు లేని ఎడల ప్రభుత్వ డంపింగ్ యార్డు నందు దింపుటకు వారిచే అనుమతి పొందిన పత్రములు జతపరచవలెను. 5) కనీసము (15-20) మంది లేబర్లను నియమించవలెను. అట్టి లేబర్ యొక్క వివరములు జతపరచవలెను. 6) కాలుష్య నియంత్రణ బోర్డు వారి యొక్క ధృవీకరించిన పత్రములు జతపరచవలెను. ఇట్టి టెండర్ ప్రక్రియ వాయిదా లేదా రద్దు పరుచుటకుగాను వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడిమల్కాపూర్ కార్యాలయమునకు పూర్తి అధికారము కలదు.
సం/-ప్రత్యేకశ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడిమల్కాపూర్.
సం/- పర్సన్-ఇన్-ఛార్జి వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడిమల్కాపూర్
DIPR.No.10527-PP/CL/Advt/1/2022-23 తేది: 24.12.2022

# పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థులు

నాగమణీంద్ర పల్లాపు

తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు వార్షిక పరీక్షల కోసం ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతున్నారు. మార్చి 15 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నెలలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వార్షిక పరీక్షల కంటే ముందుగా వారికి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. వాటిని జనవరిలోనే నిర్వహించనున్నారు. టెన్త్, ఇంటర్ విద్యార్థుల వార్షిక పరీక్షలు ముగిసిన అనంతరం ఉన్నత విద్యలో చేరడం కోసం నిర్వహించే కామన్ పరీక్షలు జరగనున్నాయి. ఇలా జనవరి నుంచి మే నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఉన్న విద్యార్థులు పరీక్షల బిజీలో ఉండనున్నారు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన 2022-23 విద్యా సంవత్సరపు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రీ ఫైనల్ పరీక్షలను ఫిబ్రవరి 28లోపు పూర్తి చేయాలని సూచించారు. వారికి మార్చిలో వార్షిక పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ ఏడాది టెన్త్ పరీక్షలు ఏప్రిల్ నెలలో నిర్వహించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2022-23 విద్యా సంవత్సరపు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 6 నుంచి 13 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించాలని ప్రకటించారు. నాలుగు రోజుల క్రితమే వార్షిక పరీక్షలను మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించాలని.. అలాగే ఫిబ్రవరి 15 నుంచి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు నిర్వహించే వార్షిక పరీక్షలు కాకుండా 1వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించాల్సిన వార్షిక పరీక్షలను ఏప్రిల్ 10 నుంచి 17 వరకు నిర్వహించాలని అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు ముగిసిన తరువాత డిగ్రీ, యూనివర్సిటీ విద్యార్థులకు ఏప్రిల్, మే నెలల్లో వార్షిక పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంది. 1వ తరగతి నుంచి 10 వరకు ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిసిన తరువాత మే నెలలో ఉన్నత విద్యలోని వివిధ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎంసెట్, ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, ఈ సెట్, కామన్ పీజీ ఎంట్రన్స్ తదితర ఎంట్రన్స్ పరీక్షలను మే, జూన్ నెలల్లో నిర్వహించనున్నారు. విద్యార్థులు వార్షిక పరీక్షకు హాజరవుతారు. అలాగే ఇంటర్మీడియెట్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో కలిపి సుమారు 9.50 లక్షల మంది హాజరవుతారు. అలాగే డిగ్రీ పరీక్షలకు సుమారు 4.50 లక్షల మంది హాజరువుతారు. యూనివర్సిటీల్లో పీజీ పరీక్షలకు సుమారు 80 వేల మంది హాజరవుతారు. వీరు కాకుండా ఇంజనీరింగ్ విద్యార్థులు 4 సంవత్సరాల వారు సుమారు 2.50 లక్షల నుంచి 3 లక్షల వరకు



ఉంటారు. వీరితోపాటు ఎంబీబీఎస్ వారు 4 సంవత్సరాల వారు కలిపి సుమారు50వేల నుంచి70వేల వరకు ఉంటారు. ఇలా మొత్తంగా రాష్ట్రంలో 1వ తరగతి నుంచి ఇంజనీరింగ్, మెడిసిన్ వరకు కలిపితే సుమారు కోటి మందివరకు విద్యార్థులు పరీక్షల కోసం సన్నద్ధమవుతున్నారు. వార్షిక పరీక్షలు రాసే వారిలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వారికి డిటెన్షన్ విధానం అమలులో లేదు కాబట్టి వారందరూ వార్షిక పరీక్షలను రాసి పై తరగతులకు ప్రమోట్ అవుతారు. ఇక టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో పాసైతేనే తదుపరి కోర్సుకు వెళతారు. ఈ ఏడాది నుంచి తెలంగాణలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 11 పేపర్లు కాకుండా 6 పేపర్లకే పరీక్షలను నిర్వహించనున్నారు. 11 పరీక్షలను నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని కాబట్టి పరీక్షలను 11 పేపర్ల నుంచి 6 పేపర్లకు కుదించాలని పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా అందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఈ ఏడాది నుంచి 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించనున్నారు. 2020, 2021లో రెండేళ్లుగా కరోనా నేపథ్యంలో వార్షిక పరీక్షలను నిర్వహించలేదు. 2022లో జూన్‌లో పరీక్షలను నిర్వహించారు. అయితే కరోనా నేపథ్యంలో 70 శాతం సిలబస్‌నే బోధించిన నేపథ్యంలో పరీక్షలను కూడా 70 శాతం సిలబస్‌కే నిర్వహించారు. కానీ ఈ ఏడాది విద్యా సంవత్సరం సాధారణంగానే ప్రారంభమైన నేపథ్యంలో ఈ ఏడాది 100 శాతం సిలబస్‌ను బోధించారు. అలాగే పరీక్షలను కూడా 100 శాతం సిలబస్‌కే నిర్వహించనున్నారు.

ఇంటర్మీడియట్‌లో కూడా గత ఏడాది 2022లో నిర్వహించిన వార్షిక పరీక్షల్లో 70 శాతం సిలబస్‌కే నిర్వహించారు. ఈ ఏడాది 100 శాతం సిలబస్‌ను బోధించిన నేపథ్యంలో 100 శాతం సిలబస్‌కే పరీక్షలను నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏడాది వార్షిక పరీక్షలను మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించాలని ఇప్పటికే పరీక్షల షెడ్యూల్‌ను సైతం జారీ చేసింది. ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించే కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్(సీవోఈ)గా ప్రస్తుతం ఎవరు బాధ్యతల్లో లేరు. ఇంటర్ బోర్డు సీవోఈగా ఉన్న అబ్దుల్ ఖాలిక్ నవంబర్ 12న అనారోగ్యంతో మరణించారు. ఆ తరువాత ఇప్పటివరకు ఎవరిని సీవోఈగా ప్రభుత్వం నియమించలేదు. రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరవుతారు. ఇప్పటికే పరీక్ష ఫీజు చెల్లింపుకు అపరాధ రుసుం లేకుండా గడువు ముగిసింది. 24 నుంచి 28 వరకు రూ. 2000 అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం ఉంది. ఈ నెల 28తో పరీక్ష ఫీజు గడువు సైతం ముగియనుంది. గతంలో పరీక్షల నిర్వహణలో కొన్ని పొర పాట్లు దొర్లిన నేపథ్యంలో గత రెండేళ్లుగా పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన కొరకు ఇంటర్ బోర్డులో సీవోఈతోపాటు అదనంగా ఓఎస్‌డీని సైతం నియమించారు. కానీ ఇప్పుడు ఓఎస్‌డీ లేదు.. సీవోఈ కూడా లేదు. ●

ఇంటర్మీడియట్‌లో కూడా గత ఏడాది 2022లో నిర్వహించిన వార్షిక పరీక్షల్లో 70 శాతం సిలబస్‌కే నిర్వహించారు. ఈ ఏడాది 100 శాతం సిలబస్‌ను బోధించిన నేపథ్యంలో 100 శాతం సిలబస్‌కే పరీక్షలను నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏడాది వార్షిక పరీక్షలను మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించాలని ఇప్పటికే పరీక్షల షెడ్యూల్‌ను సైతం జారీ చేసింది. ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించే కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్(సీవోఈ)గా ప్రస్తుతం ఎవరు బాధ్యతల్లో లేరు. ఇంటర్ బోర్డు సీవోఈగా ఉన్న అబ్దుల్ ఖాలిక్ నవంబర్ 12న అనారోగ్యంతో మరణించారు. ఆ తరువాత ఇప్పటివరకు ఎవరిని సీవోఈగా ప్రభుత్వం



నియమించలేదు. రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరవుతారు. ఇప్పటికే పరీక్ష ఫీజు చెల్లింపుకు అపరాధ రుసుం లేకుండా గడువు ముగిసింది. 24 నుంచి 28 వరకు రూ. 2000 అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం ఉంది. ఈ నెల 28తో పరీక్ష ఫీజు గడువు సైతం ముగియనుంది. గతంలో పరీక్షల నిర్వహణలో కొన్ని పొర పాట్లు దొర్లిన నేపథ్యంలో గత రెండేళ్లుగా పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన కొరకు ఇంటర్ బోర్డులో సీవోఈతోపాటు అదనంగా ఓఎస్‌డీని సైతం నియమించారు. కానీ ఇప్పుడు ఓఎస్‌డీ లేదు.. సీవోఈ కూడా లేదు.

# నానాటికి తీసికట్టు!

గుజరాత్

ఎ.వి.వి ప్రసాద్

కలుగులోంచి కుడితిలో పడినట్లు.. అంటారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పరిస్థితి అంతకంటె భిన్నమేమీకాదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం పొందడం మొదటి దెబ్బ అయితే, ఇప్పుడు పార్టీ రాష్ట్రశాఖ సంక్షోభంలో చిక్కుకోవడం మరింత పెద్ద దెబ్బగా చెప్పవచ్చు. కాంగ్రెస్ పరిస్థితి అనేక రాష్ట్రా లలో సంక్షోభంలో చిక్కినమాట వాస్త వమే అయినా, హిమాచల్‌ప్రదేశ్‌లో మాత్రం బొటా బొటి మెజారిటీతో అధికారంలోకి రావడం ఆ పార్టీకి నిజంగానే కొత్త ఊపిరిఇచ్చింది. అయితే అదే సమ యంలో ఎన్నికలుజరిగిన గుజరాత్‌లో కాంగ్రెస్ ఘోర పరాజయం పొందడమేగాక, ఇంతకుముందు ఉన్న ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయింది. అంతేగాక, రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడుగా ఉన్న జగదీష్ ఠాకుర్ ఇప్పుడు బలవంతంగా రాజీనామా చేయవల సిన పరిస్థితి కూడా ఏర్పడింది. సాధారణంగా పార్టీ పరా జయం పాలైతే, ఆ శాఖల అధ్యక్షులు రాజీ నామా చేయడం పరిపాటి. ఫలితాలు వచ్చి మూడు వారాల వుతున్నా, కాంగ్రెస్ చీఫ్‌గా ఉన్న జగదీశ్ రాజీనామా చేయకపోవడంతో పార్టీ నేతల నుండి ఇప్పుడు ఒత్తిడి బాగా పెరిగింది. పార్టీ పటిష్టత కోసం తాము పనిచేయాలంటే జగదీశ్ వెంటనే రాజీనామా చేయా లంటూ 15 మందిపైగా మాజీ ఎమ్మెల్యేలు తాజాగా డిమాండ్ చేయడంతో ఆయనకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. జగదీశ్ నాయకత్వం లో తాము పనిచేయలేమనీ, ఫిబ్రవరిలో పార్టీ చేపట్టనున్న పాదయాత్ర ఆయన నాయకత్వంలో జరగరాదనీ ఆ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వారందరు పార్టీ జాతీయ అధ్యక్షుడైన మల్లికార్జున్ ఖర్గేకు కూడా తమ వాదనలను వినిపించారు. వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులందరు సమావేశమై జగదీశ్ రాజీనామాను డిమాండ్ చేయడంతో వైదొల గడం మినహా ఆయనకు మరోదారి లేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇంతటి భారీ నష్టాన్ని చవిచూడడం గత మూడు దశాబ్దాలలో ఇదే మొదటిసారి. అధికారంలోకి రాకపోయినా కనీసం ప్రతిపక్ష హోదా అయినా దక్కించుకుంటూ వస్తోంది. కానీ తాజా ఎన్నికల్లో అది కూడా దక్కక పోవడంతో పార్టీ పరిస్థితి నిజంగానే కుడితిలో పడి నట్లయింది. ప్రతిపక్ష హోదా లభించాలంటే కనీసం 19 సీట్లు రావలసి ఉంది. కానీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌సంఖ్య 17కు పడిపోయింది. 'ఆప్' బలం ఇతోధికంగా పెరగడం కూడాఇందుకు మరో కారణం. అధికార బిజెపి ఓట్ల శాతం పెరగడం, ఆమ్ ఆద్మీపార్టీ కూడా విపక్షం ఓట్లను ఎక్కువగా చీల్చడంతో ఎక్కువ నష్టంకాంగ్రెస్‌కే ఏర్పడింది. గుజరాత్‌లో వరుసగా ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ 2017 ఎన్ని కల్లో కొంత తేరుకో గలిగింది. కానీ వైఫల్యాలు వెంటాడుతూనే ఉన్నాయి. మూడు దశాబ్దాలుగా గుజరాత్‌లో ఏకచ్ఛత్రాధిపత్యం సాగిస్తున్న బిజెపి తాజా ఎన్ని కలతో వరుసగా ఏడోసారి అధికార పీఠాన్ని కైవసం చేసుకొంది. 2017లో 99 స్థానాల్లో విజయం సాధించిన బిజెపి ఈసారిఏకంగా 156 సీట్లలో విజయఢంకా మోగించింది. అంటే ఆ పెరిగిన సీట్లన్నీ కాంగ్రెస్ నుంచి 'స్వాధీనం' చేసుకొన్నవే. రాష్ట్రంలో 91 సిట్టింగ్ స్థానాలను నిలబెట్టుకొన్న బిజెపి కొత్తగా 65 నియోజక వర్గాలను కాంగ్రెస్ నుంచి చేజిక్కించుకొంది. మొత్తం 67 సిట్టింగ్ స్థానాల్లో ఓడిపోయిన కాంగ్రెస్ 10 సీట్లను మాత్రమే నిలబెట్టుకో గలిగింది. మరోపక్క దాదాపు 13శాతం ఓట్లు సాధించిన ఆప్ కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌పై గట్టి దెబ్బకొట్టింది. ఆప్ ప్రభావం వల్ల కాంగ్రెస్ 2017తో పోల్చితే 14 శాతం ఓట్లు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇలా ఈ ఎన్ని కల్లో కాంగ్రెస్‌కు తగిలిన దెబ్బ సాధారణమైనదేమీ కాదు. మొత్తం 182 స్థానాల్లోను పోటీ చేసిన బిజెపి 86 శాతం అంటే 156 సీట్లను సాధించింది. కానీ కాంగ్రెస్ 9.5 శాతం సీట్లను మించలేకపోయింది. 2017 ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపికి చాలా గట్టి పోటీ ఇచ్చింది కానీ కొద్దిలో అధికారానికి దూరమైంది. అహ్మద్‌పటేల్ పార్టీకి సారథ్యం వహించడం, గుజరాత్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా అశోక్ గెహ్లోట్ చురుగ్గా వ్యూహాలు రచించడంతో 77స్థానాలు గెలుచుకోగలిగింది. కానీ పటేల్ తర్వాత దివంగతులు కావడం, పార్టీలో వర్గపోరు పెరిగిపోవడం, ఆప్ వంటి పార్టీలు బలపడుతూండడంతో కాంగ్రెస్ తీవ్ర మైన నష్టాలను చవిచూసింది. గుజరాత్ ఎన్నికలపై రాహుల్ గాంధీ అంతగా దృష్టిని కేంద్రీకరించకపో వడం కూడా పార్టీ ఘోర పరాజయానికి ప్రధాన కారణం అనవచ్చు. గత ఎన్నికల్లో గుజరాత్ పైనే దృష్టి పెట్టిన రాహుల్ ఈసారి భారత్ జోడోయాత్ర సాగిస్తున్న కారణంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొనలేకపోయారు. ఒకటి, రెండు సభల్లో లాంఛనంగా పాల్గొనడానికి వచ్చినా అవి తగినంత ప్రభావం చూపలేకపోయాయి. బిజెపిని ఎదుర్కొనడానికి బరిలోకి దిగినట్లుగా కనిపిస్తున్న 'ఆప్'వల్ల ఎక్కువ నష్టం కాంగ్రెస్‌కే జరుగుతున్నట్లు ఫలితాలను విశ్లేషిస్తే స్పష్టమవుతుంది. రాహుల్ ప్రచారంలో పాల్గొన్న సూరత్, రాజ్‌కోట్‌లోని గతంలో గెలిచిన ఏడు సీట్లను కూడా కాంగ్రెస్ ఈసారి గెలుచుకోలేకపోయింది. పాటీదార్ ఉద్యమనేత హార్దిక్‌పటేల్ మద్దతును కాంగ్రెస్ కోల్పోవడం కూడా ఆపార్టీ నష్టాలకు మరికొంత హేతువయింది. ఇలా సంక్షోభంలో చిక్కుకొన్న గుజరాత్ కాంగ్రెస్ ఇప్పుడు నాయకత్వ సంక్షోభంలో కూడా చిక్కుకొంది. ఈ కష్టాల నుంచి కాంగ్రెస్‌ను రాహుల్ గట్టెక్కిస్తారో, ఖర్గే గట్టెక్కిస్తారో వేచి చూడాలి. గుజరాత్ కాంగ్రెస్‌కు ప్రస్తుతం గట్టి నాయకత్వం ఏర్పడకపోతే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మరిన్ని నష్టాలను చవిచూడ వలసి వస్తుందనడంలో సందేహంలేదు. ●




జగదీశ్ ఠాకుర్

# అవిశ్రాంత యోధుడు 'జెలెన్‌స్కీ'

ఉక్రెయిన్

గన్ని మోహన్

ప్రపంచదేశాల్లో ఇపుడు పతాకస్థాయిలో నడుస్తున్న ఆందోళనకరమైన అంశం ఉక్రెయిన్‌పై రష్యా దాడి. ఇందుకోసం ప్రతి అణువును ఉక్రెయిన్ వినియోగిస్తోంది. అందుబాటులో ఉన్న అన్ని వనరులను మోహరించి రష్యా దాడిని దండయాత్రను, అరాచకాన్ని ఆదుకుంటున్నది. అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ ఇపుడు యుద్ధంలో విరామమెరుగని యోధుడుగా నిలిచాడు. ప్రపంచదేశాల అండను కోరుతూనే మరోపక్క నగరాలకు నగరాలను రష్యా సేనలు విధ్వంసం చేస్తున్నా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నాడు. ప్రపంచదేశాలను సైనిక, ఆర్థికసాయం కోసం చేస్తున్న విజ్ఞప్తులకు తక్షణమే స్పందిస్తున్నాయి. అది ఆ దేశాలకు రష్యాపై ఎదురుదాడికి అందివచ్చిన అవకాశమే కాకుండా ఉక్రెయిన్ స్వయంప్రతిపత్తికోసం చేస్తున్న పోరాటానికి నైతిక మద్దతునివ్వడం కూడా. అందువల్లనే ఇపుడు ప్రపంచంలోని ఏ రెండుమూడు దేశాలు మినహా ఇతర అన్ని దేశాలు ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. కొన్ని దేశాలయితే సైనికసాయం కూడా పంపించేందుకు ముందుకువచ్చాయి. మరికొన్ని అత్యధికంగా ఆయుధసాయం చేస్తున్నాయి. అందువల్లనే రష్యా సేనలు ఆక్రమించుకున్న ప్రాంతాలను సైతం ఇపుడు ఉక్రెయిన్ తన పట్టులోకి తీసుకురాగలిగింది. అన్నింటిలోనూ అగ్రరాజ్యానికి ధీటుగా ఎదుర్కొంటున్న చిన్న దేశం సంపత్తిని రష్యా అధ్యక్షుడు ఇపుడు పుతిన్ జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రత్యేకించి అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ దేశాల సహకారంపైనే మండిపడుతున్నారు. నాటో కూటమి లో ఉక్రెయిన్ చేరడాన్ని ఎప్పటికీ అంగీకరించబోమని తెగేసి చెపుతున్నారు. ఇప్పటికే స్వాధీనంచేసుకున్న ఉక్రెయిన్ నగరాలతోపాటు ఇక పూర్తిగా యుద్ధం విరమించాలంటే ఉక్రెయిన్ తమ పరం కావడం ఒక్కటేనన్న భావనను వ్యక్తం చేసారు. అదేజరిగితే ఇపుడు ఉక్రెయిన్ మొత్తం భూస్థాపితం అవుతుం దనడంలో సందేహంలేదు. తమ దేశాన్ని భూస్థాపితం చేయాలన్న కాంక్షతోనే తమపై దాడులు చేస్తున్నారన్న ఉక్రెయిన్ అధ్యక్షుడి వ్యాఖ్యలకు అనుగుణంగానే పుతిన్ రాను రాను ఆధునిక నియంతగా మారిపోతున్నారు. ఇక అణుయుద్ధం తప్పదన్న వ్యాఖ్యలు కూడా చేసారు. అగ్రరాజ్యంతో చర్చించేందుకు అమెరికా చేరుకున్న జెలెన్‌స్కీ ప్రతినిధుల సభలో చేసిన ప్రసంగానికి అపూర్వరీతిన స్పందన లభించింది. హారతులు పట్టారు. రిపబ్లికన్లలో అత్యధికశాతం ఇపుడు ఉక్రెయిన్‌కు సాయాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రతినిధుల సభలో జెలెన్‌స్కీచేసిన ప్రసంగానికి ఫిదా అయిపోయారు. అందువల్లనే ఉక్రెయిన్ అధ్యక్షుడిని విరామమెరుగని పోరాట యోధుడుగా అభివర్ణించారు. నేటికి పదినెలలుగా ఉక్రెయిన్‌పై సాగిస్తున్న యుద్ధం ఇక నిలిపివేయాలన్న అంతర్జాతీయ డిమాండ్‌పై పుతిన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సైతం ఇపుడు ఆలోచింపచేస్తున్నాయి. యుద్ధాన్ని ముగించడమే మా లక్ష్యం అని మేం కూడా దీనికోసం ప్రయత్నిస్తున్నామని, ప్రయత్నిస్తూనే ఉంటామని, ఎంత త్వరగా అయితే అంతమంచిదని చేసిన వ్యాఖ్యలు పలు ఆలోచనలకు తావిస్తున్నాయి. రష్యా ఇక అణుయుద్ధానికి తెగబడుతున్నదా అన్నది ఒకటి అయితే అణుశక్తి కంటే మరింత శక్తివంతమైన క్షిపణిని సిద్ధంచేసి మొత్తం ఉక్రెయిన్‌ను ధ్వంసం చేసేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేసారా అన్నది ప్రపంచ దేశాలు సందేహిస్తున్నాయి. ఏది ఎలా ఉన్నా అంత సత్వరమే ఉక్రెయిన్‌పై పట్టును వదులుకునేందుకు పుతిన్ సంసిద్ధంగా లేరన్నది నిజం. ఇకపోతే ఈ యుద్ధాన్ని తన తుదిశ్వాసవరకూ కొనసాగించే పట్టుదలతో ఉన్న జెలెన్‌స్కీ ఉక్రెయిన్ స్వయంప్రతిపత్తిని ఎట్టి పరిస్థితుల్లోను వదులుకోదన్న సంకేతాలను ఇచ్చారు. తాను ప్రసంగించిన అన్ని వేదికలపైనా, అలాగే అగ్రరాజ్యం సభల్లో కూడా ఇదే భావన వ్యక్తం చేసారు. జెలెన్‌స్కీ అమెరికా పర్యటనకు ముందే అగ్రరాజ్యం 1.8 బిలియన్ డాలర్ల సైనిక ఉత్పత్తులను అందించేందుకు అంగీకరించింది. అత్యంత శక్తివంతమైన పేట్రియాట్ క్షిపణులను కూడా సరఫరా చేసేందుకు నిర్ణయించింది. ఉక్రెయిన్‌కు పూర్తిస్థాయిలో భరోసా ఇచ్చింది. అదేవిధంగా ఫ్రాన్స్, బ్రిటన్ మరికొన్ని అగ్రరాజ్యాల నుంచి సహకారం అందుకుంటున్న జెలెన్‌స్కీ ఇపుడు ప్రపంచ దేశాల్లో విరామం ఎరుగని యుద్ధవీరుడిగానే పరిగణింపబడుతున్నారు. మరోపక్క ప్రతినిధుల సభలో చేసిన ప్రసంగంలో రష్యాతో జరుగుతున్న యుద్ధంలో రాజీపడబోమని, మా దేశం ఎప్పటికీ ఎవ్వరికీ లొంగదని, పర్యవసానాలు మాదేశ విధిరాత కంటే తీవ్రమైనవని ప్రపంచ వ్యాప్తంగా ఇపుడు ప్రజాస్వామ్య వ్యవస్థలకు పరీక్ష పెడుతున్నాయని చేసిన వ్యాఖ్యలకు రిపబ్లికన్ ప్రతినిధులు, కాంగ్రెస ప్రతినిధులు మొత్తం ఫిదా అయ్యారు. ఆయన ప్రసంగం తర్వాత మొత్తం అందరూ లేచి నిలుచుని గౌరవసూచకంగా చప్పట్లతో తమ గౌరవాభిమానాలు చాటుకున్నారు. మాదేశ సార్వభౌమత్వం, స్వయం ప్రతిపత్తికోసం మేం చేస్తున్న పోరాటానికి అన్ని విధాలుగా అండగా నిలిచిన ప్రపంచదేశాలకు ఎంతో రుణపడి ఉన్నామని చెపుతూ రష్యా ఇప్పటికైనా తెలుసుకుని యుద్ధాన్ని విరమించాలని కోరారు. యుద్ధం మొదలైన తర్వాత మొట్టమొదటిసారిగా విదేశీపర్యటన చేసిన జెలెన్‌స్కీ ధైర్యం సాహసాలకు ఇపుడు ప్రపంచమే విస్తుపోతోంది. ఒకసైనికుడి తరహాలో మరతుపాకి చేతపట్టి కదనరంగంలోకి దిగిన అధ్యక్షుడు తమ సైనికదళాలకు ఇచ్చిన నైతిక మద్దతు కూడా ఇపుడు అంతర్జాతీయంగా వివిధ దేశాల పాలకులకు స్ఫూర్తినిచ్చేవిధంగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



జెలెన్‌స్కీ

# దార్శనికుడు-అటల్ బిహారీ వాజ్‌పేయి

డా॥ దేవులపల్లి పద్మజ

భారతదేశ ప్రధానులలో అత్యుత్తమ ప్రధానిగా పేరు గాంచిన అటల్ బిహారీ వాజ్‌పేయి శాంతస్వభావి, శాశ్వత పరిష్కార వ్యూహకర్త, సమసమాజ యోచన, దీర్ఘకాలిక ప్రయోజనాలపై దేశాన్ని ముందుకు నడిపించాలనే ప్రణాళికా నాయకుడు అటల్‌జీ. మూడు పర్యాయాలు ప్రధాన మంత్రిగా పని చేసిన భారతీయ నాయకుడు. కాంగ్రెసేతర పార్టీ నుండి పూర్తి పదవీకాలం ప్రధానిగా పనిచేశారు. 2014లో 'భారతరత్న' పురస్కారాన్ని అందుకున్న వాజ్‌పేయి 25 డిసెంబరు 1924న గ్వాలియర్‌లోని బటేశ్వర్, ఆగ్రా జిల్లా, ఉత్తర ప్రదేశ్‌లో ఓ మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజ్‌పేయి దంపతులకు, భారతదేశ అభివృద్ధికోసం ఆ భగవంతుడు ఇచ్చిన కానుకగా జన్మించారు. తండ్రి కృష్ణబిహారీ వాజ్‌పేయి ఉపాధ్యాయుడు. సమాజంతోపాటు సరస్వతి శిశు మందిర్‌లో విద్యాభ్యాసం చేశారు. విక్టోరియా కళాశాలలో హిందీ, ఆంగ్లం, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతుడుగా పట్టభద్రుడైనారు. కాన్పూరులోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాల నుండి రాజనీతి శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణతతో పట్టా పొందారు. విభజన అల్లర్ల కారణంగా న్యాయశాస్త్ర విద్య మధ్యలోనే ఆగిపోయింది. దీనదయాళ్ ఉపాధ్యాయ వార్తాపత్రికలలో పని చేయటం ప్రారంభించి, హిందీ మాసపత్రిక "రాష్ట్రధర్మ", హిందీ వారపత్రిక "పాంచజన్మ", "స్వదేశీ", "వీర్ అర్జున్" అనే దినపత్రికలకు పనిచేసారు. 1939లో స్వయంసేవక్ సంఘంలో వాలంటీరుగా చేరారు. గ్వాలియరులోని ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్యకుమార్ సభతో అటల్‌జీ క్రియాశీలకత ప్రారంభమైంది. కేవలం ఇరవై సంవత్సరాల వయసులోనే ప్రధాన కార్యదర్శిగా కార్యక్రమాలు చేపట్టారు. 1940 సంవత్సరం నుండి 1944 వరకు ఆర్.ఎస్.ఎస్.ఆఫీసర్స్ శిక్షణ క్యాంపుకు హాజరయ్యారు. 1999 నుండి 2004 వరకు పూర్తికాలం భారతీయ జనతా పార్టీ సహవ్యవస్థాపకులలో ఒకరుగా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, హిందూ జాతీయవాద స్వచ్ఛంద సంస్థ సభ్యుడు. 1947 పూర్తి కాలపు కార్యకర్త ప్రచారక్‌గా నియమింపబడ్డారు. జనసంఘ్‌లో దీనదయాళ్ ఉపాధ్యాయ అనుయాయులుగా, సహాయకులుగా వీరు నియమింపబడ్డారు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని వాజ్‌పేయి, వారి అన్న ప్రేమ్ 24 రోజుల పాటు అరెస్టు అయ్యారు. 1954లో శ్యాంప్రసాద్ ముఖర్జీ కాశ్మీరులో, కాశ్మీరేతర భారతీయ సందర్శకులను చిన్న చూపు చూస్తున్నారన్న విషయమై నిరసన ప్రకటిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేసినప్పుడు ఆయన వెంట వున్నారు. ముఖర్జీ ఆ నిరాహార దీక్ష సమయంలోనే కాశ్మీరు జైలులో మరణించారు. 1957లో వాజ్‌పేయి బల్రామ్‌పూర్ నియోజక వర్గం నుండి లోక్‌భకు తొలిసారి ఎన్నికయ్యారు. సభలో అటల్‌జీ వాగ్ధాటి చూసి అప్పటి ప్రధాని నెహ్రూ ఏదో ఒకరోజు వీరు దేశ ప్రధాని కాగలరని ఊహించారు. అదే వాస్తవం అయింది. భారతీయ జనతాపార్టీని జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నుండి వచ్చిన సహచరులను, దీర్ఘకాల స్నేహితులైన అద్వానీ, బైరాన్ సింగ్ షెకావత్‌లను కలుపుకొని 1980లో ఏర్పాటు చేసారు. వ్యవస్థాపక అధ్యక్షులుగా మొట్టమొదటగా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వానికి బలమైన విమర్శకులుగా దేశ ప్రయోజన కార్యక్రమాలను ఆకాంక్షించారు. 3వ, 9వ లోక్‌సభలకు మినహాయించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. వీరు రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. ప్రధానిగా అలుపెరుగని పోరు సలిపి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు స్వంతం చేసుకున్నారు. రెండవసారి ప్రధానిగా ఉన్న వాజ్‌పేయి ప్రభుత్వ పాలన సమయంలో 1998 మే నెలలో భారతదేశం ఐదు భూగర్భ అణు పరీక్షలను రాజస్థాన్ పోఖ్రాన్ ఎడారిలో నిర్వహించింది. ఈ పరీక్షలను పోఖ్రాన్‌గా వ్యవహరిస్తారు. వాజ్‌పేయి ప్రభుత్వంఏర్పడిన నెలరోజులలోనే ఈ ప్రయోగం విజయవంతం అయిన కారణంగా రష్యా, ఫ్రాన్స్ వంటి కొన్ని దేశాలు సమర్థించాయి. ఈ చర్యలను ముందే ఊహించి, పరిగణనలోకి తీసుకొని, దానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 1999-2004 కార్గిల్ పరిణామాల తరువాత జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీతో కూడిన ఎన్.డి.ఎ. కూటమి లోక్‌సభలో 303 స్థానాలు గెలిచి, పార్లమెంటులో స్థిరమైన మెజారిటీ చేజిక్కించుకుంది. వాజ్‌పేయి 1999అక్టోబరు 13న మూడవసారి ప్రధాన మంత్రి పీఠాన్నిఅధిష్టించారు. 1999 ప్రారంభంలో పాకిస్థాన్‌తో శాంతి కోసం పూర్తిస్థాయి దౌత్యచర్చలు ప్రారంభించారు. ఢిల్లీ-లాహోర్ మధ్య బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించి, కాశ్మీరు సమస్యను శాంతి ఒప్పందంద్వారా శాశ్వతంగా పరిష్కరించే ప్రణాళికలో పాకిస్థాన్ దేశాన్ని ఆహ్వానించారు. దాని ఫలితంగా లాహోరు ఒప్పందం, ద్వైపాక్షిక చర్చలు, వర్తక సంబంధాలు సుహృద్భావం పెంపొందించాలని ఉల్లేఖించింది. అణ్వాయుధ రహిత దక్షిణాసియా అనే దార్శనిక లక్ష్యాన్ని ఉద్బోధించింది ఈ ఒప్పందం. 1998 అణు పరీక్షల తరువాత ఇరు దేశాలలోనే కాక దక్షిణాసియాలోనూ మార్పుకనిపించింది. 2001లో వీరి ప్రభుత్వం ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధి లక్ష్యంగా సర్వశిక్షా అభియాన్ అనే ప్రసిద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరుమూడవ దఫా పరిపాలనా కాలంలో అనేక దేశీయ ఆర్థిక, మౌలిక సంస్కరణలు చేపట్టారు. వాటిలో ప్రైవేటురంగాన్ని విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించారు. కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పరిశోధన, అభివృద్ధిని చేసారు. ప్రభుత్వ వృథా ఖర్చులనుతగ్గించి, పరిశోధన, అభివృద్ధి దిశగా అడుగులు వేసే ప్రయత్నం చేసారు. గత 32 సంవత్సరాలలో అభివృద్ధి చెందిన రహదారి రోడ్లలో సగం వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి చెందినవే అని తరువాతి యు.పి.ఎ. ప్రభుత్వం 2013 జులై 1న సుప్రీంకోర్టు ఎదుట అంగీకరించిన విషయం గమనార్హం. నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెక్టు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, వీరి అభిమాన ప్రాజెక్టులు. 1996లో అస్థిర ప్రభుత్వాలు పాలనలో ఉండటం వలన సంభవించిన ఆసియా ఆర్థిక సంక్షోభం, పోటీతత్త్వం పెరగడం, సమాచార సాంకేతికత, ఇతర పరిశ్రమలకు అదనపు పెట్టుబడి, మద్దతు సమకూర్చటం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచటం, వర్తక వాణిజ్య చట్టాలపై నియంత్రణ సడలించటం వంటి చర్యలన్నీ విదేశీ పెట్టుబడులు పెరిగేందుకు దోహదం చేసి, ఆర్థికరంగ విస్తరణకు శ్రీకారం చుట్టాయి. వీరు భారత-పాకిస్థాన్‌ల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందించడానికి అగ్రఒప్పందంపై పాక్ అధ్యక్షుడు ముషారఫ్‌ను ఢిల్లీ ఆహ్వానించారు. కార్గిల్ యుద్ధానికి ప్రణాళిక రచించిన వ్యక్తిని ఆహ్వానించటం ఇరు దేశాల మధ్య సుహృద్భావ వాతావరణానికి వాజ్‌పేయి చేసిన ప్రయత్నం ఫలించలేదు. 2004లో పదవీ విరమణ అనంతరం వీరు ప్రతిపక్షనేత బాధ్యతలుఅద్వానీకి కేటాయించారు. 2004 భాజపా సిల్వర్ జూబ్లీ సభ సందర్భంలో వాజ్‌పేయ్ తాను క్రియాశీలక రాజకీయాల నుండి తప్పుకున్నట్లు ప్రకటించారు. ఇకనుండి లాల్ కృష్ణ అద్వానీ, ప్రమోద్ మహాజన్‌లు భాజపాకి రామలక్ష్మణుల వంటివారని ప్రకటించారు కూడా. భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో వాజ్‌పేయిని రాజకీయ భీష్మునిగా అభివర్ణించారు. ప్రతిపక్ష నేతచే కూడా ప్రశంసించబడ్డ దార్శనికుడు, తత్త్వవేత్త అయిన వీరు బ్రహ్మచారిగా జీవితం గడిపిన యోగి. బ్రహ్మచారిగానే నమిత అనే అమ్మాయిని దత్తత తీసుకున్నారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్‌లుక్ మేగజైన్ నిర్వహించిన "ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్" నందు వీరు అగ్రస్థానం సంపాదించుకున్నారు. భారతీయ సంగీతం, నాట్యం అంటే వీరికి ఇష్టం. ప్రకృతిని ఎక్కువగా ఇష్టపడే వీరికి మనాలీ, హిమాచల్ ప్రదేశ్ అంటే ఎనలేని మక్కువ. వేలాది మంది ముందు, పార్లమెంటులోను కవితాత్మకంగా, జనరంజకంగా పలు విషయాలు ప్రస్తావిస్తూ ప్రసంగించేవారు. నెహ్రూ కూడా ప్రతిపక్ష నేతగా వున్న వీరి ప్రసంగాలను శ్రద్ధగా విని ప్రశంసించేవారు. 1992- పద్మవిభూ షణ్, 1993-కాన్పూర్ విశ్వవిద్యాలయం నుండి డీలిట్ గౌరవ పురస్కారం, 1994-లోకమాన్య తిలక్ పురస్కారం, 1994- ఉత్తమ పార్లమెంటేరియన్, 1994- భారత రత్న గోవింద్ వల్లభ పంతా పురస్కారం, 2014-భారతరత్న వీరు సాధించిన పురస్కారాలు. అటల్‌జీ కవితలు సినిమా పాటలుగా మనల్ని ఆహ్లాదపరచిన సందర్భాలు ఎన్నో వున్నాయి. అతనిలోని కవి తాత్మక హృదయంపై సినీ పరిశ్రమలో పలు మార్లు ఆసక్తికర చర్చ సాగింది. ఆయన గొప్ప కవి, రాజనీతిజ్ఞుడు, కథకుడు. ఆయన రాసిన కవితలు పాటలు ప్రఖ్యాత గాయకుల ద్వారా మనం శ్రవణానందం పొందినవే. "క్యా ఖోయా క్యా పాయా" ఎంతో వినసొంపైన పదజాలం వున్న ఈ కవిత బాలీవుడ్‌లో పాటగా పారింది. 2009 నుంచి అటల్‌జీ అనారోగ్య కారణంగా భాజపా సభలకు హాజరు కాలేక తగ్గిస్తూ వచ్చారు. స్నేహితులు అద్వానీ, ఖండూరీ, ఘటాటే వారి ప్రతి జన్మదినం నాడుఅటల్‌జీకి శుభా కాంక్షలు తెలియచేసేవారు. 16 ఆగస్టు 2018 సాయంత్రం అటల్‌జీ మనలను విడిచి దిగంతాలకు చేరారు. వీరిలాంటి నిస్వార్థ రాజకీయ నాయకులు మన మనసులలో చిరస్థాయిగా నిలిచిపోతారు. ●



నేడు అటల్ బిహారీ వాజపేయి జయంతి

# చైనా సహా 5 దేశాల ప్రయాణికులకు ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు, పాజిటివ్ వస్తే క్వారంటైన్

## విమానాశ్రయాల్లో పరీక్షలు షురూ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 24:** ప్రపంచాన్ని మరోసారి కరోనా వైరస్ వణికిస్తున్నవేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. కరోనా ప్రభావిత దేశాలైన చైనా, జపాన్, దక్షిణకొరియా, హాంకాంగ్, థాయ్‌లాండ్ నుంచి వచ్చేవారికి ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి చేసింది. వారిలో ఎవరికైనా లక్షణాలు కనిపించినా, పాజిటివ్ వచ్చినా క్వారంటైన్‌లో ఉంచాలని ఆదేశించింది. అలాగే, ఆ దేశాల నుంచి వచ్చేవారి ఆరోగ్య పరిస్థితిని తెలియజేసే ఎయిర్ సువిధ ఫారం నింపడం తప్పనిసరని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో ర్యాండమ్ కరోనా పరీక్షలను ప్రారంభించారు. శనివారం ఉదయం నుంచి ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ తదిరత విమానాశ్రయాల్లో ఈ నిబంధన అమలులోకి వచ్చింది. ప్రయాణీ కులకు థర్మల్ స్క్రీనింగ్ నిర్వ హిస్తున్నారు. పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు విమానాశ్రయాల అధికారులు వెల్ల డించారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణీకుల్లో రెండుశాతం మందికి విమానాశ్రయాల్లోనే కొవిడ్ పరీక్షలు నిర్వహించాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఉదయం 10 గంటల నుంచి ఈ కొత్త నిబంధన అమలులోకి వచ్చింది. ఈమేరకు ఎంపిక చేసిన ప్రయాణీకులను విమానాశ్ర యాల్లోని పరీక్షా కేంద్రాలకు తరలిస్తారు. ఈ పరీక్షలను పౌర విమానయాన శాఖ సమన్వయం చేయాలి. అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఒకే ధరకు పరీక్షలు నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలి. ఖర్చులను కేంద్ర ఆరోగ్యశాఖ తిరిగి చెల్లిస్తుంది. ప్రయాణీకుల్లో ఎవరికి పరీక్షలు నిర్వహించాలనేది సంబంధిత విమానయాన సంస్థలు గుర్తిస్తాయని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషన్ తెలిపారు. రాష్ట్రాలకు మార్గదర్శకాలు: పొరుగు దేశం చైనాలో కరోనా విజృంభిస్తున్న తరుణంలో కొవిడ్ అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్రాలకు కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసింది. మెడికల్ ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్లులాంటి ప్రాణాధార వ్యవస్థలు తగినంత లభ్యత, వాటి పనితీరును సరిచూసుకోవాలని సూచించింది. పిఎస్ఎ ఆక్సిజన్ ప్లాంట్లు పూర్తిస్థాయిలో పని చేసేలా చూడాలి. వాటిని తనిఖీ చేసేందుకు ఎప్పటికపుడు మాక్ డ్రిల్స్ నిర్వహించాలి. ప్రస్తుతం దేశంలో కొవిడ్ పరిస్థితి అదుపులోనే ఉంది. అయితే, అత్యవసర సమయాలను దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను సరిచూసుకోవాలని సూచించింది.

# పాన్ ఆధార్ లింక్ చేయకపోతే వచ్చే ఏప్రిల్ నుంచి కఠిన చర్యలు!




## ఐటి శాఖ సర్క్యులర్ జారీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** పాన్ ఆధార్‌కార్డును లింక్‌చేసుకోని అభ్యర్థుల పాన్‌కార్డు మార్చినెలాఖరు తర్వాత పనిచేయదని ఆదాయపు పన్నుశాఖ వివరించింది. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీతర్వాతనుంచి వారి పాన్‌కార్డులు చెల్లుబాటు కావని వెల్లడించింది. జాప్యం చేయకుండా పాన్‌కార్డును ఆధార్‌తో లింక్‌చేసుకోవాలని ఐటిశాఖ సూచించింది. ఆదాయపుపన్నుశాఖ 1961 చట్టంప్రకారం పాన్ కార్డు ఉన్న అందరూ కూడా తమ పాన్‌నెంబరును ఆధార్‌తో వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోపు అనుసంధానంచేసుకోవాలని, లేనిపక్షంలో వచ్చే ఏడాది ఏప్రిల్‌నుంచి లిక్‌చేయని పాన్‌కార్డును చెలామణిలో లేని పాన్‌కార్డుగా భావిస్తామని ప్రకటించింది. అయితే అస్సాం, జమ్ముకాశ్మీర్, మేఘాలయల్లో ఉన్న నివాసితులకు మినహాయింపునిచ్చింది. 80 ఏళ్లకుపైబడిన వారు ప్రవాసులు, భారతీయ పౌరులు కానివారికి మినహాయింపులున్నాయి. ఒకపర్యాయం పాన్‌కార్డు చెల్లుబాటు నిలిచిపోయినపక్షంలో ఐటిచట్టం పరిధిలో అన్ని సమస్యలను పాన్‌కార్డుదారులు చవిచూడాల్సి ఉంటుందని సిబిడిటి హెచ్చరించింది. చెలామణిలోలేని పాన్‌నెంబరు ఉపయోగించి ఐటి రిటర్నుఉ దాఖలుచేస్తే రిటర్నులను ప్రాసెస్ చేయరని, పెండింగ్‌లో ఉన్న రీఫండ్‌లు కూడా జారీచేయడం వీలుకాదని వివరించింది. లోపాలున్న రిటర్నులు మళ్లీ తిరిగి దాఖలుచేసే ప్రసక్తి ఉండదని, అత్యధిక పన్నురేటు అమలవుతుందని స్పష్టంచేసింది. బ్యాంకులు, ఇతర ఆర్థికసంస్థల పోర్టళ్లలో పాన్ ఇపుడు కీలకంగా మారింది. నోయువర్ కస్టమర్ కేటగిరీలో కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి ఉంటుంది. అన్ని ఆర్థిక లావాదేవీలకు ఇబ్బందికరంగా మారుతుందని సిబిడిటి స్పష్టంచేసింది. ఆధార్‌నంబరును విశిష్టగుర్తింపు ప్రాధికార సంస్థ జారీచేస్తుంటే పాన్ నంబరును ఐటిశాఖ వ్యక్తులు, సంస్థలకు జారీచేస్తోంది.

# ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందాకొచ్చర్ దంపతుల అరెస్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఐసిఐసిఐబ్యాంకు మాజీ సిఇఒ చందాకొచ్చర్ ఆమె భర్త దీపక్‌కొచ్చర్‌ను సిబిఐ అధికారులు అరెస్టుచేసారు. వీడియోకాన్‌గ్రూప్‌కోసం రుణాలు మంజూరుచేయడంలో అవకతవకలు, అవినీతికి పాల్పడినట్లు నమోదయిన కేసులో విచారణజరిపిన సిబిఐ వీరిద్దరిని అదుపులోకి తీసుకుంది. వీడియోకాన్‌గ్రూప్‌కోసం అనుకూలంగా వ్యవహరించారన్న అభియోగాలపై ఐసిఐసిఐబ్యాంకు సిఇఒగా 2018లో చందాకొచ్చర్ వైదొలిగారు. ఈ నేపథ్యంలో 2012లో బ్యాంకు సిఇఒ హోదాలో 3250 కోట్ల రుణంమంజూరుచేయడం, అది నిరర్థక ఆస్థిగా మారడంతో ఆమె కుటుంబం లబ్దిపొందినట్లు సిబిఐ ఆరోపించింది. ఈకకేసు విచారణలో భాగంగానే చందాకొచ్చర్‌తోపాటు ఆమె భర్తను కూడా సిబిఐ అధికారులు అరెస్టుచేసారు. 2012లో ఐసిఐసిఐబ్యాంక్‌కి నిరర్థక ఆస్థిగా మారిన వీడియోకాన్‌గ్రూప్‌నకు 3250 కోట్ల రుణంలో అవకతవకలు అవినీతిజరిగిందని, నేరపూరిత కుట్ర, మోసం చేసినట్లు ఆమెపై సిబిఐ అభియోగాలునమోదుచేసింది. వీడియోకాన్‌కు రుణం మంజూరుచేసిన నెలల తర్వాత మాజీ ఛైర్మన్ వేణుగోపాల్‌దూత్ కొచ్చర్‌స్థాపించిన న్యూపవర్ రెన్యువబుల్స్‌లో కోట్లాదిరూపాయలు పెట్టుబడులు పెట్టారని సిబిఐ నిర్ధారించింది. కొచ్చర్‌సభ్యులుగా ఉన్న కమిటీ ఈ రుణాన్ని క్లియర్‌చేసినట్లు సిబిఐ అభియోగాల ఽనమోదు చేసింది. ఆమె తన పదవిని దుర్వినియోగంచేసి విడియోకాన్‌కు రూ.300 కోట్లుమంజూరుచేసినందుకు ధూత్‌నుంచి తనభర్తద్వారా అక్రమ ప్రయోజనం పొందిందని ఏజెన్సీ వెల్లడించింది. ఎస్‌బిఐ ఆధ్వర్యంలోని 20 బ్యాంకుల కన్సార్టియంనుంచి విడియోకాన్‌పొందిన 40వేల కోట్ల రుణంలో ఇదొకభాగం. అయితే కొచ్చర్ తాను ఎలాంటి తప్పుచేయలేదని వాదిస్తున్నారు.

### ఫ్రాన్స్ చేరుకున్న సీరియల్ కిల్లర్

# ఛార్లెస్‌శోభరాజ్




**ప్యారిస్, డిసెంబరు 24:** ఫ్రెంచ్ సీరియల్‌కిల్లర్ ఛార్లెస్‌శోభరాజ్ శనివారం ఫ్రాన్స్‌కు చేరుకున్నారు. నేపాల్‌లోని జైలులో 20 ఏళ్లపాటు గడిపిన సీరియల్ బికినికిల్లర్ ఆరోగ్య కారణాలపై గతవారం విడుదలయిన సంగతి తెలిసిందే. ఖాట్మండు ఎయిర్‌పోర్టునుంచి బయలుదేరి విమానం ఆయన్ను దోహ మీదుగా ప్యారిస్‌కు తరలించింది. విమానంలో ఒక అంతర్జాతీయ మీడియా జర్నలిస్టు అడిగిన ప్రశ్నలకు స్పందించిన శోభరాజ్ తాను అమాయకుడినని తెలిపాడు. శోభరాజ్‌పై బిబిసి, నెట్‌ఫ్లిక్స్‌లు సీరియల్స్ రూపొందిం చిన సంగతి తెలిసిందే. కొన్నిపర్యాయాలు వజ్రాల వర్తకునిగా కూడా ఫోజులిచ్చి స్నేహంచేసి వారిని ప్రలోభపెట్టి హత్యలుచేసి దోచుకున్నట్లు తేలింది. వారితో మంత్తువ దార్థాలు సేవించేలా చేసి దోపిడీచేసేవాడు. 1970ల్లో హిప్పీ స్టైల్‌లోనే నేరాలకు పాల్పడ్డాడు. ఎంతో గొప్పగా ఫీలవుతున్నానని, తానెంతో చేయాల్సి ఉందని, ఎంతోమందిపై కేసులు వేయాలని, నేపాల్‌పైనా కేసువేస్తానంటూ చెప్పుకొచ్చాడు. 78 ఏళ్ల ఛార్లెస్ తనను సీరియల్‌కిల్లర్‌గా తప్పుగా చూపించారని పదేపదే చెప్పాడు. ప్యారిస్‌లోని ఛార్లెస్ డి గాల్లే ఎయిర్‌పోర్టుకు చేరిన చార్లెస్‌ను సరిహద్దుపోలీసులు మరింతగా తనిఖీలకోసం తరలించారు. ఆయన ఫ్రెంచ్ న్యాయవాది ఇసాబెల్లె కౌంటన్‌పీయుర్ మాట్లాడుతూ ఛార్లెస్ విడుదలయినందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఆతడిని అన్యాయంగా శిక్షించారని, అబద్ధపు పత్రాలు, నకిలీ పత్రాలతో నేపాలీపోలీసులు అరెస్టుచేసి జైలుపాలుచేసారని ఆరోపించారు.



# 67 కోట్లకు చేరుతున్న వైరస్ మృతులు ప్రపంచదేశాల్లో 66.13 కోట్ల వైరస్‌కేసులు

**జెనీవా, డిసెంబరు 24:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులురోజురోజుకూ చాపకిందనీరులా విస్తరిస్తున్నాయి. ముందురోజుకంటే కొత్తకేసులు 3లక్షలకుపైగా నమోదయ్యాయి.శనివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 66.13 కోట్లకు కరోనాకేసులుపెరిగాయి. 66.84 లక్షలమందిచనిపోయారు. 38,527 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 63.39 కోట్లకుచేరాయి. మరో 2.07కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.24కోట్లకు కరోనాకేసులు చేరాయి. 19.78 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 77850 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఉత్తర అమెరికా దేశాల్లో ఇప్పటివరకూ 12.09 కోట్లమందికికరోనాసోకి 15.76 లక్షలమందిచనిపోయారు. మరో 9345 మందిపరిస్థితి ఆందోళనగా మారింది. ఆసియా దేశాల్లో మొత్తం 20.51 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 15.08 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి విషమంగా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.52 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.40 లక్షలమందిచనిపోయారు. మరో 10,196 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,321 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,44,264 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 23,196 మంది మృతులున్నట్లు తేలింది. రికవరీలు 1.32 కోట్లకుపైగా నమోదయ్యాయి. ఇవికాకుండా మరో 3.27 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.

# షాహీ ఈద్గా మసీదులో సర్వేకు మధుర కోర్టు ఆదేశం



## శ్రీకృష్ణ జన్మభూమి స్థలమంటూ హిందూసేన పిటిషన్

**మథుర, డిసెంబర్ 24:** ఉత్తర్‌ప్రదేశ్ మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి..షాహీ ఈద్గా మసీదు వివాదాస్పద స్థలంలో సర్వే జరపాలని మథుర కోర్టు శనివారం ఆదేశించింది. హిందూసేన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సీనియర్ సివిల్ డివిజన్ కోర్టు జడ్జి సోనికావర్మ ఈ కేసులోని అన్ని పార్టీలకు నోటీసులు జారీ చేశారు. జ్ఞానవాపి కేసులో వారణాసి కోర్టు ఇచ్చిన ఆదేశాల తరహాలోనే మథుర కోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయి. వీడియోగ్రాఫిక్ సర్వే నిర్వహించాలని జ్ఞానవాపి కేసులో వారణాసి కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. శ్రీకృష్ణ జన్మభూమి..షాహీ ఈద్గా మసీదు వివాదాస్పద స్థలంపై జనవరి 2 తర్వాత ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సర్వే జరపాలని మథుర కోర్టు ఆదేశించింది. సర్వే నివేదికను జనవరి 20న సమర్పించాలని సూచించింది. హిందూసేన జాతీయ అధ్యక్షుడు విష్ణుగుప్త, ఉపాధ్యక్షుడు సుర్జీత్‌సింగ్ యాదవ్ తరఫున వారి న్యాయవాది శైలేశ్ దూబె డిసెంబర్ 8న కోర్టులో వాదన వినిపిస్తూ..శ్రీకృష్ణ జన్మస్థానానికి చెందిన 13.37 ఎకరాల స్థలంలో ఉన్న ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కూలగొట్టాడని, దానిపై ఈద్గా నిర్మించాడని తెలిపారు. ఈ పిటిషన్ వేసిన హిందూ సేన నేతలిద్దరూ ఢిల్లీ వాస్తవ్యులు. శ్రీకృష్ణ జన్మస్థాన్ సేవాసంఘ్..షాహీ మసీదు ఈద్గా 1968లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కూడా ఈ పిటిషన్ సవాల్ చేసింది.

# వివాహేతర సంబంధం తండ్రిని చంపి, ఫ్యాక్టరీలో కాల్చేసిన తనయులు

**ముంబయి, డిసెంబరు 24:** మహారాష్ట్ర పుణెలోని ఖేడ్ తాలూకాలో డిసెంబర్15న అదృశ్యమైన వ్యాపారవేత్త ధనంజయ్ నవ్‌నాథ్ బాన్సోడ్ (47) దారుణ హత్యకు గురయ్యాడు. సొంత కుమారులే ఆయనను హతమార్చారు. అనంతరం శవాన్ని తీసుకెళ్లి తమ ఫ్యాక్టరీలోని బట్టీలో కాల్చారు. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ధనంజయ్‌కు నాగ్‌పూర్‌కు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు చెప్పారు. ఈ విషయం ఇంట్లో తెలిసి ఆయన భార్య, కుమారులు తరచూ గొడపవారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 15న సుజిత్, అభిజిత్‌లు తమ తండ్రిని హతమార్చారని వెల్లడించారు. ఇద్దరు కుమారులు డిసెంబర్ 15న తండ్రిని హత్య చేసి 16న శవాన్ని ఫాక్టరీకి తీసుకెళ్లి కాల్చారు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు తమ తండ్రి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన వారు విచారణ చేపట్టగా అసలు విషయం తెలిసింది.



# యూరిసెక్టార్‌లోభారీ ఎత్తున ఆయుధాల స్వాధీనం

**శ్రీనగర్, డిసెంబరు 24:** పాకిస్తాన్‌నుంచి అక్రమంగా భారత్‌కు సరఫరా అవుతున్న అతిపెద్ద ఆయుధ సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. జమ్ములోని యూరి సెక్టార్‌లో ఈ దాడులునిర్వహించి భారీ ఎత్తున ఆయుధాలు, సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. వీటిలో ఎనిమిది ఎకె రైఫిల్స్, 12 పిస్టళ్లు కూడా ఉన్నాయి. వీటితోపాటు భారీ ఎత్తున ఆయుధ సామగ్రి కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఏడాదిలో అతిపెద్ద భారీ డంప్‌ను మొదటిసారి స్వాధీనంచేసుకున్నామని ఈఏడాదిలోనే అతిపెద్ద ఆయుధ రికవరీ అని పోలీసులు వివరించారు. లష్కరేతాయిబానుంచి భారీ ఎత్తున ఆయుధాలు సరఫరా అవుతున్నాయన్న సమాచారంతో ఈ ప్రాంతంపై నిఘా పెంచారు. యూరిసెక్టార్‌లోని హతలాంగా గ్రామంలో ఈ ఆయుధాలు జారవిడిస్తే స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ఎకె74యు, ఎకె74 షార్ట్‌కార్బైన్ యూనిట్ వంటివి ఉన్నాయి. సరిహద్దులనుంచి లష్కరే తాయిబా ఉగ్రవాదులను భారత్‌లోకి చొరబాట్లను ప్రేరేపిస్తున్నదన్న సమాచారంతో ఈ దాడులు జరిగాయి. ఏకకాలంలో నిర్వహించినసోదాలతో భారీ ఎత్తున ఆయుధాలు, సామగ్రిని సెక్యూరిటీ సిబ్బంది స్వాధీనంచేసుకున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 200 దేశంలో మొత్తం కరోనా బాధితులు4,46,76,879

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 200 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,879కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,791 మంది కోలుకోగా 3380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,691కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,441కి చేరగా,79,87,893 మంది వరకు కోలుకున్నారు.1,48,414మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,926కి చేరింది.అందులో 67,54,966మంది కోలుకున్నారు.71,547మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,760కి చేరింది.అందులో 40,30,215మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,341కి చేరింది. అందులో 35,56.249 మంది కోలు కున్నారు. 38,049 మంది మరణించారు.

# ఉచిత రేషన్ మరో ఏడాది పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24:** దేశంలో కరోనా మరోసారి విజృంభించే అవకాశమున్నదన్న ఆందోళన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పేదలనుద్దేశిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఽషన్‌కార్డు దారులకు ఉచితంగా ఆహార ధాన్యాలు ఇస్తున్న పథకాన్ని మరో ఏడాదిపాటు పొడిగిస్తున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయంతో 2023 వరకు ఉచితంగా బియ్యం, గోధుమలు అందించనున్నారు. నెలకు ఒక్కో మనిషికి 5 కిలోల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా ఇవ్వనున్నారు. 2020 నుంచి ఇప్పటివరకూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో అందించిన ఉచిత రేషన్‌ను జాతీయ ఆహార భద్రతా చట్టం కింద విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయించిందని ఆహారమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈ పథకం వల్ల దేశంలోని 80 కోట్లమందికి లబ్ధి చేకూరనున్నది. దీని వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు కానున్నది.

# కొన్ని కేటగిరీ వీసాలకు ఇంటర్వ్యూలు మినహాయింపు

## అమెరికా విదేశాంగశాఖ తాజా నిర్ణయం

**వాషింగ్టన్, డిసెంబరు 24:** వృత్తినిపుణులకు ఊరటనిస్తూ అమెరికా ప్రభుత్వం కీలకమైన నిర్ణయం ప్రకటించింది. వీసా దరఖాస్తుదారులకు కొన్ని వలసేతర వీసా కేటగిరీల్లో ఇంటర్వ్యూ విషయంలో ఇస్తున్న మినహాయింపును మరికొంత కాలం పొడిగించింది. 2022 ఏడాదిమొత్తానికి ఈనిర్ణయంవర్తించేలా ఇప్పటికే ఓసారి నిర్ణయాన్ని ప్రకటించగా ఇపుడు 2023 డిసెంబరు 31వ తేదీవరకూ పొడిగిస్తున్నట్లు ఆదేశ విదేశీ వ్యవహారాలశాఖ ఒక ప్రకటనలో వివరించింది. కొత్తగా లేదా పునరుద్ధరణ వీసా దరఖాస్తుల్లో ఎవరిని ఇంటర్వ్యూలకు పిలవాలని నిర్ణయించే అధికారాన్ని కాన్సులర్ అధికారులకు అప్పగించింది. విదేశీ విద్యార్థులు, తాత్కాలిక వర్కర్లు అమెరికాకు రావడంవల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు జరుగుతున్న మేలును గుర్తించి ఈనిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. తాజా నిర్ణయం వల్ల భారత్‌నుంచి అమెరికాకువెళ్లే వృత్తినిపుణులువిద్యార్థులకు మేలుజరగనున్నది. అమెరికాలో ఏ వీసా జారీకైనా వ్యక్తిగత ఇంటర్వ్యూ తప్పనిసరి. అందులో ఎంపికైతేనే వీసా మంజూరవుతుంది. కరోనా ఉధ1తినేపథ్యంలో ఈఇంటర్వ్యూ విధానాన్ని పక్కనపెట్టిన అమెరికా చైనా సహా పలుదేశాల్లో మరోసారి కరోనా విజృంభణ నేపథ్యంలో ఈ విధానాన్ని మరోసారి పొడిగించింది. ఇంటర్వ్యూ మినహాయింపువల్ల వీసా వెయిటింగ్ పీరియడ్ గణనీయంగా తగ్గిందని ఈసందర్భంగా విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. స్థానికపరిస్థితుల ఆధారంగా కొన్ని కేసుల్లో వ్యక్తిగత ఇంటర్వ్యూలునిర్వహించే అధికారం రాయబార కార్యాలయాలు కాన్సులేట్ అధికారులకు ఉందని తెలిపింది. అమెరికా వెల్లడించిన వీసా కేటగిరిలలో తాత్కాలిక వ్యవసాయ, వ్యవసాయేతర వర్కర్లు హెచ్2 వీసాలు, విద్యార్థులకు సంబంధించి ఎఫ్, ఎం వీసాలు, బోదనారంగ మార్పిడి విజిటర్లు అకడమిక్ జె వీసాలు, ప్రత్యేక వృత్తినిపుణులు హెచ్‌వన్‌బి శిక్షణ ప్రత్యేక విద్య సైంద ర్శకులు హెచ్3, ఒక కంపెనీనుంచి మరో కంపెనీకి బదిలీ అయ్యే వారు ఎల్ వీసాదారులు, విశేష ప్రతిభావంతులు ఓ కేటగిరీ వాసులు,క్రీడాకారులు, కళాకారులు, వినోదరంగంవారు పి, అంతర్జాతీయ సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొనే క్యూవీసాలు ఇంటర్వ్యూలనుంచి మినహాయింపు పొందవచ్చు. వీరితోపాటు ఇప్పటికే ఒకసారి వీసాపొంది దానికాలపరిమితిముగిసే 48 నెలల్లోగా పునరుద్ధరించుకోవాలని భావించేవారు కూడా వ్యక్తిగత ఇంటర్వ్యూలనుంచి మినహాయింపునకు అర్హులని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.



# సొరంగం తవ్వి స్ట్రాంగ్ రూమ్‌లో బంగారం చోరీ



**కాన్పూర్, డిసెంబరు 24:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పెద్ద సొరంగం తవ్వి దుండగులు బ్యాంకులోని బంగారం దోపిడీచేసారు. ఎస్‌బిఐ భనుతి శాఖలో జరిగిన ఈ చోరీ పోలీస్ అదికారులనుసైతం విస్తుపోయేలాచేసింది. శుక్రవారం ఉద్యోగులు విధులకు రాగానే ఈ వ్యవహారం బయటకు వచ్చింది. బ్యాంకు భవంతి ఉన్న ప్రాంగణంలో పది అడుగుల సొరంగం తవ్వి స్ట్రాంగ్‌రూమ్‌లోకి చేరుకున్నారు. లాకర్‌ను పగలగొట్టి అందులో ఉన్న రూ.కోటివిలువచేసే 1.8 కిలోల బంగారం చోరీచేసారు. ఎంత దోపిడీచేసారో నిర్ధారించేందుకే అధికారులకు కొన్ని గంటలపాటుసమయం పట్టింది.

# బీహార్‌లో ఇటుకబట్టీ పేలి 9మంది మృతి

**పాట్నా, డిసెంబర్ 24 :** బీహార్‌లో ఇటుకబట్టీ పేలిన ఘటనలో 9మంది కార్మికులు మృతి చెందారు. 10మందికిపైగా గాయపడ్డారు. తూర్పు చంపారన్ జిల్లాలోని నారీగిర్ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. ఇటుకబట్టీకి చెందిన చిమ్నీ పేలడంతో ఈ ఘటన జరిగింది. ఘటన గురించి సమాచామందుకున్న రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు(ఎస్‌డిఆర్‌ఎఫ్), పోలీస్ బలగాలు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి తీవ్ర గాయాలతో ఊపిరాడనిస్థితిలో కార్మికులు మరణించారని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇటుక బట్టీ యజమాని కూడా మరణించారని పోలీసులు తెలిపారు. ప్రధాని మోడీ, బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ప్రధాని మోడీ పరిహారం ప్రకటించారు. పిఎంఒ ఈమేరకు ట్వీట్ చేసింది. మృతుల కుటుంబాలకు బీహార్ ప్రభుత్వం తరఫున రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు సిఎం నితీశ్ ప్రకటించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించాలని అధికారులను నితీశ్ ఆదేశించారు. అందుకయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.



## మెదక్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

# ఇద్దరు పారిశుద్ధ్య కార్మికుల మృతి

### మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి




మృతులు నర్సమ్మ, యాదమ్మ (ఫైల్)

**మెదక్ అర్బన్, డిసెంబరు24 ప్రభాతవార్త:** మెదక్ మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం తెల్ల వారుజామున సుమారు 5.00 గంటలకు పారిశుద్ధ్య పనులనిమిత్తం విధులకు వచ్చిన ఐదుమంది పారిశుద్ధ్య కార్మికులను రాందాస్‌చౌరస్తా నుండి వేగంగా వస్తున్న టీఎస్ 35 ఎఫ్ 9766 ఆల్టో కారు ఢీకొట్టడంతో దాయర వీధికి చెందిన నర్సమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ యాదమ్మ మృతి చెందగా, మరో ముగ్గురు చికిత్స పొందుతున్నారు. **సతాపం తెలిపిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి:** శనివారం ఉదయం తెల్లవారు జామున పారిశుద్ధ్య కార్మికులు కారు ప్రమాదంలో మృతి చెందగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆసుపత్రి వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. చికిత్స పొందుతున్న మరియమ్మను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్‌కు సూచించారు. మరో ఇద్దరిని శాంతమ్మ,జయమ్మలను మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి పంపించడం జరిగిందన్నారు. తక్షణసాయం కిందఇద్దరు కుటుంబాలకు రూ.10వేల చొప్పున అందజేశారు. అదేవిధంగా చనిపోయిన వారి కుటుంబాలకు వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు, డబుల్ బెడ్‌రూం, చనిపోయిన వారి కుటుంబానికి ఉద్యోగ అవకాశం ఇస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# సెట్ దరఖాస్తు ఫీజులను తగ్గించాలి

### ఒయు విసికి ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టుల అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్( టీఎస్ సెట్)-2022 దరఖాస్తు ఫీజులను తగ్గించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఉస్మానియా యూనివర్సిటీ కమిటీ శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి(వీసీ) ప్రొఫెసర్ డి రవీందర్‌కు విజ్ఞప్తి చేశారు. సంఘం కార్యదర్శి రవి నాయక్, నాయకులు సాయి కిరణ్, పవన్ కళ్యాణ్, రమ్య, పునీత్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.టీఎస్ సెట్-2022 నోటిఫికేషన్‌ను విడుదల చేసి ఫీజులను భారీగా పెంచారని ఆందోళన వ్యక్తంచేశారు. గతంలో టీఎస్ సెట్-2019లో జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు రూ. 700, బీసీలకు రూ.1000, ఓసీలకు రూ.1200లుగా ఫీజులను నిర్ణయించారని గుర్తు చేశారు. కానీ ఈ ఏడాది జారీచేసిన టీఎస్ సెట్ దరఖాస్తు ఫీజును ఎస్సీ, ఎస్టీలకు రూ.1000, బీసీ,ఈడబ్ల్యూఎస్ వారికి రూ. 1500,ఓసీలకు రూ. 2000గా నిర్ణయించారని గుర్తుచేశారు. ఫీజులను పెంచడం బాధాకరవన్నారు. తెలంగాణరాష్ట్రంలో టీఎస్‌సెట్ పరీక్షకు హాజరయ్యే వారిలో ఎక్కువ శాతంమంది పేద, మధ్య తరగతి వారేనని, వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తు ఫీజులను తగ్గించాలని రవినాయక్ వీసీకి విజ్ఞప్తి చేశారు. పరిశీలిస్తామని వీసీ చెప్పినట్టు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు.

# భార్య ఇంటికి రావడంలేదని కుటుంబ సభ్యులపై భర్త దాడి

# ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు



మృతురాలు సుజాత(ఫైల్)

**పటాన్‌చెరు, డిసెంబరు 24, ప్రభాతవార్త:** భార్య ఇంటికి రావడం లేదన్న అక్కస్సుతో భార్యతో పాటు వారి కుటుంబ సభ్యులపై భర్త దాడి చేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి కథనం ప్రకారం హైదరాబాద్‌లోని చింతల్ నివాసి అయని శ్రీనివాస్, తన భార్య సునీత గత కొంత కాలం కుటుంబకలహాలతో భర్తకు దూరంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వాణినగర్‌లో తన అక్క సుజాత ఇంట్లో నివాసం ఉంటూ అరబిందో పరిశ్రమలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తుంది. శనివారం ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో సునీతతో పాటు తన వదిన సుజాత, సుజాత కుమారుడు సాయికిరణ్‌పై శ్రీనివాస్ కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో సుజాత అక్కడికక్కడే మరణించగా, సునీత, సాయికిరణ్‌లు తీవ్రంగా గాయ పడ్డారు. సుజాత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించగా, తీవ్ర గాయాలైన ఇద్దరికి చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసు పత్రికి పంపించడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

# టీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనతో జిహెచ్ఎంసి బడ్జెట్ సమావేశం వాయిదా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ, నియంత పాలన చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. జిహెచ్ఎంసి సమావేశాలను అర్థాంతరంగా వాయిదా వేయడాన్ని నిరసిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేస్తున్న బిజపి కార్పోరేటర్లను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిహెచ్ఎంసి బడ్జెట్ సమా వేశాల సందర్భంగా ప్రజా సమస్యలపై గొంతెత్తిన బిజెపి కార్పొరేటర్లను మార్షల్స్ ద్వారా గెంటివేయించి బడ్జెట్‌ను ఆమోదించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం అరెస్టు చేసిన కార్పొరేటర్లను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం

### ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది: ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తోందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేవని.. వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు కొద్దిరోజుల క్రితం ధర్నా చేశారని గుర్తు చేశారు. పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తూ వారి సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. చాలా హాస్టల్స్‌కి సొంత భవనాలు లేవని.. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు కూడా లేవన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది తప్ప ఆచరణలో జరగడం లేదని విమర్శించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని లేనిపక్షంలో విద్యాశాఖ మంత్రి కార్యాలయం ముట్టడి చేపడతామని మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు.

# రాచకొండలో 19% నేరాల పెరుగుదల

## వార్షిక నివేదికలో కొత్వాల్ మహేష్ భగవత్ వెల్లడి

## మహిళలపై 17 శాతం నేరాలు అధికం



### శిక్షల శాతం రికార్డు స్థాయిలో 59శాతం పెరిగాయి

### కొత్త యేడాదిలో రూపుమారనున్న రాచకొండ పరిధి

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు 19 శాతం పెరిగాయని, అయితే ఇదే సమయంలో నేరగాళ్లకు శిక్షలు పడుతున్న కేసుల శాతం రికార్డు స్థాయిలో 59 శాతానికి చేరిందని కమిషనర్ మహేష్ భగవత్ తెలిపారు. సైబర్ నేరాలు 66 శాతం, మహిళలపై జరుగుతున్న నేరాలు 17 శాతం పెరగడం ఆందోళన కలిగించే అంశమని ఈ తరహా నేరాల్లో భరతం పట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని శనివారం నాగోల్‌లో జరిగిన రాచకొండ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. కొత్త ఏడాది (2023)లో ఉన్నత లక్ష్యాలను ఎంచుకున్నామని, కొత్తగా మహేశ్వరం కేంద్రంగా ఒక డిసిపి పోస్టును, మరో ఎసిపి పోస్టును, కమిషనరేట్ పరిధిలో మరిన్ని శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లను నెలకొల్పనున్నామని ఆ యన తెలిపారు. ఇదే సమయంలో ప్రజలకు చేరువయ్యేందుకు మరింత కృషి చేస్తామని ఆయన తెలిపారు. రాచకొండ పోలీసులు ఈ ఏడాది వివిధ అంశాలలో సాధించిన పురోగతిలో కరుడుగట్టిన నేరగాళ్ల పట్టివేతతో పాటు పెద్ద సంఖ్యలో గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేయడం, సంచలనం రేపిన అనేక కేసులను స్వల్ప వ్యవధిలోనే చేధించి నిందితులకు అతి తక్కువ వ్యవధిలోనే కఠిన శిక్షలు పడేలా చేయడమని ఆయన తెలిపారు. ఇదంతా సమిష్టి కృషికి నిదర్శమని ఆయన అన్నారు. 2022లో తమ కమిషనరేట్ అనేక అంశాలలో విజయాలు సాధించిందని చెప్పారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల నిర్వహణ భేషుగ్గా వుందని, ఈ విషయంలో అనేక సందర్భాలలో ప్రశంసలు అందాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది పండగలు, ఉత్సవాలు, వేడుకలు సహా ఇతర అన్ని ముఖ్యమైన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని, ఇందుకు తమ కమిషనరేట్‌లోని అందరు సిబ్బంది అవిరళ కృషి కారణమని ఆయన కొనియాడారు. రాచకొండలో నేరాలు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 19 శాతం పె రిగాయని ఆయన తెలిపారు. ఇందుకు అనేక కారణాలు వున్నాయని ఆయన తెలిపారు. భౌగోళికంగా దేశంలోనే పెద్ద కమిషనరేట్ అయిన రాచకొండ 5116 చదరపు కిలోమీటర్ల పరిధిలో పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలు, రెండు కలిసిన ప్రాంతాలు వుండగా ఇక్కడ 44 లక్షల మంది వున్నారని, ఇదే సమయంలో ఇక్కడ రాకపోకలు సాగిస్తుంటారని ఆయన తెలిపారు. రాచకొండ పరిధిలో ఎక్కడైన నేరం జరిగితే ఐదారు నిమిషాల వ్యవధిలో పోలీసులు చేరుకునే విధంగా ఏర్పాట్లు వున్నాయని, నేరాలు జరిగిన చోట సిసి కెమెరాలతో లభించే సాక్ష్యాలతో పాటు క్రైం విభాగం సిబ్బంది నిరంతరం పనిచేయడం వల్ల మెజారిటీ కేసుల్లో నేరగాళ్లను పట్టుకోవడంతో పాటు వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని, ఇదే సమయంలో నిందితులకు కోర్టుల్లో కఠిన శిక్షలు వేయించగలిగామని మహేష్ భగవత్ తెలిపారు. ఈ ఏడాది మొత్తం మీద అన్ని రకాల నేరాలు 19 శాతం పెరిగినా పలు కేటగిరిలో నేరాల శాతం తగ్గాయని ఆయన వెల్లడించారు. ఆర్థిక నేరాలు, భౌతిక దాడుల కేసులు, ఆస్తుల చోరీల కేసులు కొంతమేర పెరిగాయని ఆయన చెప్పారు. మహిళలపై అఘాయిత్యాలు 17 శాతం పెరిగాయని, ఇది కొంత ఆందోళన క లిగించే అంశమని, అయితే మహిళల హత్యల కేసులు 63 శాతం తగ్గాయని, అత్యాచార ఘటనలు 1.33 తగ్గాయ ని, కిడ్నాప్ కేసులు 38 శాతం తగ్గాయని ఆయన అన్నారు. ఈ తరహా కేసుల్లో బాధితులకు న్యాయం చేయడంతో పాటు దోషులకు శిక్షలు పడేలా చేస్తున్నామని ఆయనతెలిపారు. ఈ ఏడాది రాచకొండ పరిధిలో మాద కద్రవ్యాల కేసులు 223 నమోదు అవగా ఈ సందర్భంగా 7502 కిలోల గంజాయి, 83.89 లీటర్ల హాష్ ఆయిల్, 1.5 లీటర్ల ద్రవరూప గంజాయితో పాటు భా రీగా ఇతర రకాల మాదకద్రవ్యాలను జప్తు చేశామని, ఇదే సమయంలో 635 మ ంది నేరగాళ్లను అరెస్టు చేశామని, వీరిలో 94 మందిపై పిడి నమోదు చేశామని ఆ యన తెలిపారు. మాదకద్ర వ్యాల కేసులపై దాడులు 140 శాతం పెరిగాయని, గేమింగ్ యాక్ట్‌పై దాడులు 17 శాతం పెరిగాయని ఇదంతా విజిబుల్ పోలీసింగ్ వల్ల సాధ్యమయ్యిందని ఆయన తెలిపారు. కమిషనరేట్ పరిధిలో మొత్తం మీద 144మంది నేరగాళ్లపై పిడి నమోదు చేశామని సిపి తెలిపారు. ఈ ఏడాది గేమింగ్ కేసులు 179 నమోదు చేయగా 1079 మంది నేరగాళ్లను అరెస్టు చేశామని సిపి చెప్పారు. మనుషుల అక్రమ రవాణా కేసులు 210 నమోదు కాగా 1119 మంది నేరగాళ్లను అ రెస్టు చేసి ఇందులో ఇద్దరిపై పిడి అమలు చేశామని కమిషనర్ తెలిపారు. మానవ అక్రమ రవాణా కేసులు 103 నమో దు కాగా 144 మందిని అరెస్టు చేశామని, ఇం దులో 46 మందిపై పిడి నమోదు చేశామని ఆయన తెలిపారు. సిసి ఎస్ పోలీసులు, షీ బృందాల పోలీసులు ఈ ఏడా ది అద్భుత ప్రగతిని సాధించారని ఆయన కొ నియాడారు. ఆపరేషన్ ముస్కాన్ కింద 191మంది బాలలను, స్మైల్ పథకం కింద 166 మంది బాలలను రక్షించామని, 29 బాల్య వివాహాలను ఆపామని, నేరాల ని వారణకు ప్రజల్లో 1800 చోట్ల చైతన్య కార్యక్రమాలను నిర్వహించామని ఆయన వెల్లడించారు. అపరిష్కృతంగా వున్న అనేక శాతం కేసులను ఈ ఏడాది పరిష్కరించామని ఆయన తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అనేక కేసుల్లో శిక్షల శాతం 55 నుంచి 59 శాతం వరకు పెరిగిందని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలు స్వల్పంగా 0.16 పెరిగాయని, అయితే ప్రమాదాలలో మరణాల సంఖ్య 0.91 శా తం తగ్గిందని అవుటర్ రింగు రో డ్డుపై జరుగుతున్న ప్రమాదాలు, మరణాలు 31.58 శాతానికి తగ్గగా మరణాల సంఖ్య 7.69 శాతం తగ్గిందని ఇది మంచి పరిణామమని మహేష్ భగవత్ అన్నారు. గుట్కా కేసులు 131 శాతం. పీటా కేసులు మూడు శాతం తగ్గాయని, సైబర్ నేరాలు 66 శాతం పెరిగాయని, ఆస్తులకు సంబంధించిన నేరాలు 23 శాతం, చీటింగ్ కేసులు మూడు శాతం పెరిగాయని ఆయన తెలిపారు. ఆస్తుల చోరీ కేసులో రికవరీ శాతం 63 శాతానికి పెరిగిందని, ఇదంతా ఆయా ప్రాంతాల పోలీసుల కృషివల్లే సాధ్యమయ్యిందని ఆయన అన్నారు. కాగా కమిషనరేట్ పరిధిలో నేరగాళ్లపై నిరంతరంగా నిఘా వుంచుతున్నామని ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. మహిళల భద్రతకు సంబంధించి తీసు కుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు. వచ్చే ఏడాదికి తాము కొన్ని లక్ష్యాలను నిర్ణయించుకున్నామని ఇందులో మహేశ్వరం కేంద్రంగా డిసిపి పోస్టుతో పాటు చర్లపల్లి, నాగోల్, గ్రీన్ ఫార్మా సిటీ పిఎస్, పోచారం పిఎస్, ఉప్పల్‌లో మహిళా పిఎస్ వున్నాయని, దీంతో పాటు జవహర్ నగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నంలలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయనున్నామని దీంతో పాటు రెండు ట్రాఫిక్ జోన్లు, ట్రాఫిక్ కోసం కొత్తగా జాయిం ట్ సిపి పోస్టు మంజూరయ్యిందని ఆయన వెల్లడించారు. యాదాద్రి దేవాలయం వద్ద భద్రత కోసం ఎసిపి పోస్టు మంజూరయ్యిం దని ఆయన అన్నారు. దీంతో పాటు మరికొన్ని పోస్టులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డిసిపి రక్షిత మూర్తి, ఎల్‌బి నగర్ డిసిపి సన్‌ప్రీత్ సింగ్, భువనగిరి డిసిపి నారాయణ రెడ్డి, సిసిఎస్ డిసిపి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# షాపూర్‌నగర్‌లో మంగళగౌరీ సిల్క్స్ ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** సాంప్రదాయ, వివాహ షాపింగ్ అవసరాలు, జీవనశైలి డిమాండ్లను నెరవేర్చడానికి హైదరాబాద్‌లోని షాపూర్ నగర్‌లో మంగళగౌరీ సిల్క్స్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. శనివారం ప్రారంభిన ఈ షోరూమ్‌లో అతి పెద్ద వెడ్డింగ్ కలెక్షన్, వివిధ రకాల సిల్క్‌లు గొప్ప ఆఫర్‌లతో ఉన్నాయని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్ ఈ షోరూంను ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళగౌరి షోరూం నగరానికి మరింత సౌకర్యాన్ని, చైతన్యాన్ని చేకూర్చే షాపింగ్ మాల్ కోసం అన్వేషించడానికి అద్భుతమైందన్నారు. అలాగే నటి అనుపమాపరమేశ్వరన్ జ్యోతి ప్రజ్వలన చేసింది. ఈ సందర్భంగా తాను ఈ షాపింగ్ మాల్‌లో ఉన్న అందమైన పట్టు సేకరణను ఇష్టపడుతున్నట్లు చెప్పారు. అద్భుతమైన పట్టు చీరలు కలిగిన మంగళగౌరీ మాల్ ప్రారంభోత్సవం గ్రాండ్ ఓపెనింగ్‌లో తాను భాగమైనందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. షోరూంలో భారీ రకాల వెడ్డిగ్ కలెక్షన్లు ఉన్నాయని, షాపూర్ ప్రజలు రాబోయే వివాహాలు, పండుగ సీజన్ కోసం అనేక రకాల వస్త్రాలను సేకరిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళగౌరీ డైరక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ త్వరలో దక్షిణ భారతదేశంలోని ఇతర ప్రధాన నగరాలకు తమ షోరూంలను విస్తరించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. టెక్స్‌టైల్ రిటైల్‌లో పేరు గాంచిన బ్రాండ్‌గా గుర్తింపు పొందామని తెలియచేశారు. ప్రత్యేకించి వివాహ సేకరణలో అత్యుత్తమ ధరలకు అద్భుతమైన షాపింగ్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ షాపూర్ మాల్‌లో వినియోగదారుల కోసం ప్రదర్శించేందుకు 4 లక్షల కంటే ఎక్కువ తాజా వెడ్డింగ్ కలెక్షన్‌లను కలిగి ఉన్నామని వివరించారు. ప్రారంభ ప్రమోషన్‌గా తాము అన్ని రకాల వివాహ సేకరణలపై వీవర్స్ అసోసియేషన్ ధరలకే అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనలో కంచి, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి, గద్వాల్, వెంకటగిరి, బనారస్, జైపూర్, కేరళ నుండి చక్కటి డిజైన్లను ప్రదర్శిస్తున్నామని తెలిపారు.



శనివారం షాపూర్ నగర్‌లో మంగళగౌరీ సిల్క్స్ షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న నటి అనుపమాపరమేశ్వరన్

# లైఫ్ ఇన్సూరెన్స్ బలవంతంగా అంటగట్టొద్దు

### కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఖాతాదారులకు లైఫ్ ఇన్సూరెన్స్ (బీమా) పాలసీలు బలవంతంగాత అంటగట్టొద్దని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అవసరం ఉన్నా లేకపోయినా ఖాతాదారులకు బీమా పాలసీలు ఇస్తున్న బ్యాంకులు, బీమా కంపెనీల తీరును తప్పు పట్టింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర ఆర్థిక సేవల శాఖ అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ)లు, బీమా కంపెనీల సింఎండీలకు లేఖ రాసింది. ఇలాంటి మోసపూరిత, అనైతిక పద్ధతులకు చెక్ పెట్టేందుకు స్పష్టమైన విధివిధానాలు అమలు చేయాలని ఆ లేఖలో పేర్కొంది. ప్రధానంగా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో 75 ఏళ్ల పైబడిన ఖాతాదారులకు కూడా బ్యాంకులు, బీమా కంపెనీలు మాయ మాటలు చెప్పి జీవిత బీమా పాలసీలు అంటగడుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని తెలిపింది. దీంతో అవసరం ఉన్నా, లేకపోయినా బీమా పాలసీలు తీసుకోవాల్సి వస్తోందని పేర్కొంది. అదేమంటే పై అధికారుల వత్తిడి వల్లే ఇలా చేయాల్సి వస్తోందని సిబ్బంది చెబుతున్నారని ఆక్షేపించింది.

# మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీలకు ఫైర్ ఎన్‌ఒసి

# జీవో 29ని పెండింగ్‌లో పెడుతూ జీవో 72 జారీ

> రెండేళ్లపాటు అవకాశమిచ్చిన హోం శాఖ
>
> ఇకపై కొనసాగింపు ఉండదని స్పష్టం
>
> ప్రభుత్వ జీవోతో 80వేల మంది విద్యార్థులకు ఊరట

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మిక్స్‌డ్ అక్యుపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలకు మరో రెండేళ్ల పాటు ఫైర్ ఎన్‌వోసీని ఇస్తూ తెలంగాణ రాష్ట్ర హోం శాఖ నిర్ణయం తీసుకుంది. 2020లో జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 29ని అబేయాన్స్‌లో పెడుతున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 72ను హోం శాఖ ముఖ్య కార్యదర్శి శనివారం జారీ చేశారు. దీంతో గత కొద్ది రోజులుగా ఎంతో టెన్షన్ పడుతున్న 432 మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీల యాజమాన్యాలు అందులో చదువు తున్న విద్యార్థులు, వారి తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15మీటర్ల కంటే ఎత్తులో ఉంటూ మిక్స్‌డ్ అక్యుపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు 432 వరకు ఉన్నాయి. వాటికి ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపు ఇవ్వాలంటే అగ్నిమాపక శాఖ నుంచి ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి. ఫైర్ ఎన్‌వోసీ తీసుకోవాలని 2020లో ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే మిక్స్‌డ్ అక్యుపెన్సీ భవనాల్లో కేవలం కాలేజీలే కాకుండా ఇతర ఆఫీసులు కూడా కొనసాగు తున్నాయి. ఈ నేపథ్యంలో వాటికి హోం శాఖ ఫైర్ ఎన్‌వోసీ ఇవ్వడం లేదు. దీంతో గత రెండేళ్లుగా జీవో ఎంఎస్ నంబర్ 29ని అభయన్స్‌లో పెడుతూ ప్రైవేటు జూనయర్ కాలేజీలకు అనుమతులు ఇస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా అదేవిధంగా అనుమతులు ఇవ్వాలని తెలంగాణ న ప్రైవేటు జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ చేసిన విజ్ఞప్తి మేరకు తాము 2022-23 విద్యా సంవత్సరంతోపాటు 2023-24 విద్యా సంవత్సరానికి కూడా జీవో ఎంఎస్ నంబర్ 29ని అభయన్స్‌లో పెడుతూ రెండు సంవత్సరాలకు ఫైర్ ఎన్‌వోసీ ఇస్తూ జీవో ఎంఎస్ నంబర్ 72ను జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మిక్స్‌డ్ అక్యుపెన్సీలో కొనసాగుతున్న 432 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు 2, 3 రోజుల్లో ఇంటర్ బోర్డు అనుమతి ఇచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంస్ నంబర్ 72 మూలంగా సుమారు 80వేల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో వార్షిక పరీక్షలు రాయడానికి అనుమతి లభించనుంది. ప్రభుత్వం మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీలకు రెండేళ్లపాటు అనుమతిస్తూ జీవో జారీ చేయడంతో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.



శనివారం ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

# వీరశైవ లింగాయత్‌లను ఒబిసిలలో చేర్చాలి

### 28న ఛలో ఢిల్లీ, జంతర్ మంతర్ వద్ద ధర్నా

### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలుగా ఉన్న వీరశైవ లింగాయత్‌లను కేంద్రప్రభుత్వం ఓబిసిలలో చేర్చాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం రాష్ట్ర వీరశైవ లింగాయత్ -లింగబలిజ సంఘం గౌరవాధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని కాచిగూడలో నిర్వహించారు. దీనికి ఎంపి ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఈనెల 28న నిర్వహించబోయే ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లింగాయత్‌లను బిసి జాబితాలో చేర్చి 14ఏళ్లు అవుతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఓబిసి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే లింగాయత్‌లు ఉద్యోగ నియామకాలు, కేంద్ర విద్యా సంస్థల్లోని అడ్మిషన్ల వంటి వాటిల్లో అన్యాయం జరుగుతుందన్నారు. దేశం లోనే మొట్టమొదటి సంఘ సంస్కర్త బసవేశ్వరుడని, ఆయన బోధనలు సమాజంలో అంటరానితనాన్ని పారద్రోలాయని చెప్పారు. పాలకులు బిసిలను బిచ్చగాళ్లను చేస్తున్నారని, రాజ్యాధికారం లేని కులాలు బానిసత్వంతో సమా నమన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించపోతే మిలిటెంట్ తరహా ఉద్యమాలను చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు అంటే ఒక్కరోజులోనే ఆమోదిస్తున్నారని కానీ బిసిలు 75 ఏళ్లుగా పోరాటాలుచేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో జాతీయకన్వీనర్ గుజ్జ కృష్ణ,నీలం వెంకటేష్,జిల్లపల్లి అంజి పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 పోస్టులకు డిఎడ్ వారికి అవకాశమివ్వాలి

### తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 పోస్టుల్లో డీఎడ్‌తో డిగ్రీపూర్తి చేసిన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. జూన్ 28, 2011లో జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 45 ద్వారా 2018లో టీఎస్‌పీఎస్‌సీ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2లో బీఎడ్ మరియు డీఎడ్‌తో డిగ్రీ పూర్తి చేసిన వారికి అవకాశం ఇచ్చారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి గుర్తు చేశారు. గత 4 నెలల క్రితం ఏపీలో ఏపీపీఎస్‌సీ కూడా అక్కడి వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. కానీ టీఎస్‌పీఎస్‌సీ శుక్రవారం జారీ చేసిన నోటిఫికేషన్‌లో ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2లో జీవో ఎంఎస్ 45 ద్వారా కేవలం బీఎడ్‌తో డిగ్రీ పూర్తి చేసిన వారికేనని పేర్కొన్నారు. దీనివల్ల సుమారు లక్ష మంది అభ్యర్థులు అవకాశం కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్‌ను సవరించి డీఎడ్‌తో డిగ్రీ పూర్తి చేసిన వారికి అవకాశం కల్పించాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# జనవరి నుండి ఆయిల్‌ఫెడ్ పల్లీల నూనె

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం జనవరి నుండి తెలంగాణ ఆయిల్‌ఫెడ్ పల్లీల నూనెను మార్కెట్‌లోకి విడుదల చేయనుంది. మార్కెట్‌లో ప్రస్తుతం విజయ పల్లిల నూనె ధర లీటరు 180 రూపాయలు ఉండగా, ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో గానుగ పట్టిన పల్లీల నూనె ధరను 280 రూపాయలుగా నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆయిల్‌ఫెడ్ ఒక ప్రకటనలో గానుగ పట్టిన పల్లీల నూనెను జనవరి 1వ తేదీ నుండి వినియోగదారులకు అందుబాటులోకి తేనున్నట్లు ప్రకటించింది. గానుగ నూనెకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నాణ్యమైన పల్లీలతో నూనె తీస్తామని, ఇందుకుగాను హైదరాబాద్‌లోని శివరాంపల్లిలోఉన్న ఆయిల్‌ఫెడ్‌కు చెందిన ఫ్యాక్టరీ, ప్యాకేజీ యూనిట్‌లో ప్రత్యేకించి మిషనరీనిఏర్పాటు చేసినట్లు ఆసంస్థ అధికారులు తెలిపారు.

# క్లాట్-2023 ఫలితాల్లో శ్రీచైతన్య ఐఏఎస్ అకాడెమీ ప్రభంజనం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఉన్న నేషనల్ లా యూనివర్సిటీల్లో 5ఏళ్ళ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ లా ఎంట్రెన్స్ టెస్ట్(క్లాట్)-2023 ఫలితాల్లో శ్రీచైతన్య ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు అత్యధికంగా ఆలిండియా ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో ఆర్ జోషిత 28వ ర్యాంక్, పి జ్యోతి 132వ ర్యాంక్, భూక్యా కార్తీక్ 155వ ర్యాంక్, బి చంద్రశేఖర్ 199వ ర్యాంక్, కె రాహుల్ 252వ ర్యాంక్, వి వెన్నెల 363వ ర్యాంక్, భూక్యా దీపక్ 484వ ర్యాంక్, పి ఆర్ఠాగూర్‌రెడ్డి 710వ ర్యాంక్, పి దిలీష్‌శ్రీ 722వ ర్యాంక్, కె శ్రీహారిక 1903వ ర్యాంక్, ఆర్ మెహర్ కుల్సుమ్ 2401వ ర్యాంక్, ఎం విజయశంకర్ 2847వ ర్యాంక్, ఆర్‌డీ సత్య రేష్మా 3100వ ర్యాంక్ వంటి బెస్ట్ ర్యాంక్స్ తమ విద్యార్థులు సాధించి నల్సార్ వంటి టాప్ యూనివర్సిటీల్లో ప్రవేశాలు పొందే అవకాశాన్ని పొందారని, ఇంకాఎందరో విద్యార్థులు ఈ క్లాట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించారని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్, ఇన్ఫినిటీ లెర్న్ కో- ఫౌండర్ సుష్మ తెలిపారు. సివిల్స్‌తోపాటు క్లాట్, 45 సెంట్రల్ యూనివర్సిటీల్లో డిగ్రీ కోర్సు కోసం నిర్వహించే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్(సీయూఈటీ), ఐఐఎంల్లో 5 సంవత్సరాల ఎంబీఏ కోర్సులో ప్రవేశాల కోసం ఐపీఎం వంటి ప్రతిష్టాత్మకమైన పోటీపరీక్షలకు ఇంటర్‌తోపాటు కెరియర్ ఓరియంటెడ్‌గా ఇంటిగ్రేటెడ్‌శిక్షణఅందిస్తోన్న శ్రీచైతన్య ఐఏఎస్ అకాడమీ పరీక్ష ఏదైనా ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ తమకు తిరుగులేదని నిరూపిస్తుందని వివరిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకమైనక్లాట్ ఫలితాల్లో విజయం సాధించినవిద్యార్థులను,వారి తల్లిదండ్రులను, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్యవిద్యాసంస్థలఅధినేత డాక్టర్‌బీఎస్ రావు అభినందించారు.

# రూ.2 వేల కోట్లకు బాండ్లు జారీ

### 27 బహిరంగ మార్కెట్లో ఈ వేలం

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రిజర్వు బ్యాంకు ద్వారా 2 వేల కోట్ల రూపాయల అప్పు మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం బాండ్లు జారీ చేసింది. ఈబాండ్లను ఈ నెల 27వ తేదీన బహిరంగ మార్కెట్‌లో వేలం వేయనుంది. దీంతోపాటు, జనవరి 1వ తేదీన నాలుగో త్రైమాసికం ప్రారంభం కానున్న నేపథ్యంలో నెల మొదటి రెండు వారాల్లో మరి కొంతమొత్తాన్ని బాండ్ల వేలం ద్వారా సేకరించుకుని రైతు బంధు చెల్లింపు లను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ఆర్థికశాఖ వర్గాలు వెల్లడించాయి. 2022-23ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ 26వేల కోట్ల రూపా యల మేర రాష్ట్రం అప్పులుచేసింది.ప్రస్తుత యాసంగి సీజనుకు సం బంధించి ఈ నెల 28వ తేదీ నుండి రైతు బంధు సాయాన్ని విడుదల చేయనున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా నిధుల సేకరణపై ఆర్థిక శాఖ దృష్టిసారించింది. ఇందులో భాగంగా ప్రస్తుత త్రై మాసికంలో మరో 2 వేల కోట్ల రూపాయలను అప్పు చేసేందుకు సిద్ధమైంది. కాగా ప్రభుత్వ ఖజానాలో అందుబాటులో ఉన్ననిధులతోపాటు, అప్పుల ద్వారా సేకరిం చిన సొమ్ముతో రైతు బంధునిధులను ఆర్థిక శాఖ అధికారులు సర్దుబాటు చేసే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 28వ తేదీన ఒక ఎకరం భూమిఉన్న వారికి నిధుల విడుదలను ప్రారంభించి, రోజుకు ఎకరం చొప్పున పెంచుకుంటూ సంక్రాంతినాటికి రైతుబంధు చెల్లింపులను పూర్తి చేయనున్నారు.

# ఢిల్లీకి చేరిన రాహుల్ యాత్ర

## పాల్గొన్న సోనియా, కమల్‌హాసన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. వేలాదిగా ప్రజలు తరలిరావడంతో పార్టీశ్రేణులకు కొత్త ఉత్సాహం పెరుగుతోంది. శనివారం ఢిల్లీలో నిర్వహించిన భారత్ జోడో యాత్రలో ప్రముఖ రంగాల నిపుణులు కూడా పాల్గొన్నారు. బహుభాషా నటుడు కమల్‌హాసన్ కూడా గాంధీ కుటుంబ ప్రతినిధులతోకలిసి భారత్‌జోడో యాత్రలో పాల్గొన్నారు. ఇతర పార్టీకి సంబంధించిన సీనియర్లు జైరామ్ రమేష్, పవన్‌ఖేరా, భూపీందర్‌సింగ్‌హూడా, కుమారి సెల్జా, రణదీప్ సూర్జేవాలా తదితరులు కూడా జోడోయాత్రలో పాల్గొని హుషారుగా పాదయాత్రనిర్వహించారు. అతకుముందు మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్టీప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాలు కూడా రాహుల్‌తోకలిసి నడిచారు. వరుసగా రెండోపర్యాయం సోనియా గాంధీ జోడోయాత్రలో పాల్గొన్నారు. అక్టోబరులో సోనియా కర్ణాటకలోని మాండ్యలో రాహుల్ పాదయాత్రలో పాల్గొన్న సంగతి తెలిసిందే. సోనియా ప్రియిఆంకలతోపాటు రాబర్ట్ వాద్రా, సోనియా మనుమలు మొత్తం పాదయాత్రలో పాల్గొని ప్రజలకు అభివాదంచేస్తూ నడిచారు. ఫరీదాబాద్‌నుంచి శనివారం ఉదయం యాత్ర ఢిల్లీలోప్రవేశించింది. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అనిల్‌చౌదరి రాహుల్ గాంధీ జోడోయాత్రకు స్వాగతం పలికారు. రాహుల్‌జిందాబాద్ అంటూ నినాదాలుచేస్తూ మదర్‌పూర్ సరిహద్దుల్లో రాహుల్‌కు స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలనుద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ విద్వేషాలనుంచి ప్రేమను పంచేందుకు ప్రజలనుంచి ప్రేమాభిమానాలు మరింతగా పొందేందుకు ఈ జోడోయాత్ర కొనసాగుతున్నదని, విద్వేష రాజకీయాలను పారద్రోలేందుకు దేశ ప్రజలను ఐక్యంచేసేందుకు ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. నిజమైన హిందూస్థాన్ నినాదం ప్రజల్లోకి బలంగా తీసుకువెళతామని, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు విద్వేషాలను వ్యాప్తిచేసాయని, మాపార్టీప్రేమను పంచుతుందని పేర్కొన్నారు. అంతకుముందు ఆరోగ్యమంత్రి మన్సుక్ మాండవీయ రాహుల్‌కు లేఖరాస్తూ కొవిడ్‌ప్రమాణాలు పాటించాలని కోరారు. బిజెపి జన్‌ఆక్రోష్‌యాత్ర, ప్రధానిమోడీ ఇటీవలి ఎన్నికల ప్రచారంలో ఈప్రమాణాలు ఏమయ్యాయని గాంధీ మాండవీయకు గుర్తుచేస్తూ యాత్రను రాజకీయం చేయవద్దని హితవుపలికారు. ప్రతిరాష్ట్రంలోను లక్షలాదిమంది ప్రజలు యాత్రలో చేరారని, విద్వేషాలతోకూడిన మీ ప్రపంచంలో ప్రేమ అభిమానం పంచేందుకే వచ్చామని ప్రతిచోటా తాను చాటిచెప్పినట్లు రాహుల్ వెల్లడించారు. శనివారం నిర్వహించిన యాత్ర సాయంత్రం ఎర్రకోట ప్రాంతంలో ముగిసింది. ఈనెల 16వ తేదీన వందరోజులు పూర్తిచేసుకున్న కాంగ్రెస్ మెగా పాదయాత్ర ఈ ఏడాదిచివరిలో తొమ్మిదిరోజులు బ్రేక్ తర్వాత మళ్లీ ప్రారంభం అవుతుంది. జనవరి 3వ తేదీ ఢిల్లీనుంచే జోడోయాత్ర తిరిగిప్రారంభిస్తారు. జోడోయాత్ర సందర్భంగాట్రాఫిక్ రద్దీపెరిగే అవకాశం ఉండటంతో ఢిల్లీపోలీసులు ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని సూచించారు. ప్రత్యేకించి బాదర్‌పూర్‌నుంచి ఎర్రకోటవరకూ వెళ్లే మార్గాల్లోట్రాఫిక్ రద్దీ భారీగాపెరిగిందని తెలిపారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-13

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్24:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 13 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,286 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5093 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,32,278 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,121మంది కోలుకోగా (99.50శాతం) శనివారం ఐదు గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 54కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో ఏడుగురికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# హైదరాబాద్‌లో బిజెపి పార్లమెంట్ విస్తారక్‌ల శిక్షణ సదస్సు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్24:** హైదరాబాద్‌లో బిజెపి దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ విస్తారక్‌ల శిక్షణ సదస్సు జరగనుంది. ఈ ట్రెనింగ్ సెషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 80 మంది పార్లమెంట్ విస్తారక్‌లు పాల్గొననున్నారు. ఈనెల 28,29 తేదీల్లో శామీర్‌పేటలో ఓ ప్రైవేటు రిసార్ట్సులో విస్తారక్‌ల సదస్సు జరగనుంది. ఈ మీటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పరిశీలించనున్నారు. ఈ కీలక సమావేశాల్లో బిజెపి నేషనల్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ బిఎల్ సంతోష్ పాల్గొంటారు. అలాగే రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జులు సునీల్ బన్సల్, తరుణ్‌చుగ్ కూడా పాల్గొంటారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బిజెపి అడుగులు వేస్తోంది. నార్త్‌తో పాటు సౌత్‌లో పట్టు సాధించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇటీవలే తెలంగాణలో బిజెపి హైకమాండ్ జాతీయ కార్యవర్గ సమావేశాలు నిర్వహించింది. తాజాగా పార్లమెంట్ విస్తారక్‌ల శిక్షణ సదస్సును కూడా తెలంగాణలోనే నిర్వహిస్తోంది.

### పోలీసు కానిస్టేబుళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ

# 27న ఇందిరా పార్కు వద్ద యూత్ కాంగ్రెస్ నిరసన దీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు సమస్యలను తక్షణమే పరిష్కరించి వారి న్యాయపరమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నారు. ఈనెల 27వ తేదిన ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్‌లో ఒక రోజునిరసన దీక్షచేపట్టనున్నారు. తెలంగాణ యువజనకాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణలోని యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు అన్యాయానికి ఆవేదినకు గురవుతున్న పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ అబ్యర్థులు ఈ నిరసన దీక్షలో పాల్గొని యువజన కాంగ్రెస్ తరుపున విజ్ఞపిన చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ ముదిరాజ్ అధ్యక్షతన ఛలో ఇందిరాపార్కు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి హారీష్ వర్ధన్, సాయికిరణ్‌రెడ్డి, సురేష్‌లు పాల్గొన్నారు.

### శబరిమల నుండి తిరిగి వస్తుండగా ప్రమాదం

# 8 మంది అయ్యప్ప భక్తులు మృతి



**తిరువనంతపురం, డిసెంబరు 24:** కేరళలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అయ్యప్ప భక్తులు శబరిమల దర్శనానికి వెళ్లి తిరిగివస్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 8 మంది మరనించారు. ఈ ప్రమాదం ఇడుక్కి జిల్లాలోని కుమలి ప్రాంతంలో జరిగింది. ప్రమాదం కారణంగా 8 మంది చనిపోగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. గాయపడిన ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ప్రమాదానికి గురైన కారులో చిన్నారి సహా మొత్తం 10 మంది ఉన్నారు. తమిళనాడులోని తేని జిల్లా అండిపెట్టి నుంచి పది మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లారు. దర్శనం అనంతరం మళ్లీ స్వగ్రామానికి బయలుదేరారు. తిరుగుప్రయాణంలో తమిళనాడు సరిహద్దులోని లోయర్‌క్యాంప్ వద్ద రాత్రి 11 గంటల సమయంలో వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కుమలి, కంబం రహదారిపై వారి వాహనం అదుపుతప్పి లోయలోకి వెళ్లింది. ముల్లిపెరియార్ డ్యామ్ నుంచి తమిళనాడుకు నీటిని తరలించే పైపులపై ఆ కారు పడిపోయింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. స్పాట్లలో నలుగురు చనిపోయారు. మరో నలుగురు ఆసుపత్రిలో కన్నుమూశారు.

# కేజీ టు పీజీ క్యాంపస్..గంభీరావ్‌పేట్.. వీడియో షేర్ చేసిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్24:** తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలు,కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ విశేష కృషి చేస్తోంది. ప్రతి విద్యార్థిని ఉన్నత విద్యావంతుడిగా మార్చాలన్న లక్ష్యంతో అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యావ్యస్థను అమలు చేస్తోందని అమలు చేస్తోంది. ఒకే క్యాంపస్‌లో కేజీ టు పీజీ ఉండేలా చర్యలు తీసుకుంటోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. తెలంగాణలో మారుతున్న విద్యా రంగాన్ని మీకు పరిచయం చేస్తున్నానని కెటిఆర్ పేర్కొన్నారు. ఇది గంభీరావుపేటలోని కేజీ టు పీజీ క్యాంపస్ అని వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇలాంటి వసతులతో కేజీ టు పీజీ విద్యావ్యవస్థను నెలకొల్పడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు వీడియోలో పేర్కొన్నారు. మన ఊరు-మన బడి పథకంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని గాంభీరావ్‌పేటలో కేజీ టు పీజీ క్యాంపస్‌ను అన్ని రకాల వసతులతో తీర్చిదిద్దబడింది. అంగన్‌వాడీ కేంద్రం,ప్రీ ప్రైమరీ స్కూల్,హైస్కూల్,జూనియర్ కాలేజీ,డిగ్రీ కాలేజీని ఆరు ఎకరాల్లో నిర్మించారు. ఈ విద్యాలయంలో 3,500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ మీడియంలో పాఠాలను బోధిస్తున్నారు. ప్రీ ప్రైమరీ,ప్రైమరీ స్కూల్ 250 మంది విద్యార్థులతో విజయవంతంగా కొనసాగుతోంది మొత్తం 90 తరగతి గదులతో పాటు కంప్యూటర్,సైన్స్ ల్యాబ్,లైబ్రరీ,స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. వెయ్యి మంది విద్యార్థులకు సరిపడ డైనింగ్ హాల్ ఉంది. ఫిఫా ప్రమాణాలతో కలిగిన ఆస్ట్రో టర్ఫ్ మైదానాన్ని 44 వేల చదరపు అడుగుల్లో నిర్మించారు. ఫుట్ బాల్,క్రికెట్,వాలీబాల్,కబడ్డీతో పాటు అథ్లెటిక్స్‌కు సంబంధించిన స్టేడియంలను కూడా ఏర్పాటు చేశారు.

# స్కూళ్లలో వచ్చే యేడాదినుంచే సర్వైకల్ కేన్సర్ వ్యాక్సిన్ ఉచిత పంపిణీ



న్యూఢిల్లీ, డిసెంబరు 24: ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇండియాలో కూడా ఈ సంఖ్య గణనీయంగా ఉంది. వివిధ రకాల క్యాన్సర్లు శరీరాన్ని దెబ్బతీస్తాయి. ఆధునిక వైద్యం అందుబాటులో ఉన్నా, క్యాన్సర్‌ను పూర్తిగా కట్టడి చేయకపోతున్నారు. ఇలాంటి ప్రాణాంతకమైన కాన్సర్లలో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ లేదా సర్వైకల్ క్యాన్సర్ ఒకటి. హ్యూమన్ పాపిలోమా వైరస్ కారణంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వస్తుంది. అయితే దీన్ని కట్టడి చేయడానికి తాజాగా అందుబాటులోకి వచ్చిన వ్యాక్సిన్‌ను వచ్చే ఏడాది నుంచి పాఠశాలల్లో విద్యార్థినులకు ఉచితంగా ఇవ్వనున్నారు. సర్వైకల్ క్యాన్సర్‌ను నిర్మూలించేందుకు సీరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఇటీవల సర్వావ్యాక్ వ్యాక్సిన్‌ను డెవలప్ చేసింది. ఇది తక్కువ ధరకే లభిస్తుంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ నుండి కాపాడుతుంది. అయితే దేశవ్యాప్త ఇమ్యునైజేషన్ డ్రైవ్‌లో భాగంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న 9 నుంచి 14 సంవత్సరాల వయసుగల ఆడపిల్లలకు ఈ సర్వావ్యాక్ వ్యాక్సిన్‌ను వచ్చే సంవత్సరం మధ్య నుంచి ఉచితంగా అందిస్తామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాక్సిన్ ఖరీదు ఎక్కువైనప్పటికీ, దేశవ్యాప్తంగా నిర్దేశించిన వయసు పిల్లలందరికీ దీన్ని ఉచితంగా అందిస్తామనం ప్రకటించారు. అన్ని పాఠశాలల్లోని విద్యార్థినులకు ఈ వ్యాక్సిన్లు అందించాలని మంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో సర్వైకల్ క్యాన్సర్ పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వారికి తెలియజేయాలని కేంద్ర విద్యాశాఖ సెక్రటరీ సంజయ్‌కుమార్, ఆరోగ్యశాఖ సెక్రటరీ రాజేష్ భూషణ్ అన్ని రాష్ట్రాలకు లేఖ రాశారు. ముందుగా 5 నుంచి 10 తరగతుల విద్యార్థినులకు ఈ వ్యాక్సిన్‌ను అందిస్తామని తెలిపారు. నలుగురు కేబినెట్ మంత్రులతో కలసి సుభాష్ సర్కార్ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడీ సర్కార్ 2014లో అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల ఆరోగ్యభద్రత కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

దేశంలో కొవిడ్ నాలుగో వేవ్ కేసులు మొదలవుతున్న సందర్భంగా దానికి ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 2020 నుండి 2022 వరకు దేశవ్యాప్తంగా 3388 టెస్టింగ్ లేబరేటరీ డెవలప్ చేసినట్లు తెలిపారు. దేశంలోని ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజలకు ఇమ్యూనిటీ పెంచేందుకు తీసుకువచ్చిన ఆయుష్మాన్ భారత్, మిషన్ ఇంద్రధనుష్ వంటి స్కీముల గురించి తెలియజేశారు. దేశంలో 16 నూతన ఎఐఐఎంఎస్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# తల్లిభాష రక్షణకు సంఘటితం కండి

## విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల సదస్సులో వక్తలు

### చరిత్రను తెలుగులో బోధించాలి : మండలి, పలు తీర్మానాలు ఆమోదించిన మహాసభలు

**విజయవాడ, డిసెంబరు24, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ఉనికికి ప్రమాదం ఏర్పడుతున్న ప్రస్తుత తరుణంలో విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, రచయితలు, మేధావులు సంఘటితంగా మాతృభాషా ప్రచారోద్యమం నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగుకు అంతర్జాతీయ ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో రాష్ట్రీయవిద్యావ్యవస్థలో మాతృభాషను క్రమంగా కనుమరుగు చేసే చర్యలను గట్టిగా ప్రతిఘటించాలని వారు కోరారు. విజయవాడలోని రాజరాజ నరేంద్రుని (సిద్దార్ధ కళాశాల ఆడిటోరియం) సభా ప్రాంగణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల 5వ మహాసభల్లో వివిధ సదస్సుల్లో వారు ప్రసంగించారు. సభల మలి రోజు



ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో మలి రోజు తొలి సదస్సులో ప్రసంగిస్తున్న మాజీ ఐపిఎస్ అధికారి వివి లక్ష్మీనారాయణ

ఆదికవి నన్నయ్యవేదికపై తొలి సదస్సు విహారి సభాధ్యక్షతన జరిగింది. విశ్రాంత ఐపిఎస్ అధికారి వివి లక్ష్మీనారాయణ "మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర అనే అంశంపై మాట్లాడుతూ భాష ప్రాధాన్యతను రచయితలు గుర్తించాలన్నారు. ప్రజల్లోకి భాషకున్న విలువను వివరిస్తూ రచనలు చేయాలన్నారు. ఆచార్య అప్పాజోశ్యుల సత్యనారాయణ,డాక్టర్ బిఎస్‌రాములు, వి.లక్ష్మణరెడ్డి, ఎబి వెంకటేశ్వరరావు, ఆచార్య పరిమి నరసింహం, డాక్టర్ నాగులపల్లి భాస్కరరావు, హాస్య బ్రహ్మ శంకరనారాయణ, వెలిమళ్ళ జగన్నాథ్, నీలం దయానంద రాజులు ఆత్మీయ అతిధులుగా సింహప్రసాద్, డాక్టర్ కేతవరపు రాజ్యశ్రీ,రేపాక రఘునందన్,పెద్దింటి అశోక్ కుమార్, డాక్టర్ ఎం.ఎన్,బృంద. డాక్టర్ కోయి కోటేశ్వరరావు, గంధంసుబ్బారావు, ముక్కాల కూర్మా రావుల, డాక్టర్ పి,సుబ్బారావు డాక్టర్ నిదానకవి నిశ్చలలు వక్తలుగా ఆహ్వానితులుగా ఉన్నారు. సదస్సులో ఆయా వక్తలు సామాజికం మార్పు తీసుకుని వచ్చే దిశలో రచనలు సాగాలన్నారు. ఎదైనా సందర్భోచిత రచన మాతృభాషలో జరిగితేనే విషయం ప్రజల్లో చైతన్యం వస్తుందన్నారు. విదేశీ ప్రతినిధుల సదస్సులో తెలుగు భాషను ఆధునిక సాంకేతికత అనుగుణంగా నవీనకరించాలనే అంశంపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. తానా ప్రపంచ సాహిత్యవేదిక అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర ఉద్వేగంగా మాట్లాడుతూ మాతృభాషపై పట్టు ఉంటేనే ఏ భాషలోనైనా ప్రావీణ్యం సాధించవచ్చునన్నారు, ఇప్పుడు అనుసరిస్తున్న విధానాల కారణంగా మన పిల్లలను మాతృభాషకు దూరం చేస్తున్నామన్నారు. అంతే కాకుండా ఆంగ్లం, తెలుగు రానివారుగా మారుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం తెలుగు నేర్చుకున్నా ఉపయోగం లేదనేలా అందరిలో ఒక అపోహ బలీయమవుతుందన్నారు. ఆంగ్లం రాకపోతే ఉద్యోగాలు రావనే వాదనకు కట్టిపెట్టాలన్నారు. తెలుగుకు ఇతర భాషలు,దేశాల వాళ్ళు ఎంతో గౌరవం ఇస్తుంటే, ఈ గడ్డపై పుట్టిన వాళ్లుగా మనమేమి చేస్తున్నామన్నది ప్రశ్నించుకోవాలన్నారు. అమెరికాలో పిల్లలకు తెలుగుభాషా సంస్కృతిని నేర్పిస్తున్నామన్నారు. లావు అంజయ్య చౌదరి ప్రవాసాంధ్రులు తెలుగును అత్యంత గౌరవభావంతో చూస్తున్నారన్నారు. మాతృభాష పట్ల నేటి తరం యువత ఆసక్తిని చూపిస్తున్నారన్నారు. వెంకట్‌ఆర్ యార్లగడ్డ,మురి వెన్నం, సునీత్ పాంత్రా, రవి పొట్లూరి, శ్రీనివాసరావు కాంద్రు, సతీష్‌కుమార్ వేమూరి, వెంకట(రాజ), పొనుగోలు సుబ్బారావు, డాక్టర్ ఉమా ఆరమండ్ల, టాగూర్ మలినేని, శ్రీనివాస్ కూరట్ల జోగేశ్వరరావు పెద్దిబోయినలు సభలో మాట్లాడుతూ మాతృభాషోద్యమం జరగాలన్నారు. కిలారు ముద్దుకృష్ణ, శ్రీనివాస్ చిగురుమళ్ల సమన్వయకర్తలుగా వ్యవహ రించారు. ఇదే వేదికపై జరిగిన మహిళా ప్రతినిధుల సదస్సులో వాడుకలో తెలుగుభాషకు అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చే దిశలో గృహిణీలు కీలకంగా వ్యవహరించాలని వక్తలు అభిప్రాయపడ్డారు,భాషను పరిరక్షించుకునే ఉద్యమంలో వారు శక్తివంచనలేని దిశలో వ్యవహరించాలన్నారు. రచయిత్రులు,కవయిత్రులు తమ సాహిత్యంలో మాతృభాష పదాలకు అవకాశం ఎక్కువ కల్పించాలన్నారు. డాక్టర్ తుర్లపాటి రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రచయిత్రి చిల్లర భవాని దేవి ముఖ్యఅతిధిగా,డాక్టర్ ఇరువని మాధవి,నాగమ్మ పూలే ,డాక్టర్ సగిలి సుధారాణి, డాక్టర్ కావూరి సత్యవతి, కరెడ్ల సుశీల,బోగరాజు సూర్యలక్ష్మి, డాక్టర్ కొణిదెల శోభ,భవానీ లీలావతమ్మ. యూస్సీ కెవి కుమారి లక్ష్మీవరపు సుజాత, కొమాండురు విజయభాను, ఉయ్యూరు అనసూయ,చింతా లక్ష్మీసుజాతలు వక్తలు ఈ సదస్సుకు ఆహ్వానితులుగా ఉన్నారు. అనుసరణగా జరిగిన రాష్ట్రేతర ప్రతినిధుల సదస్సు కేంద్రం అమలు చేస్తున్న జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా మాతృభాషకు గౌరవాన్ని ఇవ్వాలన్నారు. ప్రాథమిక విద్యా స్థాయిలో మాతృభాషను కనుమరుగు చేసే ప్రయత్నం మంచిది కాదని సదస్సులో ముఖ్య ప్రసంగీకులు వ్యాఖ్యానించారు. పీవీపీ ప్రసాద్(అహ్మాదాబాద్) అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రాళ్ళపల్లి సుందరరావు(ఖర్గపూర్) ముఖ్యఅతిధిగా, లంక సీత(న్యూఢిల్లీ), ఈ వీర్రాజు, సేతుపతి కలకత్తా, సేతుపతి ఆదినారాయణ భువనేశ్వర్, ఎంఎస్ రామసా వ్మి హోసూరు,మాధవీలత బళ్ళారి, ఎన్‌ఎన్ మూర్తి మైసూరు, జక్కని గంగాధర్,ముంబై, డిఎస్‌వి ఎస్ రామశర్మ బెంగుళూరు,ఏవీ సీతారామయ్య హోసూరు,గడ్డం దేవీప్రసాద్ బెంగుళూరు,ప్రభల జానకి న్యూఢిల్లీలు ఈ సదస్సుకు ఆహ్వానితులుగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణగా ఆముక్త మాల్యద నృత్యరూపకం ప్రదర్శించారు,ఈ రూపకం ఆద్యంతం ఆకట్టుకుంది. కెవి సత్యనారాయణ బృందం ఈ నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. నందమూరి తారక రామారావు వేదికపైజరిగిన సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సుకు చలనచిత్ర ధర్శకుల సి,ఉమామహే శ్వరరావు, ముఖ్యఅతిధిగా అక్కిరాజు సుందర రామకృష్ణ. వడ్డేపలి ఓల్ల కృష్ణ, నాట్యరుషి సప్పా దుర్గా ప్రసాద్‌లు ఆత్మీయ అతిధులుగా ఆహ్వానించారు. కందిమళ్ల సాంబశివరావు,డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు,స్వతంత్ర భారతీ రమేష్,డాక్టర్ పివికృష్ణ,డాక్టర్ వేలూరి సుమిత్ర పార్ధసారధి, గోవిందు సురేంద్ర,డాక్టర్ వ్యాకరణం వెంకటరావు, టీవీ. పత్తి ఓబులయ్య. పత్తిపాటి సుభాషిణి.మున్నంగి రాజకుమారి, మానేపల్లి నరసింహచారి, డాక్టర్‌కుమార్ నాయక్, మార్ని జానకీరామ చౌదరి.వైవిఎల్‌ఎన్ శాస్త్రి,నూకతోటి శరత్‌బాబు, రామతీర్ధ,ఎస్ అబ్దుల్ అజీజ్,శ్రీధర్ గోపిశెట్టి, తురగా సూర్యారావు, గత్తం వెంకటేశ్వరరావు తదితరులు ఆహ్వానితులుగా ఉన్నారు. డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ అధ్యక్షతన ఈ సభ జరిగింది. చరిత్రరంగంపై ఈమని శివనాగిరెడ్డి, వకుళాభరణం రామకృష్ణ,తవరం వెంకటేశ్వరరావు, కొపర్తి వెంక ట రమణమూర్తి,జి,సురేంద్ర, కొంపల్లి సుందర్, మొవ్వశ్రీనివాసరెడ్డి,ఎండీ సిలార్‌లు ఆహ్వానితులుగా ఉన్నారు. వైజ్ఞానిక రంగ ప్రతినిధుల సదస్సుకు జంపా కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన వహించారు. కొండామోహన్ ముఖ్య అతిధిగా ఆత్మీయ అతి ధులుగా అంగర వర ప్రసాద్, డాక్టర్ కొగంటి ఉషారాణిలు, వక్తలుగా బొల్లజాన్ మార్టిన్, డాక్టర్ ఎస్.సత్యప్రసాద్,ఎంవిఆర్ కృష్ణాజీ,వాగుమూడి లక్ష్మీ రాఘవరావు తదితరులు ఈ సదస్సులో వక్తలుగా వ్యవహరించారు. శనివారం సభలు ముగింపు రోజున సందడి వాతా వరణం కన్పించింది. పీవీ నరసింహారావు వేదికపై యువకవులు తమ గళంవిప్పారు. ఎన్టీఆర్ వేదికపై జరిగిన మారుతున్న సామాజిక పరిస్థితులు, తెలుగు కవితసదస్సులో డాక్టర్ రావి రంగారావు అధ్యక్షోపన్యాసం చేస్తూ కవిత్వంపై రూ.కోట్లు సంపాదించ వచ్చునన్నారు. ఇందుకు సామాజిక మాధ్యమాలను సరిగ్గా ఉపయోగించు కోవాలన్నారు. ఈ సదస్సులె రామాచంద్రమౌళి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పెబ్బిలి హైమవతి,డాక్టర్ లగడపాటి సంగయ్య తదితరులు ప్రసంగించారు. మాతృభాషాభి మానంతో భాషా సంస్కృ తుల పరిరక్షకులుగా తెలుగువారంతా తెలుగును వర్ధిల్ల చేయాలని, శతక పద్యాలు, సూక్తులు, జాతీయాలు, సామెతలు వంటివి పిల్లలకు నేర్పించాలన్నారు.

# విద్యా రంగంలో ప్రపంచానికి భారత్ మార్గదర్శి

### సోషల్ సైన్స్ నుంచి సోలార్ సైన్స్ వరకూ మనల్నే అనుసరిస్తున్నారు ః ప్రధాని మోడీ

**రాజ్‌కోట్:** విద్యా రంగంలో ప్రపంచ దేశాలకు భారత్ మార్గదర్శిగా నిలుస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆత్మతత్వం నుంచి పరమాత్మ తత్వం వరకు, ఆధ్యాత్మికత నుంచి ఆయుర్వేదం వరకు, సోషల్ సైన్స్ నుంచి సోలార్ సైన్స్ వరకు..ఇలా అన్నింటా ప్రపంచ దేశాలు భారత్‌ను అనుసరిస్తున్నాయని ప్రధాని అన్నారు. లింగ సమానత్వం అనేది తెరమీదికి



రాకముందే భారత మహిళలు, పురుషులతో పోటీ పడ్డారని ప్రధాని అన్నారు. అప్పటి గురుకులాలు గార్గి, మైత్రేయిలాంటి మహిళా పండితులను చర్చల్లో భాగం చేసి, లింగ సమానత్వంపై ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశాయని ప్రధాని గుర్తు చేశారు. ఇతర దేశాలు, రాజ్యాలు వారి రాజవంశాలతో గుర్తింపు పొందగా..భారత్ మాత్రం గురుకులాల ద్వారా గుర్తింపు పొందిందన్నారు. రాజ్‌కోట్‌లోని శ్రీస్వామి నారాయణ్ గురుకుల్ 75వ అమృత మహోత్సవాల సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రసంగించారు.

కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా జాతీయ విద్యా విధానం(ఎన్‌ఇపి)ని తీసుకొచ్చిందని ప్రధాని గుర్తు చేశారు. భారత్ గత వైభవాన్ని తీసుకు వచ్చేందుకు గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదని ప్రధాని అన్నారు. గురుకుల విద్యా విధానాన్ని ప్రధాని ప్రశంసించారు. నలందా, తక్షశిల విశ్వవిద్యాలయాలు భారత దేశ వైభవానికి పర్యాయపదాలని ప్రధాని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు భారత జీవన విధానంలో భాగమని ప్రధాని అన్నారు. విద్యారంగంలో దేశం కోల్పోయిన గత వైభవాన్ని పునరుద్ధరిం చేందుకు సాధువులు, ఆధ్యాత్మికవేత్తలు ఎంతగానో కృషి చేశారని ప్రధాని తెలిపారు. దేశఉజ్వల భవిష్యత్ కోసంవిద్యాసంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయని ప్రధాని కొనియాడారు. 2014 తర్వాత దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల సంఖ్య 65 శాతం పెరిగిందన్నారు. ఐఐటి, ఐఐఐటి,ఐఐఎంలాంటి ఉన్నత విద్యా సంస్థలను కూడా పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేశామని ప్రధాని తెలిపారు.



# అనాథ చిన్నారులను ఎత్తుకెళ్లిన రష్యా దళాలు

**కీవ్, డిసెంబర్ 24 :** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా సైనికుల దారుణాలు ఒకటొకటిగా వెలుగు చూస్తున్నాయి. ఉక్రెయిన్‌లోని అనాథ శరణాలయాల నుంచి చిన్నారులను ఎత్తుకెళుతున్న ఘటనకు సంబంధించిన సిసిటివి ఫుటేజ్ ఆధారాలను అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. వారిని రష్యాకు తరలించి తమ దేశం తరఫున పోరాడేలా శిక్షణ ఇస్తున్నట్లు ఆ కథనం పేర్కొంది. ఖేర్సన్ ప్రాంతం నుంచి రష్యా దళాలు వెనక్కి వెళ్లే సమయంలో 97మంది అనాథ చిన్నారులను ఎత్తుకెళ్లారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. 2014లో డాన్‌బాస్ ప్రాంతంలో అంతర్యుద్ధం సమయంలోనూ ఇలాగే అనాథ చిన్నారులను ఎత్తుకెళ్లారని తెలుస్తోంది. వారిని రష్యా మిలిటరీ స్కూల్‌లో చేర్చి తమకు అనుకూలంగా శిక్షణ ఇచ్చి..రష్యా తరఫున పోరాడేలా వారిని తయారు చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఇప్పుడు కూడా అదే వ్యూహంతో ఖేర్సన్‌లోని అనాథ చిన్నారులను ఎత్తుకెళ్లినట్లు భావిస్తున్నారు.

స్టెపాన్వికా ప్రాంతంలోని ఓ అనాథాశ్రమం డైరెక్టర్ వొలొదిమిర్ సహైదక్ ఈ అంశంపై మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు.' 2014లో జరిగిన దారుణాన్ని మేం చూశాం. అలాంటి పరిస్థితి మళ్లీ తలెత్తకూడదని మేం పలు ప్రయత్నాలు చేశాం. అందులో భాగంగా వారికి చిక్కకుండా పిల్లలందరినీ దాచిపెట్టాం. స్థానికులు కూడా మాకు సాయం చేశారు. ఒక్కో ఇంట్లో నలుగురైదుగురు పిల్లలను దాచిపెట్టాం. ఓసారి రష్యా సీక్రెట్ పోలీసులు మా ఆశ్రమంలోకి వచ్చారు. అప్పుడు వారికి పిల్లలెవరూ కనిపించకపోవడంతో ఆశ్రమంలోని సిసిటివి ఫుటేజీలు, కంప్యూటర్లను తీసుకెళ్లారు. మొత్తానికి వారి నుంచి మేం మా పిల్లలను కాపాడుకున్నాం' అని సహైదక్ తెలిపారు. ఈ ప్రాంతం మినహా ఖేర్సన్‌లోని మిగతా ప్రాంతాల నుంచి అనేకమంది చిన్నారులను రష్యా దళాలు పట్టుకెళ్లాయని మీడియా కథనం.



# రష్యా వృద్ధుల కేంద్రంలో అగ్ని ప్రమాదం:22మంది మృతి

**మాస్కో, డిసెంబర్ 24:** రష్యాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సైబీరియా ప్రాంతం కెమెరోవో నగరంలోని ఓ వృద్ధుల సంరక్షణ కేంద్రంలో మంటలు చెలరేగి 22మంది మృతి చెందారు. మరో ఆరుగురు గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. వృద్ధుల సంరక్షణ కేంద్రంలోని రెండో అంతస్థు మంటల దాటికి కాలి బూడిదైందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత మంటలు చెలరేగాయని, శనివారం తెల్లవారుజామున అదుపులోకి వచ్చాయని సిబ్బంది వెల్లడించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేపట్టిన కమిటీ..సంరక్షణ కేంద్రాన్ని ఎలాంటి అనుమతులు లేకుండానే నడుపుతున్నట్లు గుర్తించింది. కాగా, ఈ ప్రమాదానికి కారణాలేమిటనేది ఇంకా తెలియదని అధికారులంటున్నారు. వెచ్చదనం కోసంఏర్పాటు చేసిన హీటింగ్ స్టవ్ ఆకస్మికంగా పేలడం వల్ల మంటలు అంటుకున్నాయని ప్రాథమికంగా భావిస్తున్నారు. 2018లోనూ ఇదేనగరంలో అగ్ని ప్రమాదం జరిగి 64మంది మృతి చెందారు.

# జనవరి 26 నుంచి ప్రియాంక యాత్ర మొదలు: హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలని ప్రియాంక తపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రియాంకగాంధీలో ఇందిరాగాంధీ రక్తం ఉందని,ఆమె అడుగు జాడల్లో నడుస్తుందన్నారు. జనవరి 26 నుంచి ప్రియాంక గాంధీ యాత్ర మొదలవుతుందన్నారు. కోకాపేటలో ఎకరం రూ.40కోట్లు అమ్ముడుపోతుందని, కానీ పేదల భూములు ప్రభుత్వం లాగేసుకుంటుందని, పేదలకు న్యాయం జరగాలని, పేదలకు భూములు తిరిగి ఇవ్వాలన్నారు. కోకాపేట నుంచి కీసర దయాల్ వరకు పాదయాత్ర చేస్తానని తెలిపారు. పదవులు రాలేదని నేతలు పార్టీ మారితే నష్టమని, అందుకే వరిజనల్ కాంగ్రెస్ న్యాయం చేయాలని దిగ్విజయ్‌ను కోరినట్లు విహెచ్ వెల్లడించారు.

# 'హరిహర వీరమల్లు'లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్



భారతీయ సినిమాలో అత్యంత ప్రతిష్టాత్మకగా రూపొందుతున్న చిత్రాల్లో 'హరిహర వీరమల్లు' ఒకటి. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, నిధి అగర్వాల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంగానో ఎదురు చూస్తున్నారు. ఎంతో ప్రతిభగల క్రిష్ జాగర్ల మూడి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎఎం రత్నం సమర్పణలో మెగాసూర్య ప్రొడక్షన్ పతాకంపై భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పాన్‌ఇండియా మూవీ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలకానుంది.. ఎఎం రత్నం ఈచిత్రాన్ని అద్భుతమైన చిత్రంగా అందించటానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ఇపుడు మరో అదనపు ఆకర్షణ తోడైంది.. ప్రముఖ హిందీ నటుడు బాబీ డియోల్ శనివారం ఈచిత్రంలో అధికారికంగా చేరారు. మొఘల్ చక్రవరి ఔరంగజేబు పాత్ర పోషిస్తున్న ఆయన ..చిత్రీకరణలో పాల్గొనటానికి హైదరాబాద్‌కు వచ్చారు. కీలక షెడ్యూల్ కోసం ప్రముఖ డిజైన్ తోట తరణి 17వ శతాబ్దానికి చెందిన భారీ దర్బార్ సెట్‌ను రూపొందించారు. పవన్‌కల్యాణ్, బాబీ డియోల్ మధ్య వచ్చే కీలక సన్నివేశాలను ఈ దర్బార్‌లో చిత్రీకరించనున్నారు. బాబీ డియోల్ కు ఘన స్వాగ తం పలుకుతూ హరిహర వీరమల్లు టీం ఒక ప్రత్యేక వీడియోను విడుదలచేసింది.. అందులో ఆయన లుక్ ఆకట్టుకుంటోంది..ఈచిత్రానికి సంబంధించి మరిన్ని విశేషాలుత్వరలో వెల్లడిచేయనున్నారు.

# మోహన్‌లాల్ కొత్త చిత్రం




అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న తరుణంలో కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ నూతన చిత్రంన్యూ ఏజ్ డైరెక్టర్ లీజోజోస్ పెల్లిసరీ దర్శకత్వంలో రూపొంద నుంది.. ఈచిత్రం మీద ఎన్నో అంచనాలు న్నాయి.. గత కొన్ని రోజులుగా చిత్ర టైటిల్‌కు సంబంధించి రకరకాల వార్తలతో మేకర్స్ ఆసక్తి రేకెత్తించారు. ఎట్టకేలకు టైటిల్‌ను మలైకొట్టై వలిబన్ గా ప్రకటించారు. మోహన్‌లాల్, లిజోజోస్ పెల్లిసెరి కాంబినేషన్ మాద సినీ ప్రియులకు మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.. మోహన్ లాల్ ఎంత గొప్ప నటుడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. లీజోకూడ విభిన్న కథాంశంతో కూడ చిత్రాలతో మనిషి మనస్త త్వాలను భిన్న కోణంలో ఆవిష్కరిస్తూ తన కంటూ ఒక ప్రత్యేకమైన శైలిని సొంతం చేసుకున్న దర్శకుడు.. వీరిద్దరి కలయికలో చిత్రం అంటే అంచనాలు తారాస్థాయిలో ఉండటం సహజం...ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా చిత్రం ఉండబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. జనవరి నుంచిచిత్రీకరణ ప్రారంభం కానున్న ఈచిత్రం షూటింగ్ దాదాపు రాజస్థాన్‌లోనే జరుపుకోనుంది.మోహన్‌లా ఇందులో రెజ్లర్‌గా నటించనున్నారు.

# అజయ్ కతుర్వార్ అజయ్ గాడు నుంచి కైకు మామా.. ర్యాప్ సాంగ్

యంగ్ నటుడు అజయ్ కతుర్వార్ ఇదివరకే అద్భుతమైన నటనతోప్రేక్షకులను ఆకట్టుకున్నారు.. ఆయన పనిచేసిన చిన్న సినిమాలన్నింటిలోనూ ఆయన నటనకు మంచి పేరుసాధించారు.. విశ్వక్ సినిమా తర్వాత, అజయ్ కతుర్వార్ తన రాబోతయే చిత్రంతో ప్రేక్షకులను ఉత్తేజపరిచేందుకు సిద్ధమయ్యారు. ఆన ఇటీవల తన తదుపరి అజయ్‌గాడు టీజర్‌తో ఆడియెన్స్‌ను ఆకట్టు కున్నారు. దీనిక అందరి నుంచి విశేష స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ ఈచిత్రంలోని మొదటిసింగిల్‌తో అందరినీ ఆనందపరి చారు.. కైకు మామ అనే ర్యాప్ సాంగ్‌ను విడుదల చేశారు. సుమంత్ బట్టు సంగీతం అందించారు. అజయ్ కతుర్వార్ దర్శకత్వం వహించారు చందనా కొప్పిశెట్టి సహకారంతో అజయ్‌కుమార్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై స్వయంగా నిర్మించారు. అందాల భామలు భానుశ్రీ, శ్వేతా మెహతా హీరోయిన్లుగా నటించారు.




# కళ్యాణ్‌రామ్ హీరోగాయిన్‌గా ఆషికా రంగనాథ్



ప్రముఖ నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ రీసెంట్‌గా 'బింబిసార'చిత్రంలో సూపర్ డూపర్ హిట్ అందు కున్నారు. ఈ భారీ విజయం తర్వాత ఆయన డెబ్యూ దర్శకుడు రాజేందర్‌రెడ్డితో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్ బ్యానర్‌పై రూపొందుతున్న అమిగోస్ అనే చిత్రంలో నటిస్తున్నారు. స్నేహితు డిని సూచించటానికి ఉపయోగించే స్పానిష్ పదం అమిగోస్‌ను టైటిల్‌గా పెట్టటం వెనుక కారణ మేంటా? అనేది అందరిలో క్యూరియాసిటీని పెంచింది.. అలాగే విడుదలైన కళ్యాణ్‌రామ్ లుక్ ,టైటిల్ పోస్టర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. అందులో కళ్యాణ్‌రామ్ మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కన్పించను న్నారనే విషయాన్ని ఆ పోస్టర్ ద్వారా రివీల్ చేశారు. ఈచిత్రంలో హీరోయిన్‌గా నటి స్తున్న అషికా రంగనాథ్ లుక్ పోస్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేసింది.. ఈచిత్రంలో ఆమె ఇషిక అనే రోల్‌లో కన్పించ నుంది.. క్యూట్ లుక్స్‌తో ఆషికా రంగనాథ్ ఆకట్టుకుం టోంది.. అమిగోస్ నిర్మాణం ఫైనల్ దశకు చేరు కుంది. ఈసినిమాను వచ్చే ఏడాది ఫిబ్ర వరి 10న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# 'వీరసింహారెడ్డి' థర్డ్ సింగిల్ మా బావ మనోభావాలు..

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కు తున్న చిత్రం వీరసింహారెడ్డి. వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి విడుదలకు సిద్ధమవు తోంది.. ఇప్పటికే వీరసింహారెడ్డి అల్బమ్ బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది.. టాప్ ఫామ్‌లో ఉనన థమన్ సంగీతం అందసిస్తునానరు. ఈచిత్రంలోని ఫస్ట్‌సాంగ్ జైబాలయ్య,సెకండ్ సింగిల్ సుగుణ సుందరి హిట్స్‌గా నిలిచాయి.. ఇపుడు ది సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ఇది ఇయర్.. మా బావ మనోభావాల దెబ్బతిన్నాయి అనే పాటతో వచ్చారు మేకర్స్.. ఇలాంటి పాటలను మంచి అనుభవం కోసం పెద్ద స్క్రీన్‌పై చూడాలి. అందుకే పాటను సంధ్య 35 ఎంఎంలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. భారీగా హాజరైన అభిమానుతోనే పాటను విడుదల చేశారు. ఈ పాటలో బాలయ్య మాస్ డ్యాన్స్ మూవ్స్‌తో మెస్మరైజ్ చేశారు.. సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌లో దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, జనవరి 12 నుంచి థియేటర్‌లో జై బాలయ్య అనే నినాదం మోగుతూనే ఉంటుం దన్నారు. ఇపుడు చూసిన సాంగ్ శాంపిల్ మాత్రమే అన్నారు. జనవరి 12న ఈచిత్రం వస్తోందన్నారు. కార్యక్రమంలో నిర్మాత వై.రవిశంకర్, డివోపి రిషి పంజాబీ తదితరులు మాట్లాడారు. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తునాన్నరు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరిస్తున్నచివరి పాట మినహా సినిమా షూటింగ్ పూర్తయింది..





న్యూ ఫొటోలుక్ తమన్నా భాటియా

# 'వినరో భాగ్యము విష్ణు కథ' ఫస్ట్ సింగిల్

మెగాప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్నసినిమా వినరో భాగ్యము విష్ణు కథ.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యంగ్ హీరోకిరణ్ అబ్బవరం హీరోగానటిస్తున్నారు. కిరణ్ సరసన కశ్మీర పర్దేశీ నటిస్తోంది.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రంతో మురళీ కిశోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ మూవీనుంచి ఫస్ట్ సింగిల్ సాంగ్‌ను కళాతపస్వి కె.విశ్వనాధ్ చేతులమీదుగా విడుదలచేశారు.. వాసవ సుహాన అనే పాటను రిలీజ్ చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన

**మాస్ మహారాజా రవితేజ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. కమర్షియల్ మేకర్ త్రినాధరావునక్కిన దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో రవితేజ సరసన శ్రీలీల నటిస్తోంది.. నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌గ్రాండ్‌గా నిర్మించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. డిసెంబర్ 23న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు వచ్చింది. అన్నివర్గాలప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది .ఈ సందర్భంగా నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

ధమాకా చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ చేసింనందుకు ప్రేక్షకులకుధన్యవాదాలు. ఈసందర్భంగా చాలా ఆనందంగాఉంది.. మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది..ఈ ప్రాజెక్టు గురించి చెప్పాలంటే దర్శకుడు త్రినాధరావు,రచయిత ప్రసన్న కథ చెప్పారు. ఇది రవితేజ గారికి బాగుంటుందని అనుకున్నాం.. రవితేజగారికి నచ్చింది.. తర్వాత కథపై పనిచేయటం మొదలుపెట్టాం.. కోవిడ్ తర్వాత సెట్స్‌పైకి తీసు కొచ్చాం... పీపుల్స్ మీడియాపై గతంలో వెంకీమామ సినిమాను కూడ ఇదే బడ్జెట్‌లోనే చేశాం.. ఈచిత్రంలో పాటల కోసం భారీ సెట్స్ వేశాం.. ధమాకాలోసాంగ్స్ ప్రధానమైనవి.. పాటలన్నీఅద్భుతంగా వచ్చాయి..



**-'ధమాకా' నిర్మాత టీజీ విశ్వప్రసాద్**

రవితేజగారు శ్రీలీల డ్యాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. ప్రేక్షకుల స్పందన అద్భుతంగా ఉంది.. ఎక్స్‌టార్డినరీగా ఎంజాయ్ చేశారు. బి,సి సెంటర్ల నుంచి స్పందన మేం ఊహించాం.. మల్టీప్లెక్స్ ఆడియెన్స్ నుంచి మేం ఊహించిన దానికంటే ట్రెమండస్ స్పందన వస్తోంది.. రవితేజగారు ఎక్స్‌టార్డినరీ పర్సన్.. మల్టిపుల్ సినిమాలుచేస్తున్నప్పటికీ షెడ్యూల్ వారీగా చాలా కంఫర్టబుల్‌గా పనిచేశాం.. ముమ్మందు రవితేజగారితోకొన్ని ప్రాజెక్టులు ప్లాన్‌చేస్తున్నాం.. ఫ్యామిలీ ఆడియెన్స్ చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారు.. ఇది కంప్లీట్ మాస్ ఎంటర్‌టైనర్..రవితేజగారి ఎనర్జీని పూర్తిగా ఎక్స్‌ప్లోర్ చేస్తూ చేసిన మూవీ.. అలాగే ఎవరూ ఊహించని ట్విస్ట్ కూడ ఉంది.. సినిమాలో ప్రతిఎలిమెంట్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఒక ఫ్యాక్టరీ మోడల్‌లో పనిచేయాలనే ఉద్దేశ్యంతోనే పీపుల్ మీడియా ఫ్యాక్టరీని మొదలుపెట్టాం.. కంటిన్యూస్ సినిమాలు నిర్మిస్తున్నాం.. డిఫరెంట్ కంటెంట్‌తో మంచి లైనప్ ఉంది.. నాగశౌర్య -శ్రీనివాస్ అవసరాల 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి' గోపీచంద్-శ్రీవాస్ కాంబినేషన్‌లో 'రామబాణం' అలాగే లావణ్య త్రిపాఠితో ఒకప్రాజెక్టు ఉంది. తర్వాత పెద్ద చిత్రాలున్నాయి. త్వరలోనే ప్రకటిస్తాం.

# మహేష్, భూమిక చిత్రం ప్రారంభం

మహేష్, భూమిక హీరో హీరోయిన్లుగా సిహెచ్ సుజాత నిర్మాతగా సజ్జా కుమార్ దర్శకుడిగా పరిచయం అవుతునన చిత్రాన్ని గోల్డెన్ సినీ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1 షూటింగ్ హైదరాబాద్ టెంపుల్ లో ప్రారంభమైంది.. ఈసందర్భం గా ప్రొడ్యూసర్ సుజాత మాట్లాడుతూ, మా బ్యానర్ గోల్డెన్ క్రియేషన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా చిత్రాన్ని ప్రారంభించటం జరిగిం దన్నారు. డైరెక్టర్ కుమార్ చెప్పిన కథ నచ్చి ఈచిత్రాన్ని తియ్యాలి అని ఈసినిమా చేస్తున్నామన్నారు. డైరెక్టర్ కుమార్ మాట్లా డుతూ, నాకు ఈ అవకాశం వచ్చిన మా ప్రొడ్యూసర్ సుజాత గారికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ శోభన్‌బాబు విలయల్ ఫిలిమ్స్ థామస్, థాల్‌గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయనని అన్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ రామరాజు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ శోభన్ బాబు, విలయిల్ ఫిలిప్స్ థామస్ తదితరులు మాట్లాడారు. జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు.



# చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రంగా 'కిడ'

ప్రముఖ నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ చిత్రం 'కిడ'కు అరుదైన గౌరవం లభించింది.. గోవాలో జరిగిన ఇఫీ (ఇండియన్‌ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా) లోని పనోరమాలో చిత్రాన్ని ప్రదర్శించిన సంగతి తెలిసిందే. తాజాగా 20వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రంగా 'కిడ' కు పురస్కారం అందజేశ్వారు. నిర్మాత రవికిశోర్, దర్శ కుడు ఆర్‌ఏ వెంకట్‌లకు అవార్డుతోపాటు రివార్డుగా ఇద్దరికీ చెరో రూ.లక్షను ఈ వేడుకలో అందజేశారు. ఈచిత్రంలో నటించిన పూరాము ఉత్తమ నటుడు పురస్కారం అందుకోవట ం విశేషం..



## 10వ పాశురం



నోత్తుచ్చువర్క్కమ్ పుగుగిన్ఱ అమ్మనాయ్!
మాత్తముమ్ తారారో వాశల్ తిఱవాదార్
నాత్త త్తుళాయ్‌ముడి నారాయణన్, నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్ పుణ్ణియనాల్, పణ్డొరునాళ్,
కూత్తత్తిన్ వాయ్‌వీళ్న్ద కుమ్భకరణనుమ్
తోత్తమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో
ఆత్త అనన్దలుడై యాయ్! అరుంగలమే!
తేత్తమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్!



**పదవ పాట**

మంచినోము నోచి, స్వర్గఫలముల దోచన
గొల్లభామలందు గొప్పదానవమ్మ
అతిశయమ్ము వీడి అరుదెంచవమ్మ
మనసార మా తోటి మాటలాడమ్మ
కుంభకర్ణుడు ఓడి నిదురనీకిచ్చెనా?
అతినిద్ర పోతగున అతనినే మించి
శ్రీకృష్ణుదాచిన ఓ చిన్నదానా
పట్టి ఇచ్చెను తులసి పరిమళాలు
మా గొప్ప గోష్ఠికి మణివినీవమ్మ
పరిశుభ్రముగ వచ్చి తలుపు తెరువమ్మా!

**భావం:** ఇంకొక గోపిక ముందుగానే నోమునోచినది. సుఖానుభవము పొందుచున్నది. తలుపులు తెరవకపోయినను మాతో మాట్లాడరాదా, నిదురలో నీచే ఓడిపోయినందుకు కుంభకర్ణుడు తన సొత్తు అయిన గాఢనిదురను నీకు కప్పంగా ఇచ్చాడా? అధికమైన నిదురమత్తును వదులు, మైకము వీడు అని గోపికను మందలిస్తున్నారు. తులసీమాలల అలంకరణతో, కిరీటముగల నారాయణుడు, పుణ్యస్వరూపుడు అయిన కృష్ణుణ్ణి మంగళాశాసనములు పాడిన 'పర'యను వాయిద్యమును మనకిచ్చును. మాకందరకు మణిరత్నం లాంటి దానివి అని పొగుడుతూ త్వరగా వచ్చి తలుపు తీయవమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను కోరుతున్నారు. **ఫలం:** అన్ని కష్టాలు తీరుట కొరకు. ❑

**చెలి చిట్కా**

గులాబ్‌జామూన్‌పాకం మిగిలిపే అందులో కాసిన బ్రెడ్డు ముక్కలు వేయండి. పాకం వృథా కాదు.. కొత్త వంటకం రెడీ!

# క్రిస్మస్ ఆరాధన



**నేడు** క్రిస్మస్ పండుగ. క్రిస్మస్ అంటే తండ్రి అయిన దేవుడిని, కుమారుడైన యేసుక్రీస్తును ఆత్మతోను, సత్యముతో ఆరాధించాలి. ఆర్భాటాలతోను, అల్లరితో కూడిన ఆటపాటలతో ఆరాధించడం కాదనే సత్యాన్ని గ్రహించాలి. ఇటీవల కాలంలో క్రిస్మస్ అంటే చాలా ఆర్భాటాలతో జరుగుతున్నాయి. అన్యులకు మనకు ఏమాత్రం తేడాలేని విధంగా పండుగను జరుపుకోవడం విచారకరం. దేవుడేమో తననే ఆరాధించాలని కోరుతుంటే మనమేమో అల్లరితో కూడిన ఆటపాటలతో దేవుడిని ఆరాధించాలని చూస్తున్నాం. ప్రభువు జన్మించినప్పుడు బేత్లెహేంలో ఎలాంటి సందడి లేదు, పశువుల పాకలో ఆర్భాటాలు లేవు. ఒక కన్యక బిడ్డను కంటే ఆమె బహుశ ఎంతో తిరస్కారాన్ని, భయాన్ని అనుభవించి ఉండవచ్చు. అందుకే ప్రభువు దూత మరియకు యోసేపుకు ప్రధానం చేయబడి, యోసేపు ఆమెను రహస్యంగా వదిలేయాలని భావించినప్పుడు ఆమెను చేర్చుకొనుటకు భయపడవద్దని ఆజ్ఞాపించాడు. లోకరక్షకుడు జన్మించడం బట్టి జ్ఞానులు, పశువుల కాపరులు మాత్రమే ఆయన వద్దకు వచ్చి, శిశువైన యేసును ఆరాధించారు. ఒకవైపు హేరోదు యేసు ప్రభువును హతమార్చేందుకు ప్రయత్నిస్తుంటే యోసేపు మరియ, శిశువును తీసుకుని ఐగుప్తుకు పారిపోయారు. మరెక్కడ సందడి ఉంది? యోసేపు ప్రాణభయంతో మరియను, శిశువును తీసుకెళ్లాడు. వారెంతో ఒత్తిడిని, భయాన్ని అనుభవించి ఉండవచ్చు.

'అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది, అది ఇప్పుడును ఇచ్చేయున్నది, తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు (వెదకుచున్నాడు). దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను' (యోహాను 4:23,24).



### క్రిస్మస్ స్టార్

తూర్పు దేశపు జ్ఞానులు యేసుప్రభువును ఆరాధించేందుకు బేత్లెహేముకు వచ్చారు. కానీ ప్రభువు ఉన్న స్థలం వారికి తెలియక, హేరోదును సంప్రదించినప్పుడు వారికి ఆకాశంలో నక్షత్రం దారి చూపింది. జ్ఞానులను ప్రభువు చెంతకు నడిపేందుకు నక్షత్రం దారి చూపినట్లుగా మన ఆరాధన విధానం కూడా ఉండాలి. అందుకే మనం ఇండ్లపై స్టార్‌ను అలంకరించుకుంటున్నాం. స్టార్ అలంకరణ కాదు, ప్రభువు చెంతకు నడిపే మార్గదర్శిగా ఉండాలి. మనతోపాటు ఇతరులు వచ్చి, దేవుడిని ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ ఆరాధన. యేసుప్రభువు మనల్ని రక్షించేందుకు ఈలోకానికి రావాల్సిన అవసరం ఏర్పడింది. మనల్ని రక్షించేందుకు మాత్రమే జన్మించాడు. బైబిల్‌లో ప్రభువు శిష్యులైన పేతురు, యోహాను, పౌలు వీరెవరూ ఆయన జన్మదిన పండుగను ఆచరించినట్లుగా లేదు. అయితే లోకరక్షకుడు జన్మించడం నిజంగా మనందరికీ ఆనందమే. ఆ సంతోషాన్ని ఆస్వాదించాల్సిందే. కానీ ఆచారాలు, సంప్రదాల పేరుతో రక్షకుడి రక్షణను విస్మరిస్తున్నాం.



### యేసును చూడాలి శాంటాక్లాజ్‌ను కాదు..

ఈ సీజన్‌లో అత్యధికంగా వ్యాపారస్తులు తమ లాభాలను పండించుకునేందుకు బైబిల్‌లో లేనివాటిని మన వాడుకలోకి తెచ్చి, మనల్ని నిజమైన దేవుడిని ఆరాధించేందుకు బదులుగా క్రిస్మస్ ట్రీ, శాంటాక్లాజ్ వంటివాటికి ప్రాధాన్యతనిస్తున్నారు. ఏ షాపింగ్ మాల్స్ వద్ద చూసినా ట్రీ, శాంటాక్లాజ్‌లే దర్శనమిస్తారు. మన ఆరాధన సత్యంతో ఉండాలే తప్ప పద్ధతులు, ఆచారాలతో కాదు. యేసుప్రభువు కంటే శాంటాక్లాజ్ పాపులర్ అయిపోయాడు. అసలు క్రిస్మస్ అంటే హంగామా అంతా ఈయనదే ఉంటుంది. ఇదెంతో విచారకరం.

### 'ఎక్స్ మాస్' కాదు, 'క్రిస్మస్'..

'క్రిస్మస్' అంటే క్రైస్ట్+మాస్. దేవుడిని ఆరాధించడం. 'ఎక్స్' అనే పదం ఇటీవల కాలంలో విరివిగా కనిపిస్తున్నది. అసలు ఎక్స్ అంటే తెలియని దాని గురించి మనం మాట్లాడేటప్పుడు 'ఎక్స్' అని ఉపయోగిస్తాం. ఎక్స్‌మాస్ అంటే తెలియని దేవుడిని కాదు మనం ఆరాధించేంది. 'క్రీస్తు' ను మాత్రమే మనం ఆరాధిస్తాం కాబట్టి 'క్రైస్'+'మాస్' ని కలిపి క్రిస్మస్ అంటున్నాం. మన కోసం ప్రాణం పెట్టిన దేవుడిని ఆరాధిస్తున్నామే తప్ప తెలియని దేవుడిని కాదు. కాబట్టి పొరపాటున కూడా మనం 'ఎక్స్‌మాస్' అని అనకూడదు. 'క్రిస్మస్' అని పిలవాలి. ఆదివారం మనం క్రమం తప్పకుండా చర్చికి వెళ్లి, ప్రభువును ఆరాధించాలి. కానీ క్రిస్మస్ రోజు మాత్రమే చాలామంది చర్చికి వస్తారు. ఈస్టర్, క్రిస్మస్ ఈ రెండు పండుగల్లో చర్చిలు భక్తులతో నిండిపోతాయి. మన భక్తి సంవత్సరానికి రెండురోజులు మాత్రమే చర్చికి వచ్చేలా ఉండకూడదు. దేవుడిని ప్రతిరోజూ, ప్రతి ఆదివారం ఆరాధించాలి. ఇలాంటివారే క్రిస్మస్ ఆనందాన్ని ఆస్వాదించగలరు. ఏదిఏమైనా ఈ సీజన్‌లో మనందరం నిజరక్షకుడు లోక రక్షకుడు అయిన యేసుక్రీస్తు జన్మదినం మనందరికి ఆనంద దినం. ఆయనతో పెనవేసుకుని, మనస్ఫూర్తిగా ప్రభువును స్తుతిందాం.

-పోసిపో శామ్యూల్

# చిన్నారుల తిండిలో జాగ్రత్తలు



**తాజా పండ్లు, కూరగాయలతో చక్కటి ఆరోగ్యం మన సొంతమవుతుందని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. వాటి నుంచి మనకు అందే పోషకాలు.. అనారోగ్యాన్ని మన దరి చేరనీయకుండా కాపాడతాయి. అయితే చిన్నారులకు వాటిని పెట్టే విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలంటున్నారు పోషకాహార నిపుణులు. ముఖ్యంగా కొన్ని పళ్లు, కూరగాయలను కలిపి ఒకేసారి సలాడ్‌గా పిల్లలకు అందించకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే అవి విషతుల్యంగా మారి చిన్నారులకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందట! అయితే వేటిని వేటితో కలిపి చిన్నారులకు అంఇంచకూడదో ఓసారి తెలుసుకుందాం..**

**వీటిని కలపకూడదు..** కమలాఫలం, క్యారట్: ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల చిన్నారుల్లో గుండెలో మంట, వికారంగా అనిపించడం, మూత్రవ్యవస్థకు సంబంధించిన సమస్యలు తలెత్తుతాయి. కొన్ని సందర్భాల్లో వీటి ముప్పు పెరిగే అవకాశం కూడా ఉంది.



**బొప్పాయి, నిమ్మ :..** వీటిని కలిపి తినడం వల్ల హెమోగ్లోబిన్ విచ్చిన్నమయ్యే అవకాశం ఉంటుంది. ఫలితంగా చిన్నారులు ఎనీమియాకు గురి కావచ్చు. ఇది వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. కాబట్టి ఈ రెండింటినీ కలిపి చిన్నారులకు పెట్టకపోవడం ఉత్తమం.

**జామ, అరటి :** చిన్నారులకు కలిపి పెట్టకూడని పండ్లలో జామ, అరటి కూడా ఉన్నాయి. వీటిని ఒకే సమయంలో తినడం వల్ల చిన్నారుల్లో జీర్ణకోశ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. తలనొప్పి, కడుపునొప్పి, వికారంగా కూడా అనిపించవచ్చు. కొన్ని సందర్భాల్లో ఎసిడోసిస్ (రక్తం, ఇతర శరీర కణజాలాల్లో ఆమ్ల స్థాయులు పెరగడం) బారిన పడే అవకాశాలూ లేకపోలేదు.

**వీటిని పాలతో కలిపి ఇవ్వొద్దు..** చిన్నారులకు ఈ రెండింటినీ ఒకేసారి ఆహారంగా ఇస్తే.. వారిలో జీర్ణ సంబంధమైన సమస్యలు తలెత్తుతాయి. కమలాఫలమే కాదు. దాన్నుంచి తీసిన రసాన్ని కూడా పాలు తాగిన వెంటనే లేదా అంతకు ముదు ఇవ్వకూడదు.

**ఫైనాపిల్, పాలు...** ఫైనాపిల్ ఉండే బ్రోమిలైన్ అనే పదార్థం పాలతో కలిసినప్పుడు ఆ మిశ్రమం విషపూరితంగా మారుతుంది. దీని కారణంగా తలనొప్పి, కడుపునొప్పి వస్తాయి. అలాగే జీర్ణకోశ సంబంధిత సమస్య ఉత్పన్నమవుతుంది. వాంతులు కూడా అవుతాయి. కొన్ని సందర్భాల్లో ఇది ఇన్ఫెక్షన్లకు లేదా డయేరియా వంటి సమస్యలకు దారి తీయవచ్చు.

**కూరగాయలతో కలపకూడదు....** కొంతమంది సలాడ్లను కూరగాయలు, పండ్లు కలిపి తయారుచేస్తుంటారు. ఇలాంటివి పెద్దలు తింటే ఫర్వాలేదు కానీ చిన్నారులకు పెట్టడం వల్ల వారిలో జీర్ణసంబంధమైన సమస్యలు ఎదురయ్యే అవకాశముందని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. ఎందుకంటే పండ్లలో ఉండే చక్కెరల కారణంగా కూరగాయలు సరిగ్గా జీర్ణమవ్వవు. ఫలితంగా జీర్ణవ్యవస్థకు ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఆహారం సరిగా అరగని కారణంగా చిన్నారులో కడుపునొప్పి కూడా వస్తుంది.

**వీటిని తినొచ్చు....** 1. ఒకే రకమైన స్వభావం ఉండే పండ్లను కలిపి ఆహారంగా అందించడం ద్వారా చిన్నారుల్లో జీ్ణసంబంధ సమస్యలు, ఇతర అనారోగ్యాలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చు. 2. పిచ్, యాపిల్, తర్బూజా, పుచ్చ, ఫిగ్, ఖర్జూరం వంటి స్వీట్ ఫ్రైట్ రకానికి చెందిన పండ్లను కలిపి తినొచ్చు. ❑

# క్రిస్మస్ అద్దాల బిస్కెట్లు



క్రిస్మస్, కొత్త సంవత్సరాల హడావుడి కదా? అందుకే చాలా ఇళ్లలో ఇప్పట్నుంచే కుకీస్, కేకుల హడావుడి మొదలవుతుంది. ఈ సారి మామూలు కుకీస్‌కి బదులు ఈ గ్లాస్ కుకీలని ప్రయత్నించండి. అరె చూడ్డానికి కూడా అచ్చంగా మధ్యలో రంగురంగుల గ్లాస్‌లని అమర్చినట్టుగా ఉన్నాయి కదా? అవి గ్లాసులు కాదు. క్యాండీలని కరిగించి అలా చేస్తారు. క్రిస్మస్ ట్రీకి తగిలించడానికి ఈ గ్లాస్‌కుకీస్‌ని తయారుచేస్తు సంబరపడుతున్నారు.







# ఉసిరి - పల్లీ పచ్చడి



**కావలసిన పదార్థాలు:**

ఉసిరికాయలు (పెద్దవి): ఆరు, పల్లీలు : పావుకప్పు, పచ్చిమిర్చి : ఆరు, జీలకర్ర: టీస్పూను, మినపప్పు: టీస్పూను, వెల్లుల్లిరెబ్బలు : నాలుగు, ఉప్పు: తగినంత, పసుపు : చిటికెడు, ఇంగువ : కొద్దిగా, కరివేపాకు : 4 రెబ్బలు, నూనె : 2 టీస్పూన్లు, పోపుకోసం : ఎండుమిర్చి : ఒకటి, మినపప్పు , పచ్చిసెనగపప్పు, జీలకర్ర, టీస్పూను చొప్పున.

**తయారు చేసే విధానం :**

- ముందుగా పల్లీలను నూనె లేకుండా వేయించి తీయాలి.
- ఉసిరికాయల్ని ఉడికించి గింజలు తీసేయాలి, పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చి, జీలకర్ర వేసి వేయించాలి. ఇప్పుడు ఉడికించిన ఉసిరికాయ ముక్కలు, వేయించిన పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు, పసుపు, వెల్లుల్లి, వేయించిన పల్లీలు.. అన్నీ మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. చిన్నపాన్‌లో నూనె వేసి కాగాక పోపు సామాన్లు వేసి పచ్చడిలో కలపాలి. ఇది అన్నంలోకి ఎంతో రుచిగా ఉంటుంది. ❑



# క్రిస్మస్ చెట్టు ఎలా పెంచాలి


ఆనందనానికి పచ్చదనానికి ప్రతీక క్రిస్మస్ చెట్టు. సాధారణంగా కొనిఫెర్ జాతికి చెందిన మొక్కలను క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ ట్రీలుగా అలంకరిస్తారు. ఎందుకంటే ఈ రకమైన మొక్కలు ఏడాది పొడుగునా పచ్చగానే కనిపిస్తాయి. వీటిని ఉపయోగించడం వల్ల వాటిలాగే మన జీవితం కూడా ఎప్పటికీ పచ్చగానే ఉంటుందని చాలామంది భావిస్తారు. క్రిస్మస్ సందర్భంగా ఈ చెట్టును అందంగా అలంకరిస్తారు. ఈ చెట్టుకు ఎప్పుడూ ఇవ్వడం ఎప్పుడు తీసుకోవడం తెలీదని భావిస్తారు. ఇటీవలి కాలంలో ఆర్టిఫిషియల్ చెట్టు ఎక్కువగా కనిపిస్తున్నాయి.. గార్డెనింగ్ పట్ల మక్కువ ఉన్న వాళ్లు ఈ సమయంలో కొత్త మొక్కల్ని కొని వాటిని అలంకరించుకుంటూ ఉంటారు. మరి, క్రిస్మస్ ట్రీని ఎలా పెంచుకోవాలో చూద్దామా?

**నాటుకోవడం ఇలా...** సైజును బట్టి ఈ మొక్కను పెంచడానికి మూడు నుంచి నాలుగు అడుగుల స్థలం అవసరమవుతుంది. అదే కుండీ అయితే కొంచెం పెద్ద సైజు కుండీ ఎంచుకుంటే ఎక్కువ కాలం అందులోనే ఉంచడానికి వీలుగా ఉంటుంది. అయితే ఈ మొక్కను పెట్టే ప్రదేశం మరీ ఎక్కువ ఎండ తగలని బలమైన గాలి రాని చోటు అయి ఉండేలా చూసుకోవాలి. మొక్కను తెచ్చి నాటుకునే ముందు మట్టి మొత్తం మెత్తగా ఉండేలా చూసుకోవాలి. ఈ మొక్కకు ఉన్న రూట్ బాల్ మీద కనీసం నాలుగు అంగుళా మట్టి ఉండేలా గుంతను తవ్వి అందులో మొక్కను నాటుకోవాలి. నాటుకునే ముందు రూట్ బాల్ చుట్టూ ఉన్న సన్నని వేళ్లను కట్‌చేసినాటుకోవాలి. తర్వాత ఎక్కడా ఖాళీ లేకుండా నాలుగు అంగుళాల మందంలో మట్టి కప్పి తర్వాత నీళ్లు పోయడం వల్ల మట్టి సెట్ అవుతుంది. తర్వాత మీద గోనెసంచి లేదా గడ్డి వేసి దాని తడుపుతూ ఉండాలి. ఈ మొక్క వేళ్లదగ్గర ఎప్పుడూ తడిగా ఉండేలా చూసుకోవాలి.

**చీడపీడలు ఎక్కువే...** ఎప్పుడూ తడిగానే ఉంటుంది కాబట్టి ఈ మొక్కలకు చీడపీడలు కూడా ఎక్కువగా ఆశిస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు హెర్బిసైడ్లు ఉపయోగిస్తూ ఉండాలి. సహజసిద్ధంగా చీడపిడలను నివారించ వేపనూనె, వేపపిండి లాంటివి కూడా ఉపయోగించవచ్చు. తడిదనం ఉండటం వల్ల మొక్క చుట్టూ రకరకాల పిచ్చి మొక్కలు పెరిగే అవకాశం ఉంటుంది. వీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ మొక్కకు ప్రతి సంవత్సర వసంతకాలంలో ఎరువులు వేయడం వల్ల బాగా పెరుగుతుంది. ఎప్పటికప్పుడు ప్రూన్ చేసుకోవడం వల్ల సరైనషేప్‌లో పెంచుకోవచ్చు. ❑



21 చుక్కలు
11 చుక్కల వరకు
మధ్య చుక్కలు



పి. బిందు మాధవి
అనంతపల్లి
తూ.గోదారి జిల్లా



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

ఆట

# రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్య మలుపు

## 45/4 పరుగులతో మ్యాచ్ ముగించిన భారత్




**మీర్పూర్:** బంగ్లాదేశ్ భారత్‌జట్లమధ్య జరుగుతున్న రెండో టెస్టు అనూహ్య మలుపు తిరిగింది. 144 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌మూడో రోజు ఆటముగిసే సమయానికి 37 పరుగులకే నాలుగు వికెట్లునష్టపోయింది. భారత్ విజయంకోసం వందపరుగులుకావాలి. బంగ్లాదేశ్ విజయానికి ఆరువికెట్లు అవసరం. మ్యాచ్‌ను తేలిగ్గా వదులుకోబోమని బంగ్లాజట్టు మరోసారి నిరూపించింది. ఏకపక్షంగా సాగుతున్న మ్యాచ్‌ను బ్యాట్,బంతితోరాణించి మలుపుతిప్పింది. భారత్ విజయావకాశాలను సంక్లిష్టంచేసింది. బంగ్లాజట్టు ఆరు వికెట్లు కోల్పోయిన సమయానికి కేవలం 26 పరుగుల ఆధిక్యంతో ఉంది. మరో 25 పరుగులలోపే ఆలౌట్ అవుతుందని భావించిన తరుణంలో నూరుల్ 31, లిట్టన్‌దాస్ 73 పరుగులతో ఎదురుదాడిచేసారు. తమ జట్టుకు 144పరుగుల ఆధిక్యం తెచ్చారు.భారత జట్టుమరోసారి తన బలహీనతలు బైటపెట్టింది. బంగ్లాజట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 231పరుగులుచేసి ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్ 227 పరుగులను కలుపుకుని భారత్‌కు 144పరుగుల లక్ష్యం నిర్దేశించింది. మొదటి ఇన్నింగ్స్‌లో దాటిగా ఆడి 314 పరుగులుచేసిన భారత్ ఈ స్వల్పలక్ష్యాన్ని ఇట్టేఛేదిస్తుందని అభిమానులు భావించగా మూడోరోజు చివరి సెషన్‌లో బంగ్లాదేశ్ స్పిన్నర్లు మరోసారి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. 12 పరుగులకే భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. 37 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. భారత టాప్ ఆర్డర్‌లో కెఎల్‌రాహుల్ రెండు, ఛతేశ్వర్‌పుజారా ఆరు,శుభ్‌మన్‌గిల్ ఏడు, కోహ్లీ ఒకే ఒక్కపరుగుతో తక్కువస్కోరుచేసి పెవిలియన్‌చేరారు. మూడోరోజు ఆటనిలిచేసమయానికి భారత నాలుగు వికెట్ల నష్టానికి 45 పరుగులుచేసింది. భారత్ విజయానికి మరో 100 పరుగులుచేయాలి. బంగ్లా విజయానికి మరో ఆరువికెట్లు అవసరం అవుతాయి. సమయంతో నిమిత్తంలేదని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. రెండురోజుల ఆటమిగిలి ఉంది. స్పిన్నర్లకు అనుకూలంగా మారిన పిచ్‌పై ఏంజరగనుందో ఇక నాలుగోరోజు వరకూ వేచి చూడాల్సిందే. బ్యాటింగ్‌లోపదోన్నతి పొందిన అక్షర్‌పటేల్ 26 పరుగులు చేసాడు. ప్రస్తుత ఒనైట్‌వాచ్‌మన్‌గా వచ్చిన జయదేవ్ ఉనద్కత్ మూడుపరుగులుచేసి అక్షర్‌తోపాటు క్రీజులో ఉన్నాడు. బంగ్లా బౌలర్లలో మెహిదీ హాసన్ మిరాజ్ మూడు వికెట్లు తీస్తే షకీబ్ అల్‌హాసన్ ఒక వికెట్‌తీసాడు.

# పాక్ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా ఆఫ్రిదీ



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు సంచలన నిర్ణయాలు ప్రకటిస్తోంది. జాతీయ జట్టును ఎంపికచేసే సెలక్షన్‌కమిటీకి మాజీ సారథి స్టార్ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిదీని ఛైర్మన్‌గా నియమిస్తున్నట్లు వెల్లడించింది. ఈనెల 26నుంచి కివీస్‌తో జరిగే టెస్టుసిరీస్‌నుంచి ఈ సెలక్షన్‌కమిటీ సేవలు అందుబాటులోకి వస్తాయని బోర్డు వెల్లడించింది. అంతకుముందు స్వదేశంలోజరిగిన రెండు టెస్టుసిరీస్‌లను పాకిస్థాన్ ఓడిపోయింది. తాజాగా ఇంగ్లండ్‌చేతిలో వైట్‌వాష్‌కు గురయింది. ఇంగ్లండ్ సిరీస్ తర్వాతనే పిసిబిఛైర్మన్ రమీజ్‌రజాపై వేటువేసారు. ఆతనిస్థానంలో నజమ్‌సేథీని నియమించారు. మరో 14 మంది పిసిబి బోర్డును పర్యవేక్షిస్తారు. వరస ఓటములతో పాకిస్థాన్‌జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌రేసునుంచి కూడా తప్పుకుంది. దీనితో కొత్తసెలక్షన్ కమిటీ తప్పదని పిసిబి ప్రకటించింది.

ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఆఫ్రిదీ నియమించగా అబ్దుల్‌రజాక్, రావ్ ఇఫ్తికర్ అంజుమ్ కమిటీ సభ్యులుగా ఉంటారు. హారూన్‌రషీద్ కన్వీనర్‌గా సేవలు అందిస్తారు. శక్తివంతమైన జట్టుగా రూపుదిద్దేందుకు కృషిచేస్తానని ఆఫ్రిదీ వెల్లడించాడు. జట్టుపై అభిమానుల నమ్మకం నిలబెడతానని ఆఫ్రిదీ వెల్లడించారు.

# బెన్‌స్టోక్స్‌కు సిఎస్కే కెప్టెన్సీ?




**చెన్నై:** ఐపిల్ 2023 మినీవేలంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను రూ.16.25 కోట్లకు కొనుగోలుచేసిన చెన్నై సూపర్‌కింగ్స్ ఈసారి ఆజట్టుకు కెప్టెన్ అవుతాడన్న అంచనాలు పెరిగాయి. ఆతనికి కెప్టెన్సీ లక్ష్యంతోనే భారీధరకు కొనుగోలుచేసారని ప్రచారం జరరుగుతోంది. అప్‌కమింగ్‌సీజన్‌లోనే ధోనీ నుంచి స్టోక్స్ కెప్టెన్సీ బాధ్యతలు అందుకోవచ్చని అంచనా. బెన్‌స్టోక్స్ చెన్నై కింగ్స్ కెప్టెన్ అవుతాడని మాజీ ఆల్‌రౌండర్ స్కాట్ స్టైరిస్ అన్నాడు. గతసీజన్‌లోనే ధోనీ కెప్టెన్సీ బాధ్యతలు మరొకరికి అప్పగించాడు. సీజన్ మధ్యలోనేధోనీ పెద్దగా మ్యాచ్‌లు ఆడలేదు. రాబోయే సీజన్‌లోనూ కెప్టెన్సీ అప్పగించేందుకధోనీకి స్టోక్స్‌రూపంలో ఛాన్స్‌వచ్చింది. అదే జరిగితే తదుపరి కెప్టెన్ అవుతాడని స్కాట్ అన్నాడు. గతసీజన్‌లో చెన్నై పగ్గాలను ధోనీ రవీంద్రజడేజాకు అప్పగించాడు. అయితే ఆశించిన పలితాలురాకపోవడంతో సీజన్‌మధ్యలోనే మళ్లీ ధోనీ కెప్టెన్సీ చేపట్టాడు.

టి20 ప్రపంచకప్ టోర్నీలో ఇంగ్లండ్ ఛాంపియన్‌గా నిలవడంతో ఐపిఎల్ వేలంలో ఆదేశ ఆటగాళ్లపై కాసుల వర్షంకురిసింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కరన్ ఏకంగా రూ.18.5 కోట్లతో ఐపిఎల్‌చరిత్రలోనే అత్యధికధర పలికాడు. స్టోక్స్‌కూడా 16.25 కోట్లకు సిఎస్కేపరం అయ్యాడు. ఇంగ్లండ్ టి20 ప్రపంచకప్ సాధనలో స్టోక్స్ కీలకంగా నిలిచాడు.

# ధోనీతో డ్రెస్సింగ్‌రూం పంచుకోనున్న యువక్రికెటర్ షేక్‌రషీద్




**కోచ్చి:** ఐపిఎల్ వేలంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన యువ క్రికెటర్ షేక్‌రషీద్‌ను చెన్నై సూపర్‌కింగ్స్ కొనుగోలు చేసింది. రూ.20 లక్షల ప్రాథమిక ధరకు ఆతడిని రాబట్టింది. 2022 అండర్19 వరల్డ్ కప్‌గెలిచిన భారత్ జట్టుకు రషీద్ వైస్‌కెప్టెన్‌గా ఉన్నాడు. గత ఏడాదే ఐపిఎల్‌లోకి రషీదక్ష వస్తాడని భావించినా వీలుపడలేదు. ఈసారి మాత్రం ధోనీసేన ఆతడిని రాబట్టింది. ఎనిమిది నెలలక్రితం రషీద్‌మాట్లాడుతూ మహేంద్రసింగ్‌దోనీతో డ్రెస్సింగ్‌రూం పంచుకోవడం తన కల అన్నాడు. సిఎస్కేకు ఎంపికయి రషీద్ తన కలను సాకారంచేసుకున్నాడు. తొమ్మిదేళ్ల వయసులోనే అండర్14 క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రషీద్ 2022 అండర్19 వరల్డ్‌కప్ ఫైనల్‌లో అర్థసెంచరీచేసాడు. ఆ టోర్నీలో రషీద్ 201పరుగులుచేసాడు. అక్టోబరులో సయ్యద్‌ముస్తక్ అలీట్రోఫీలో రషీద్ 27 బంతుల్లోనే 37 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. ఈట్రోఫీలోమూడు మ్యాచ్‌లు ఆడిన ఆతడు 56 పరుగులుచేసాడు. విజయ్‌హజారే ట్రోఫీలో ఆడినా అంతగా రాణించలేదు. ఆంధ్రాప్రీమియర్‌లీగ్‌లో కూడా రాయలసీమకింగ్స్‌తరపున రషీద్ ఐదు ఇన్నింగ్స్‌లో 159 పరుగులుచేసాడు. మరో తెలుగు క్రికెటర్ కనుమూరి భగవత్‌వర్మను కూడా సిఎస్కే రూ.20 లక్షలకు ఒనుగోలుచేసింది. ఇప్పటికే అంబటిరాయుడు ఉన్న ఈ జట్టులో ముగ్గురు తెలుగు క్రికెటర్లు చేరారు.

# ఆసీస్‌బోర్డుపై వార్నర్ ఆగ్రహం

## కెప్టెన్సీ బ్యాన్‌పై మానసికవేదన



**మెల్‌బోర్న్:** ఆసీస్ సీనియర్‌క్రికెటర్ డేవిడ్ వార్నర్ శనివారం సొంత బోర్డుక్రికెట్‌ఆస్ట్రేలియాపై విమర్శలు సంధించాడు. కెప్టెన్ అయ్యే అవకాశం లేకుండా లూఫ్‌టైమ్ బ్యాన్ విధించడంపై అప్పీల్‌కువెళ్తే కనీస మద్దతులభించకపోవడం దారుణమని పేర్కొన్నాడు. ఇటీవలే వెస్టిండీస్‌తో ముగిసిన టెస్టుసిరీస్‌లో ఈ అంశం తనను ఎంతో మానసికవేదనకు గురిచేసిందన్నాడు. 2019లో కేప్‌టౌన్‌వేదికగా దక్షిణాఫ్రికాతోజరిగిన టెస్ట్‌మ్యాచ్‌లో బాల్‌ట్యాంపరింగ్ వివాదంలో కెప్టెన్ స్టీవ్‌స్మిత్‌వైస్‌కెప్టెన్ డేవిడ్ వార్నర్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లు కలిసి బాల్‌ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని వారిపై నిషేధం పడింది. డేవిడ్‌వార్నర్‌పై ఏడాదినిషేధంతోపాటు కెప్టెన్ కాకుండా జీవితకాలం వేటువేసింది. వెస్టిండీస్‌పర్యటనకు ముందు వార్నర్ తన కెప్టెన్సీపై లైఫ్‌టైమ్‌బ్యాన్ ఎత్తేయాలంటూ అప్పీలుచేసాడు. వార్నర్ వాదనలు బహిరంగంగా చర్చించాలని బోర్డుపట్టుబట్టింది. ఈ వివాదం తన కుటుంబాన్ని ఇబ్బందిపెట్టేటట్లుగా ఉందని అందుకే కెప్టెన్సీ బ్యాన్ ఎత్తేయాలన్న అభ్యర్థన వెనక్కితీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనిర్ణయం తనను ఎంతో మానసికవేదనకు గురిచేసిందని, ఆప్రభావం తన ఆటతీరుపైనా ఉందని అన్నాడు. కొంతమంది తనను పనిగట్టుకుని ఇబ్బందులపాలుచేస్తున్నారని, కెప్టెన్సీపై లైఫ్‌టైమ్ బ్యాన్ ఎత్తేయాలని అప్పీల్‌చేస్తే బోర్డునుంచి మద్దతులేదని, ఇది ఎంతో మానసిక వేదనకు గురిచేసిందన్నాడు.

# వీళ్లంతా ప్రైవేటు జెట్‌కేటగిరీ క్రికెటర్లు

## ఐపిఎల్ వేలంలో ఆటగాళ్లపై క్రిస్‌గేల్ ఛలోక్తులు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ వేలంలో ఆటగాళ్లను కోట్లు కుమ్మరించి ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడంపై యూనివర్సల్‌బాస్ క్రిస్‌గేల్ తనదైనశైలిలో స్పందించాడు. వీరంతా ప్రైవేటు జెట్‌కేటగిరీ ప్లేయర్లని ఛలోక్తులు విసిరాడు. ఐపిఎల్ మినీ వేలంలో భారీ ధరనుసొంతంచేసుకున్న శామ్, బెన్, గ్రీన్ ఈముగ్గురూ ప్రైవేట్ జెట్‌కేటగిరీ ఆటగాళ్లు అనిప్రశంసించిన క్రిస్‌గేల్ విండీస్ ఆటగాడు నికోలస్ పూరన్ 16 కోట్లకు అమ్ముడుపోవడంపైనా ఛలోక్తివేసాడు. నికొలస్ నేను ఇచ్చిన అప్పు సొమ్మువెనక్కి ఇచ్చేయ్ ప్లీజ్ అంటూ జోక్‌చేసాడు. ఇక 13.25 కోట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు వచ్చిన హ్యారీబ్రూక్‌నుద్దేశించి క్రిస్‌గేల్ మాట్లాడుతూ బ్రూక్ తొందరగా బ్యాంక్‌ను బద్దలు కొట్టేయ్. అక్కడ చాలా డబ్బుఉంది. నిజంగా మంచి ఛాన్స్. ఉత్తమ ఆటగాడైన బ్రూక్‌తోపాటు మయాంక్‌ను హైదరాబాద్ సొంతంచేసుకుంది. సన్‌రైజర్స్ తన బ్యాటింగ్ బలోపేతంచేసుకుందని ప్రశంసించాడు.

# వివాదాలతో ముగిసిన విలీనాలు

**ముంబై, డిసెంబరు 24:** వ్యాపారం అంటే విలీనాలు, కొనుగోళ్లు సహజం. వ్యాపార రంగంలో ఇలాంటివన్నీ ఎప్పటికప్పుడు జరిగేవే. కరోనా కారణంగా గత రెండేళ్లుగా ఇలాంటి వార్తలు కనిపించపట్టికీ, ఈ యేడాది మాత్రం ప్రధాన కంపెనీల్లో విలీనాలు, కొనుగోళ్లు చోటు చేసుకున్నాయి. వీటిలో కొన్నింటి ప్రక్రియ ఎలాంటి అవరోధాలూ లేకుండా సాఫీగా జరగ్గా, మరికొన్ని మాత్రం వివాదాలతో వార్తల్లోకెక్కాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఎయిరిండియా అమ్మకం ప్రక్రియ కొన్నేళ్లుగా నానుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ యేడాది టాటా గ్రూప్ వశమైంది. 1932 జెఆర్‌డి టాటా స్థాపించిన టాటా ఎయిర్‌లైన్స్ తర్వాతి కాలంలో ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లింది. అనంతరం ఎయిరిండియాగా మారింది. నష్టాల్లో ఉన్న ఈ విమానా సంస్థను ప్రభుత్వం విక్రయించడంతో సుదీర్ఘకాలం తర్వాత మళ్లీ టాటా గ్రూప్ చేతుల్లోకి వచ్చింది. ఈయేడాది జనవరిలో టాటాలకు ఎయిరిండియాను ప్రభుత్వం అధికారికంగా అప్పగించింది. అదే విధంగా మస్క్ చేతికి ట్విట్టర్ వచ్చింది. 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తానని తొలుత ఎలాన్ మస్క్ ప్రకటించడం, ఆ తర్వాత కొనబోనని చెప్పడం, దీంతో ఈ వ్యవహారం మళ్లీ కోర్టుదాకా వెళ్లడం తెలిసిందే. ఒక మీడియా సంస్థను దేశంలో అత్యంత సంపన్నుడైన ఓ వ్యక్తి చేజిక్కించుకోవడం పెద్ద విషయమేమీ కదు. కానీ ఇక్కడ ఎన్డీటివిని అదానీ చేజిక్కించుకున్న విధానం ఆసక్తిగామారింది. ఎప్పుడో తీసుకున్న రుణాన్ని వాటాలుగా మార్చుకోవడం ద్వారా ఎన్డీటివిలో వాటాలు పొందారు గౌతమ్ అదానీ. ఆ తర్వాత ఓపెన్ ఆఫర్ ద్వారా మరిన్ని షేర్లు కొనుగోలు చేసి ఎన్డీటివిలో అతిపెద్ద వాటాదారుగా నిలిచారు. దేశంలోనే రెండు అతిపెద్ద మల్టీప్లెక్స్ సంస్థలైన పివిఆర్, ఐనాక్స్ లీజర్ కూడా ఈ యేడాదే విలీనం అయ్యాయి. దీంతో పివిఆర్ ఐనాక్స్ అనే అతిపెద్ద మల్టీపెక్స్ సంస్థ అవతరించింది. దేశ కార్పొరేట్ చరిత్రలో మరో కీలక విలీనం జరిగింది. మోర్టగేజ్ రుణ సంస్థ అయిన హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ విలీనంఅయ్యాయి. దీనికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు బోర్డు ఆమోదం తెలిపింది. దీంతో హెచ్‌డిఎఫ్‌సి అనుబంధ సంస్థలయిన హెచ్‌డిఎఫ్‌సి ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి హోల్డింగ్స్ లిమిటెడ్ విలీనం కానున్నాయి. అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ఈ యేడాది వ్యాపారంలో తనదైన ముద్రవేశారు. తన వ్యాపార పరిధిని విస్తరించుకుంటూ వెళ్లారు. ఇందులో భాగంగా అంబుజా సిమెంట్, ఏసిసిలో మెజారిటీ వాటాల కొనుగోలు ద్వారా సిమెంట్ రంగంలోకి అడుగుపెట్టారు. దేశీయంగా తన రిటైల్‌రంగ వ్యాపారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ మరింత బలో పేతం చేసుకోవడంలో భాగంగా జర్మనీకి చెందిన మెట్రో ఏజీ భారత టోకు వ్యాపారకార్యకలాపాలనురూ.2,850 కోట్లకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియాలో 100 శాతం వాటా కొనుగోలు చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ రిలయన్స్ రిటైల్ వెంచర్స్ కచ్చితంగా అమలయ్యే వ్యూహాత్మక ఒప్పందంపై సంతకాలు చేసింది. ఇందుకోసం రూ.2,850 కోట్ల నగదు చెల్లించనుంది. తమ నియంత్రణ లోని సాఫ్ట్‌వేర్ సంస్థలైన మైండ్ ట్రీ, ఎల్అండ్‌టి, ఇన్ఫోటెక్‌లను విలీనం చేస్తున్నట్లు లార్సెన్ అండ్ టూబ్రో ఈ యేడాదే ప్రకటించింది. కొత్త సంస్థను ఎల్‌టిఐ మైండ్‌ట్రీగా వ్యవహరిస్తు న్నారు. ప్రముఖ ఆహార పదార్థాల సరఫరా సంస్థ జొమాటో ఈ యేడాదే క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్‌ను రూ.4,447 కోట్లతో కొనుగోలు చేసింది. టిక్‌టాక్‌పై నిషేధం తర్వాత దేశీయంగా ఆవిర్భవించిన మోజ్, ఎంఎక్స్ టకాటక్ ఈ యేడాది విలీనం అయ్యాయి.




# కొత్త యేడాది నుంచి ఆర్‌బిఐ నయా రూల్స్


**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** త్వరలో కొత్త యేడాది ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా బ్యాంకు లాకర్ల విషయంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 1 నుంచి కొత్త లాకర్ నిబంధనల్ని అమలుచేస్తున్నట్లు తెలిపింది. ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ మేరకు లాకర్ల విషయంలో బ్యాంకులు ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించకూడదు. జనవరి 1, 2023 నాటికి ప్రస్తుతం లాకర్‌ను వినియోగిస్తున్న ఖాతాదారులు తమ లాకర్ అగ్రిమెంట్‌ను రెన్యువల్ చేయాలి. బ్యాంకులు ఐబిఎ రూపొందించిన మోడల్ లాకర్ ఒప్పందాన్ని ఉపయోగించవచ్చు. ఈ లాకర్ అగ్రిమెంట్స్ సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఉండాలి. ఆర్‌బిఐ ఆగస్టు 8,2021న లాకర్‌ల విషయంలో కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. జనవరి 1, 2022 నుంచి అమల్లోకి వచ్చాయి. ఆ మార్గదర్శకాల ప్రకారం, సురక్షితమైన డిపాజిట్ వాల్ట్‌లను ఉంచిన ప్రాంగణాన్ని భద్రంగా ఉంచాల్సిన బాధ్యత బ్యాంకులదే. ఒకవేళ అలసత్వం కారణంగా బ్యాంకు లాకర్‌లో ఉన్న వినియోగదారుల విలువైన వస్తువులు పోతే, అవి చెల్లించే బాధ్యత బ్యాంకులదే. అగ్నిప్రమాదాలు లేదా భవనం కూలిపోవడం వల్ల ఖజానాలో నిల్వ చేసిన విలువైన వస్తువులను దోచుకున్నా లేదా నాశనం చేసినా వినియోగదారులు బ్యాంకు ఛార్జీల కంటే 100 రెట్లు వరకు నష్టపరిహారం పొందవచ్చు. లాకర్ గదులను పర్యవేక్షించడానికి బ్యాంకులు సిసిటివిని ఏర్పాటు చేయడం తప్పనిసరి అని ఆర్‌బిఐ తెలిపింది. దీంతో పాటు 180 రోజులపాటు సిసిటివి డేటాను ఉంచాలని బ్యాంకులను కోరింది. బ్యాంకుల్లో డిస్‌ప్లే బోర్డుపై సమాచారం అందించడం ద్వారా బ్యాంకుల్లో లాకర్‌లు ఉన్నాయనే విషయంలో వినియోగదారులకు తెలుస్తుందని ఆర్‌బిఐ గుర్తించింది. అందుకే ఖాళీ లాకర్ల జాబితా, లాకర్ కోసం వెయిటింగ్ లిస్ట్, వెయిటింగ్ లిస్ట్‌లోని నవంబర్ గురించి వినియోగదారులకు తెలిసేలా డిస్‌ప్లే బోర్డ్‌లపై సమాచారం ఇవ్వాలని కోరింది.




# వాణిజ్యం


# చిక్కుల్లో ఎంఎస్ఎంఇలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఒకవైపు డిమాండ్ తగ్గడం, మరోవైపు అధిక రవాణా ఛార్జీల కారణంగా పెరిగిపోయిన తయారీ వ్యయాలభారం సూక్ష్మ, చిన్న, మధ్య తరమా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) ఎదుర్కొంటున్న రెండు ప్రధాన సమస్యలుగా ఓ సర్వే తెలిపింది. ఈ సర్వే నివేదికను భారతీయ యువశక్తి ట్రస్ట్ (బివైఎస్‌టి) విడుదల చేసింది. మార్కెట్ స్థిరపడినప్పటికీ, 57శాతం ఎంఎస్ఎంఇలు తాము కొత్త ఆర్డర్లను పొందడంలో సమస్యలు చవి చూస్తున్నట్లు చెప్పాయి. వినియోగదారుల తక్కువ కొనుగోలు శక్తి డిమాండ్ తగ్గేందుకు దారితీసినట్లు బివైఎస్‌టి మేనేజింగ్ ట్రస్టీ లక్ష్మీ వెంకటరామన్ వెంకటేశన్ పేర్కొన్నారు. ఈ సర్వేలో 5,600 మంది ఎంఎస్ఎంఇలు పాల్గొన్నాయి. 'కరోనా ప్రభావం క్రమంగా సమసిపోతోంది. అయినప్పటికీ ఎన్నో అంశాల వల్ల ఆర్థిక కార్యకలాపాలు ఇంకా కుదురుకోవాల్సి ఉంది' అని ఈ సర్వే నివేదిక తెలిపింది. రుణ వాయిదాలను సకాలంలో చెల్లించలేకపోతున్నామని 27శాతం ఎంఎస్ఎంఇలు చెప్పాయి. కరోనా ముందు నాటితో పోలిస్తే కొన్ని అంశాల్లో మెరుగైన పనితీరు చూపిస్తున్నట్లు 53శాతం తెలిపాయి.





# కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, డిసెంబరు 24:** ఇటీవల బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. శనివారం కాస్త తగ్గుముఖం పట్టాయి. 10 గ్రాముల బంగారంపై రూ.550 నుంచి రూ.600 తగ్గింది. అయితే వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. మారిన ధరలతో ప్రస్తుతం దేశీయ బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల ధర 10 గ్రాముల ధర రూ.49,700కు చేరింది. అదేవిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.54,220గా ఉంది. కిలో వెండి ధర రూ.70,100గా ఉంది. హైదరాబాద్‌లో 22క్యారెట్ల10గ్రాముల బంగారంధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,270గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.50,690గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,290గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.49,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,380గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.54,822గా నమోదయ్యాయి. ఇక చెన్నైలో కిలో వెండి ధర రూ.73,700లుగా ఉండగా, ముంబైలో కిలో వెండి ధర రూ.70,100, ఢిల్లీలో రూ.70,100, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.73,700లుగా ఉంది. కోల్‌కతాలో రూ.73,700, బెంగళూరులో రూ.73,700, విజయవాడలో రూ.73,700లుగా పలుకుతోంది.



# ఐటి ఉద్యోగాలపై తాజా సర్వే..

**ముంబై, డిసెంబరు 24:** ఇటీవలి కాలంలో ఐటి రంగంలో క్షీణత అత్యంత దారుణంగా ఉంది. మరికొంత కాలం ఇదే ట్రెండ్ కొనసాగుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై నాస్కామ్, జాబ్ సెర్చ్ సైట్ ఇండీడ్ నిర్వహించిన సర్వేల్లో పలు ఆసక్తికర విషయాలు వెలువడ్డాయి. తాజా సర్వే ప్రకారం ఎక్కువ మంది యువత ప్రస్తుతం ఐటి రంగంలో ఉద్యోగాల కోసం చూస్తున్నారని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో టెక్ రంగంలోని చాలా కంపెనీలు ఉద్యోగుల కోతలను ప్రకటించిన క్రమంలో ఈ సర్వే నిర్వహించడం జరిగింది. ఉద్యోగుల తొలగింపులు, జీతాల్లో కోతలు వంటి అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, మార్కెట్లో ఐటి రంగంపై మక్కు తగ్గలేదని ఈ సర్వే చెబుతోంది. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 70శాతం మంది టెక్ రంగంపై తమకు ఉన్న ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ అధ్యయనంలో 79శాతం మంది కంపెనీ తమకు తగిన అవకాశాన్ని అందిస్తే రెండేళ్ల కంటే ఎక్కువ కాలం తమ ఉద్యోగంలో ఉండడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 2022 ఆర్థిక సంవత్సరంలో భారత ఐటి రంగంలో దాదాపుగా 3,80,000 మంది ఫ్రెషర్లు ఉపాధి పొందుతారని అంచనా వేయబడింది. వర్క్‌ప్లేస్‌లు, వర్క్‌ఫోర్స్‌లు మారుతున్నాయని నాస్కామ్ వెల్లడించింది. ఇదే క్రమంలో కంపెనీలు ప్రతిభ కలిగిన ఉద్యోగులను నిలుపుకోవడానికి కొత్త ప్రోగ్రామ్‌లు, ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి కొత్త కోర్సులు మొదలైనవి అవలంబిస్తున్నాయి. ఇలాంటి చర్యలు ఐటి రంగానికి కొత్త రూపాన్ని ఇచ్చేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం 85శాతం మంది ఆఫీసు, హోమ్ వర్క్‌ల హైబ్రిడ్ మోడల్‌ను ఇష్టపడుతున్నారు. అందుకే కంపెనీలు కూడా దీనికి అనుగుణంగా వెసులుబాటును తీసుకొస్తున్నాయి. ఉద్యోగులు తమ పని-జీవిత సమతుల్యతను సరిగ్గా పొందడం గురించి తరచుగా ఆందోళన చెందుతారు. పనితో పాటు కుటుంబానికి సమ ప్రాధాన్యతను ఇచ్చేందుకు ప్రయత్నించడం కూడా హైబ్రిడ్ విధానానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.